మరింత పట్టుదలతో ముందుకు...

- గెలుపోటములతో సంబంధం లేదు
- పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు

2

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 212 | విజయవాడ, బుధవారం 5 మార్చి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 5 March 2025 | Rs

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు భారత్ 8

- సెమీస్‌లో ఆస్ట్రేలియాపై నాలుగు వికెట్ల తేడాతో గెలుపు
- షమీకి మూడు వికెట్లు • అర్ధ సెంచరీతో మెరిసిన కోహ్లి

విసిల రాజీనామాపై

మండలిలో మంటలు

- విచారణ చేయించాలని వైసిపి డిమాండ్
- ఆరోపణలు చేసిన సభ్యులపై ప్రివిలేజ్ కమిటీ వేయాలన్న టిడిపి
- పలుసార్లు సభను వాయిదా వేసిన చైర్మన్

శాసన మండలిలో బొత్స, లోకేశ్ వాదోపవాదాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని 17 యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్(విసి)ల రాజీనామాలపై శాసనమండలిలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్యువాద్ధం చోటుచేసుకుంది. న్యాయం చేయాలంటూ చైర్మన్ పోడియం వద్దకు వెళ్లి వైసిపి సభ్యులు నినాదాలు చేశారు. మరోవైపు అధికార సభ్యులు కూడా లేచి నిలబడ్డారు. సభ నుంచి వైసిపి సభ్యులు వాకౌట్ చేయాలని చూస్తున్నారని లోకేష్ అన్నారు. ఇరుపక్షాలు పోటపోటీగా నినాదాలు ఇస్తుండటంతో సభను చైర్మన్ కొంతసేపు వాయిదా వేశారు. సభ ప్రారంభమైన తరువాత కూడా వైసిపి సభ్యులు ఆందోళనను కొనసాగించడంతో సభను చైర్మన్ రేపటికి వాయిదా వేశారు. అంతకముందు విసిల చేత బలవంతంగా రాజీనామా చేయించారని ఫిబ్రవరి 25వ తేదిన శాసనమండలిలో వైసిపి సభ్యులు పి చంద్రశేఖర్ రెడ్డి విమర్శించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై ఆధారాలు ఇస్తే విచారణకు ఆదేశిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారు. ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మండలిలో మంగళవారం ఈ అంశాన్ని చర్చకు తీసుకొచ్చారు. బలవంతపు రాజీనామాలపై ఆధారాలు తీసుకొచ్చామని చెప్పిన బొత్స కొన్ని పత్రాలను మండలి చైర్మన్ కె మోషేను రాజుకు అందించారు. మంత్రి లోకేష్ జోక్యం చేసుకుని విసిల రాజీనామా పత్రాలు తమ వద్ద కూడా ఉన్నాయని అన్నారు. మొత్తం 17 మంది విసిలలో 10 మంది వ్యక్తిగత కారాణాలతో, ఎలాంటి కారణం లేకుండా రాజీనామా చేశారని తెలిపారు. ఉన్నత విద్యామండలి నుంచి వచ్చిన ఆదేశాలతో రాజీనామా చేసినట్లు ఐదుగురు విసిలు తెలిపారని పేర్కొన్నారు. మరో ఇద్దరు ప్రభుత్వానికి ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని రాజీనామా చేశారని తెలిపారు. ఏవరూ కూడా భయంతో రాజీనామా చేస్తున్నట్లు చెప్పలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విసిల నియామకం పారదర్శకంగా చేపట్టామని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్‌జియుకెటి రామచంద్రరావు, రాయలసీమ, కృష్ణదేవరాయ, ద్రవిడ, వెంకటేశ్వర యూనివర్సిటీ విసిలు కూడా ఇలానే రాజీనామా చేశారని చెప్పారు. రాజీనామా లేఖల్లో బెదిరించారనే అంశం ఎక్కడా కూడా లేదన్నారు. బెదిరించారని తమపై అసత్య ఆరోపణలు చేశారని, దీనిని తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని ఈ అంశంపై ప్రివిలేజ్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఉన్నత విద్య మండలి

నుంచి వచ్చిన ఆదేశాలతో రాజీనామా చేశారని మంత్రే చెప్పారని, కాబట్టి ఈ అంశంపై విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. 2014-19 అంశాలను కూడా కలిపి విచారణ చేయించాలని కోరారు. లోకేష్ మాట్లాడుతూ యూనివర్సిటీలకు ఛాన్సలర్ గవర్నర్ అని, రాజీనామాలను ఆయన ఆమోదం చేశారని చెప్పారు.

గవర్నరే అద్భుతమైన విసిలను నియమించారని, ఆయనను కూడా ప్రశ్నిస్తారా? అని నిలదీశారు. విసిల రాజీనామాలపై వార్తపత్రికల్లో వచ్చిన వాటిని లోకేష్ చదువుతూ ఈ సందర్భంలోనే విసిల రాజీనామా చేస్తే తనకు సంబంధం ఏమిటని అన్నారు. లేఖల్లో ఎక్కడా కూడా బెదిరించారనే మాట లేదన్నారు. ఈ అంశంపై ప్రివిలేజ్ కమిటీకి ప్రతిపాదించాలని కోరారు. వైసిపి సభ్యులు పి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గవర్నర్ నియామకాలు చేస్తే రాజీనామా చేయాలని ఉన్నత విద్యామండలి అధికారులు ఎలా ఆదేశాలు ఇస్తారని ప్రశ్నించారు. బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాజీనామాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

తోక ముడిచిన ప్రభుత్వం : బొత్స

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో యూనివర్శిటీ వైస్‌ఛాన్స్‌లర్ల రాజీనామాలపై ఆధారాలు చూపడంతో ప్రభుత్వం తోకముడిచిందని శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. మంగళవారం అసెంబ్లీ బయట వైసిపి ఎమ్మెల్సీలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి ఇప్పటి వరకు విసిలను బెదిరించి రాజీనామాలు చేయించిన ఘటనలు చోటుచేసుకోలేదని ఆయన చెప్పారు. గవర్నర్ నియమించిన విసిలను ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కార్యదర్శులు రాజీనామా చేయాలని ఎలా ఆదేశిస్తారని ప్రశ్నించారు. ఒకేసారి 17 మంది విసిలు రాజీనామా చేయడంపై జ్యుడీషియల్ విచారణ చేయించాలని కోరామని అన్నారు. దీనిపై ఆధారాలు చూపాలని, చర్చకు సిద్ధమని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సవాల్ చేశారని, ఆధారాలు సభ ముందుంచగానే చర్చకు

మిగతా 7లో

చర్చిలపై సర్కారు కన్ను!

- రాష్ట్ర వ్యాప్తంగా అనుమతుల పరిశీలన
- లేని వాటిపై చర్యలు
- డిపిఓలకు పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలు



ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
కమిషనరు వారి కార్యాలయము, పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి
తాడేపల్లి, గుంటూరు జిల్లా – 522 501.

Memo. No. 2712164/CPR&RD/D8/2024, Dt. 10-02-2025.

విషయము :- CPR&RD - భవనాలు మరియు లే అవుట్ అనుమతులు – పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణ 11 వ వార్డ్ రామయ్య హాలు వీధి నివాసి శ్రీ ప్రసన్న కుమార్ పెద్దిరెడ్డి వారి దరఖాస్తు - తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుట గురించి.

సూచిక :
1. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణ 11 వ వార్డ్ రామయ్య హాలు వీధి నివాసి శ్రీ ప్రసన్న కుమార్ పెద్దిరెడ్డి వారి దరఖాస్తు తేది: 03.02.2025.
2. Section 121 of AP PR Act.
3. The Andhra Pradesh Gram Panchayat Land Development (Layout and building) Rules – 2002 - G.O.MS. No. 67(PR&RD), Dated: 26-02-2002.
4. Rules relating to Andhra Pradesh Gram Panchayat Land Development (Layout and Building) Rules' 2002 – Amendment - G.O.MS. No. 376 (PR&RD), Dated: 29-11-2012.

<<<>>>

పై సూచికలలోని విషయముపైకి అన్ని జిల్లా పంచాయితీ అధికారుల ధ్యాసను ఆహ్వానించడమైనది. (సూచికను జతపర్చడమైనది).

పై 1 వ సూచిక ద్వారా, పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణ 11 వ వార్డ్ రామయ్య హాలు వీధి నివాసి శ్రీ ప్రసన్న కుమార్ పెద్దిరెడ్డి వారి దరఖాస్తు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 జిల్లాల పరిధిలోని అన్ని పంచాయతీల్లో ఉన్న క్రైస్తవ చర్చిలకు కలెక్టర్ వారి అనుమతులు ఉన్ననీ, లేనివి సమగ్ర విచారణ జరిపి అనుమతులు లేకుండా నిర్మించి, నిర్వహిస్తున్న క్రైస్తవ చర్చిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కావున సదరు దరఖాస్తును రాష్ట్రములోని జిల్లా పంచాయతీ అధికారులకు పంపుతూ, సదరు అంశము పై విచారణ చేపట్టి, ప్రస్తుత నియమాలకు లోబడి తగిన చర్య తీసుకోవలసిందిగా కోరడమైనది.

K ANAND,
OSD (Panchayats),
కమీషనర్, PR&RD వారి తరపున.

అందరూ జిల్లా పంచాయతీ అధికారులకు.

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఒక మతాన్ని రాష్ట్ర ప్రభుత్వమే టార్గెట్ చేయడం గతంలో ఎప్పుడైనా చూశామా? బిజెపి భాగస్వామిగా ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వంలో ప్రస్తుతం అదే జరుగుతోంది. అది కూడా బిజెపితో సన్నిహిత సంబంధాలున్న డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చూస్తున్న శాఖలో కావడం కలకలం రేపుతోంది. ఒక దరఖాస్తు ప్రాతిపదికగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చర్చిలపై ప్రభుత్వం డేగ కన్నేసింది. ఎన్ని చర్చిల నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయి? ఎన్నింటికి లేవు అన్న వివరాలను సేకరిస్తోంది. అనుమతులు లేకుండా నిర్మాణమైన చర్చిలపై చర్యలకు సిద్ధమౌతోంది. ఈ మేరకు పంచాయతీ రాజ్‌శాఖ గుట్టుచప్పుడు కాకుండా ఆదేశాలు జారీ చేసింది. జనసేన అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీ రాజ్ శాఖను చూస్తున్న సంగతి తెలిసిందే. ఇంత కీలకమైన ఉత్తర్వులు ఆయనకు తెలియకుండా జారీ కావన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ప్రజాశక్తి సేకరించిన సమాచారం ప్రకారం ఫిబ్రవరి 10వ తేదిన 2712164 నెంబర్‌తో ఈ మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి మెమో జారీ అయ్యింది. పిఆర్ అండ్ ఆర్‌డి కమిషనర్ (పంచాయతీలు) ఒఎస్‌డి పేరిట ఈ మెమో రాష్ట్రంలోని జిల్లా పంచాయతీ

మిగతా 7లో

చర్చిల అనుమతులపై విచారణ హేయం

- ఉత్తర్వులు తక్షణం ఉపసంహరించుకోవాలి : కెవిపిఎస్

7

2 గ్రాడ్యుయేట్ స్థానాలూ టిడిపికే

- కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీగా ఆలపాటి
- ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీగా పేరాబత్తుల

ఎమ్మెల్సీలుగా విజయం సాధించిన రాజశేఖర్, రాజేంద్ర ప్రసాద్‌ను అభినందిస్తున్న చంద్రబాబు, పల్లా శ్రీనివాస్

ప్రజాశక్తి- గుంటూరు, ఏలూరు ప్రతినిధులు

శాసన మండలి ఎన్నికల్లో రెండు గ్రాడ్యుయేట్ స్థానాల్లోనూ టిడిపి అభ్యర్థులు ఎమ్మెల్సీలుగా విజయం సాధించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. ఈ రెండు స్థానాల్లోనూ పిడిఎఫ్ అభ్యర్థులు రెండో స్థానంలో నిలిచారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తన సమీప ప్రత్యర్థి, పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావుపై 82,320 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. మంగళవారం ఉదయం ఏడు గంటలకు తుది ఫలితం వెలువడింది. మొత్తం 2,41,774 ఓట్లు పోలవ్వగా, 26,909 ఓట్లు చెల్లలేదు. 2,14,865 ఓట్లు చెల్లినట్టు నిర్ధారించారు. ఆలపాటికి 1,45,057 ఓట్లు, కెఎస్.లక్ష్మణరావుకు 62,737 ఓట్లు వచ్చాయి. ఆలపాటికి రిటర్నింగ్ అధికారి, గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందజేశారు.

ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా టిడిపి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి, పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులుపై 77,461 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దాదాపు 30 గంటల తర్వాత మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రక్రియ పూర్తయింది. మొత్తం 2,18,997 ఓట్లు పోలవ్వగా, చెల్లని ఓట్లు 19,789గా, చెల్లుబాటు ఓట్లు 1,99,208గా తేల్చారు. పేరాబత్తులకు 1,24,702 ఓట్లు, దిడ్ల వీర రాఘవులుకు 47,241 ఓట్లు వచ్చాయి. మాజీ ఎంపి హర్షకుమార్ కుమారుడు జివి.సుందర్ 16,183 ఓట్లు తెచ్చుకొని మూడో స్థానంలో నిలిచారు. విజయం సాధించిన పేరాబత్తులకు జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెట్రిసెల్వి ధ్రువీకరణ పత్రం అందజేశారు.

బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయం తగదు

- కరువు ప్రాంతాలకు నీటిని తరలిస్తే తప్పేంటి: సిఎం చంద్రబాబు
- టిడిపి కార్యాలయంలో 'ఎమ్మెల్సీ' విజయోత్సవ సభ

2

టారిఫ్‌లతోనే ప్రతిఘటన

- అమెరికాపై 15 శాతం చైనా సుంకాలు
- అదే బాటలో కెనడా
- తమ వద్ద ప్లాన్లు ఉన్నాయన్న మెక్సికో
- ప్రపంచ మార్కెట్లు అతలాకుతలం

న్యూఢిల్లీ : అమెరికా అసంబద్ధ వాణిజ్య సుంకాలపై చైనా ప్రతిఘటన చర్యలు ప్రకటించింది. అదే బాటలో కెనడా, మెక్సికో దేశాలు ట్రంప్ విధానాలపై ఢీ అంటే ఢీ అన్నట్లు దీటుగా బదులిచ్చాయి. కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై తమ ప్లాన్ ప్రకారమే మంగళవారం నుంచే సుంకాలను అమలు చేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. కెనడా, మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25 శాతం టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని సోమవారం వైట్‌హౌస్‌లో ట్రంప్ తెలిపారు. చైనా దిగుమతులపై ప్రస్తుతమున్న 10 శాతం సుంకాలను 20 శాతానికి చేర్చుతున్నామన్నారు.

అమెరికాకు దీటుగా చైనా ప్రతీకార చర్యలను ప్రారంభించింది. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై ఈ నెల 10 నుంచి అదనంగా 10-15 శాతం సుంకాలను విధించనున్నట్లు చైనా ఆర్థిక శాఖ వెల్లడించింది. చికెన్, గోదుమలు, మొక్కజొన్న, పత్తి సహా అన్నింటిపై సుంకాలు పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. దీంతో ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధానికి తెరలేపినట్లయ్యింది. వాషింగ్టన్ నుంచి ఎదురయ్యే వాణిజ్య సుంకాల బెదిరింపును ఎదుర్కోవడానికి తమ వద్ద ప్లాన్ బి, సి, డి ఉన్నాయని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ పేర్కొన్నారు.

యుఎస్ రక్షణ రంగ ఉత్పత్తులు బ్లాక్

అమెరికా నుంచి తమ దేశంలోకి దిగుమతి అయ్యే చికెన్, గోధుమ, పత్తి, కార్న్‌పై అదనంగా 15 శాతం సుంకాలు విధిస్తామని చైనా వాణిజ్య శాఖ స్పష్టం చేసింది. సోయా, పోర్క్, బీఫ్, సముద్ర ఉత్పత్తులు, పండ్లు, కూరగాయలు,

మిగతా 7లో

ఉద్యోగ నియామకాల్లో వయోపరిమితి పెంపు

- ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఎపిపిఎస్‌సి), ఇతర ప్రభుత్వ నియామక ఏజెన్సీలు భర్తీ చేసే ప్రభుత్వ పోస్టులకు రాష్ట్రప్రభుత్వం వయోపరిమితి పెంచింది. నాన్ యునిఫాం సర్వీస్ పోస్టులకు ప్రస్తుతం ఉన్న 34 ఏళ్లను 42ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ మంగళవారం జివో 36ను విడుదల చేశారు. ఈ వయోపరిమితి పెంపు ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేది వరకు అమల్లో ఉంటుందని తెలిపారు. యునిఫాం సర్వీస్ పోస్టులకు వయోపరిమితి రెండేళ్ల పెంచుతూ మరో ఉత్తర్వులను విజయానంద్ విడుదల చేశారు.

హంద్రీనీవా ఆయకట్టు ప్రశ్నార్థకం

- 15 వరకే నీటి విడుదల
- చేతికందే దశలో పంటలు
- ఆందోళనలో రైతులు

పత్తికొండ సమీపంలోని హంద్రీనీవా కాలువ

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

హంద్రీనీవా ఆయకట్టుకు ఈ నెల 15 వరకే నీటిని ఇస్తామని అధికారులు ప్రకటించారు. దీంతో, ఆయకట్టు రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రాయలసీమలో కరువు నివారణ కోసం హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం చేపట్టారు. కర్నూలు, అనంతపురం, చిత్తూరు, వైఎస్ఆర్ జిల్లాల్లో 6.05 లక్షల ఎకరాలకు సాగునీరు, 35 లక్షల జనాభాకు తాగునీరు ఇవ్వాలన్నది లక్ష్యం. ఇందులో భాగంగా శ్రీశైలం జలాశయం ఎగువన కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల నుంచి 40 టిఎంసిల కృష్ణా వరద జలాలు ఎత్తిపోయాలి. ఫేజ్-1 కింద మల్యాల నుంచి అనంతపురం జిల్లా జీడిపల్లి జలాశయం వరకు 216.30 కిలోమీటర్ల ప్రధాన కాలువకు 3,850 క్యూసెక్కులు ఎత్తిపోసేందుకు ఎనిమిది పంపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నందికొట్కూరు నుంచి పత్తికొండ వరకూ పారుతున్న కాల్వల వెంట 27 వేల ఎకరాల్లో రైతులు పంటలను సాగు చేస్తున్నారు. నందికొట్కూరు, వెల్దుర్తి, కృష్ణగిరి, డోన్, ప్యాపిలి, దేవనకొండ, మద్దికెర మండలాల రైతులు కాల్వ నీటి ఆధారంగా పంటలను చేశారు. పంట కాలువలు లేకపోవడంతో ప్రధాన కాలువలోకి పైపులు వేసి కిలోమీటర్ల మేర పొలాలకు నీటిని తీసుకెళ్తున్నారు. ప్రస్తుతం ఆయకట్టులోని పంటలన్నీ చేతికందే దశలో ఉన్నాయి. ఈ నెలాఖరుకు వేరుశనగ, వచ్చే నెల ఆరంభంలో మిరప, ఉల్లి, వంకాయ తదితర పంటలు చేతికందుతాయి. ఈ తరుణంలో ఈ నెల 15 వరకే నీటిని అందిస్తామని ప్రకటించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నష్టపోతాం

హంద్రీనీవా ప్రధా న కాలువపై ఆధారపడి ఎకరా పొలంలో ఉల్లి పంట వేశాను. రూ.80 వేలు పెట్టుబడి పెట్టాను. పంట చేతికి రావడానికి ఇంకా నెల రోజులు పడుతుంది. అర్ధాంతరంగా హంద్రీనీవాకు నీటి సరఫరా నిలిపివేస్తే తీవ్రంగా నష్టపోతాం. పంట చేతికొచ్చేంత వరకు నీటిని విడుదల చేయాలి.

- కసిబిసి భగవంతు, హోసూరు, పత్తికొండ మండలం

నెలాఖరు వరకూ ఇవ్వాలి

నీరందుతాదనే ఆశ తో రైతులు పలు రకాల పంటలను సాగు చేస్తున్నారు. ఇంకో 20 రోజులు ఉంటే ఎక్కువ శాతం పంటలు రైతుల చేతికి అందుతాయి. ప్రభుత్వ నిర్ణయం వల్ల రైతులు రూ.కోట్లల్లో నష్టపోతారు. ఈ నెలాఖరు వరకూ నీటిని అందించాలి.

- జి.రామకృష్ణ, ఎపి రైతు సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి

ఉక్రెయిన్‌కు అమెరికా మిలటరీ సాయం నిలిపివేత

వాషింగ్టన్ : ఉక్రెయిన్‌కు అమెరికా అందిస్తున్న అన్ని రకాల మిలటరీ సాయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిలిపివేశారు. గత వారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ఘర్షణ నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. "కేవలం శాంతిపైనే దృష్టి కేంద్రీకరించినట్లు అధ్యక్షుడు స్పష్టం చేశారు. మన భాగస్వాములు కూడా ఈ లక్ష్యానికి కట్టుబడి వుండాల్సి వుంది. ఒక పరిష్కార మార్గానికి దోహదపడేలా ప్రస్తుతానికి మనమందించే సాయాన్ని నిలిపివేస్తూ, ఈ మొత్తం వ్యవహారంపై సమీక్ష జరుపుతున్నాం." అని వైట్‌హౌస్ అధికారి ఒకరు వెల్లడించారు. యుద్ధం ముగిసే సమయం ఇంకా చాలా చాలా దూరంలో వుంది అంటూ జెలెన్‌స్కీ చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ ట్రంప్, గతంలో అమెరికా అందించిన తోడ్పాటును ఉక్రెయిన్ కలకాలం గుర్తుంచుకోవాలని పునరుద్ఘాటించారు. 'జెలెన్‌స్కీ చేసిన అత్యంత అధ్వానమైన ప్రకటన ఇది. అమెరికా దీర్ఘకాలం దీన్ని సహించలేదు.' అని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో కుదుర్చుకోవాలనుకున్న ఖనిజాల ఒప్పందం కథ ఇక ముగిసినట్లేనని భావిస్తున్నారా? అని ప్రశ్నించగా అలా అనుకోవడం లేదని ట్రంప్ బదులిచ్చారు.

ఉద్యమాన్ని అవమానించేలా

అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు

యుటిఎఫ్ విమర్శ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు ఉపాధ్యాయ ఉద్యమాన్ని అవమానించేవిగా ఉన్నాయని యుటిఎఫ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా యుటిఎఫ్‌కు వైసిపి ముసుగువేస్తూ మంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తునట్లు ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యుటిఎఫ్‌కు వైసిపి ముసుగు వేయడం సరికాదని, వాస్తవానికి ఎపిటిఎఫ్, పిఆర్‌టియు అభ్యర్థులకు కూటమి ముసుగు వేయడం ద్వారా అధికార పక్షమే ఉపాధ్యాయ ఉద్యమంలో చీలికలు తెచ్చేలా ప్రయత్నించిందని విమర్శించారు. టిడిపి కూటమి బహిరంగంగా మద్దతు పలికిన అభ్యర్థి ఓటమి చెందడం.. విద్యారంగంలో అనుసరిస్తున్న వినాశకర విధానాలకు చెంపపెట్టు అని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో పిడిఎఫ్ స్వతంత్రంగా పోటీ చేసిందని దానికి యుటిఎఫ్, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు, ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయని వారు స్పష్టం చేశారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఏ రాజకీయ పక్షం వహించకుండా శాసనమండలిలో స్వతంత్రంగా వ్యవహరిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలతో పాటు ప్రజల సమస్యలపై కూడా గళమెత్తుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వంలోనే కాదు గత ప్రభుత్వ కాలంలోనూ అదే వైఖరిని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అవలంభించారని పేర్కొన్నారు. అయినా రెండేళ్ల క్రిందట గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ మద్దతు తీసుకుని దాని రెండో ఓటుతో టిడిపి అభ్యర్థులు గెలిచిన సంగతి అచ్చెన్నాయుడు గుర్తుచేసుకోవాలని కోరారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, ఈ ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన యుటిఎఫ్ స్థైర్యం దిగజారదని, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పట్ల పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విద్యా వినాశకర విధానాలనే ఈ ప్రభుత్వం కొనసాగిస్తూ మరింత ప్రమాదకరంగా అమలు చేస్తుందని తెలిపారు. వాటిని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే దిశగా తమ భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు భవిష్యత్‌లో తన వ్యాఖ్యలను సరిచేసుకుని మాట్లాడాలని, యుటిఎఫ్‌కు రాజకీయ దురుద్దేశ్యాలు అంటగట్టడం సరికాదని హితవు పలికారు.

ఎన్నికల కోడ్ ఎత్తివేత

- వివేక్ యాదవ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, గుంటూరు, కృష్ణ, తూర్పు, పశ్చిమగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఎత్తివేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ పేర్కొన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, పార్వతీపురంమన్యం, అనకాపల్లి, కృష్ణ, ఎన్‌టిఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఎన్నికల కోడ్ ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఆదోనికి పోసాని తరలింపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి నేత, సినీ నటుడు పోసాని కృష్ణమురళిని గుంటూరు జిల్లా జైలు నుంచి కర్నూలు జిల్లా ఆదోనికి తరలించారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌లను దూషించిన కేసులో ఆదోని మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో కూడా మరో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో ఆదోని పోలీసులు మంగళవారం గుంటూరు జైలుకు చేరుకుని పోసానికి అప్పగించాలని కోరారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం ఆయనను పోలీసులు ఆదోనికి తీసుకెళ్లారు. ఇదే కేసులో పోసానిని నరసరావుపేట పోలీసులు రాయచోటి నుంచి తీసుకొచ్చి సోమవారం కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించడంతో గుంటూరు జైలుకు తరలించిన విషయం తెలిసిందే. కొంతమంది చేసిన ఫిర్యాదులపై ఆదోని పోలీసులు కేసు నమోదు చేసి కోర్టు అనుమతితో పిటి వారెంటు తీసుకుని గుంటూరు వచ్చారు. జిల్లా జైలు అధికారులకు వారెంటు చూపించి పోసానిని ఆదోనికి తరలించారు.

మంత్రి సంధ్యారాణికి అభినందనలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడీలకు గ్రాట్యూటీ అమలుచేస్తామని ప్రకటించినందుకు మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని కలిసి అభినందించడం జరిగిందని సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు అనుబంధ అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు కారుసాల సుబ్బారావమ్మ, ఎన్‌సిహెచ్ సుప్రజ, జె లలితమ్మ, విఆర్ జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ అమలు జీఓ, మినీసెంటర్లు మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీఓ ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. సాధికారికత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగుల జాబితా నుంచి తొలగించాలని కోరినట్లు తెలిపారు. అంగన్‌వాడీల మిగిలిన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న విజయవాడలో ధర్నా చేస్తున్నట్లు మంత్రికి తెలిపారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

నాణ్యతలేకుండా గిరిజన కాలనీల్లో ఇళ్లు ..

- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జగనన్న కాలనీల పేరుతో వైసిపిపాలనలో చేసిన అక్రమాలు, అవినీతికిలెక్కే లేదనిసర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శాసనసభలో మంగళవారం మాట్లాడుతూ ఆయన 'అవి జగనన్న కాలనీలుకాదు.. పేక మేడలు' అని అన్నారు. థర్డ్ ఆప్షన్ కింద గిరిజనులు, నిరుపేదలకు సంబంధించిన ఇళ్ల నిర్మాణ బాధ్యతలను కాంట్రాక్టర్లకు అప్పగించారన్నారు, వరిగొండలో అత్యంత నాసిరకంగా ఇళ్ల నిర్మాణం జరిగిన గిరిజన కాలనీని సందర్శించానన్నారు. అక్కడ పరిస్థితులను చూసి విస్తుపోయానని, ఫిల్లర్లు లేకుండా, తగినంత సిమెంట్ కలపకుండా బలంగా తాకితేనే కూలిపోయేలాగా గోడలు నిర్మించారని, నిర్మాణాలు నిర్ణీత కొలతల్లోలేవ న్నారు. జగనన్న కాలనీల పేరుతో అసంపూర్తిగా కట్టిన ఇళ్లు పూర్తి చేస్తే ఉంటాయా లేదా అనేది అనుమానంగా ఉందన్నారు. ఆయా గృహాల క్వాలిటీ డిసైడ్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జగనన్న కాలనీలకు ఇసుక సరఫరా పేరుతో జెపి వెంచర్స్‌కు వేలకోట్లు దోచి పెట్టారని , వేలకోట్లు ఏ ప్యాలెస్‌కు చేరిఉంటాయనేది జగనమెరిగిన సత్యమని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

'బనకచర్ల'పై రాజకీయం తగదు

- కరువు ప్రాంతాలకు తరలిస్తే తప్పేంటి
- సిఎం చంద్రబాబు నాయుడు
- టిడిపి కార్యాలయంలో 'ఎమ్మెల్సీ' విజయోత్సవ సభ

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయోత్సవ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై రాజకీయం చేస్తున్నారని, ఇది సరికాదని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ నుంచి వస్తున్న అభ్యంతరాలపై ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సముద్రంలోకి పోయే వృథా నీటిని కరువు ప్రాంతాలకు తీసుకెళ్తానంటే కొంతమంది రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో కలిసి విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును తాను ఏనాడు వ్యతిరేకించలేదని చెప్పారు. గోదావరిపై ప్రాజెక్టులు కట్టి నీరు తీసుకోవాలని, గోదావరి ఒక్కటే తెలుగు ప్రజలకు రక్షణ అని చెప్పారు. తెలంగాణ కూడా కరువు ప్రాంతాలకు నీటిని తరలించుకోవచ్చని సూచించారు. కాళేశ్వరం అభివృద్ధి చేసి మంచి పనిచేశారని, ఇంకా నీరు కావాలని తెలంగాణ తీసుకున్నా తనకు అభ్యంతరం లేదని వెల్లడించారు. ఎపికి తరలించే నీటి విషయంలో తెలంగాణ బాధపడ్డొద్దని కోరారు. ఎపి, తెలంగాణ రెండు ప్రాంతాలు తనకు సమానమేని అని అన్నారు.

రాష్ట్ర పునర్నిర్మాణానికి సంజీవని ..

టిడిపి కూటమి అభ్యర్థుల గెలుపు రాష్ట్ర పునర్నిర్మాణానికి సంజీవనిగా పనిచేస్తుందని చంద్రబాబు తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అందరూ కలిసి పనిచేయాలని, అప్పుడే ఫలితాలు అనూహ్యంగా ఉంటాయని చెప్పారు. మూడు పార్టీలు ప్రజల్లో ఉంటే భవిష్యత్తులో ఏ పార్టీకి అవకాశం ఉండదన్నారు. కొందరు టిడిపి, కూటమి నేతలు వైసిపికి పనిచేస్తున్నారని, వైసిపి నేతలు లంచాలు ఇచ్చి పనులు చేయించుకోవాలని చూస్తున్నారని.. జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలు అర్హులందరికీ అందిస్తామని, త్వరలోనే తల్లికి వందనం అమలు చేస్తామని వెల్లడించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ 9 నెలల్లోనే రాష్ట్రానికి అభివృద్ధి, సంక్షేమమేంటో చంద్రబాబు చూపించారని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలిపే ధైర్యం కూడా వైసిపికి లేదన్నారు. డిఎస్సి, నిర్వహించి జాబ్ కేలండర్ విడుదల చేస్తామన్నారు. ఈ నెలలోనే అన్ని నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని వెల్లడించారు. చట్టాన్ని ఉల్లంఘించి కార్యకర్తలు, ప్రజల్ని ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టబోమని చెప్పారు. ఈ సమావేశంలో జనసేన మంత్రి నాదెండ్ల మనోహర్, బిజెపి మంత్రి సత్యకుమార్ యాదవ్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, విజయం సాధించిన అభ్యర్థులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరా బత్తుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మరింత పట్టుదలతో ముందుకు

- గెలుపోటములతో సంబంధం లేదు
- పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు

కెఎస్ లక్ష్మణరావు

కె.విజయగౌరి



దిడ్ల వీర రాఘవులు

ప్రజాశక్తి- యంత్రాంగం

వివిధ రంగాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రానున్న కాలంలో పోరాటాలను మరింత పట్టుదలతో ముందుకు తీసుకెళ్లడానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాలు సిద్ధం కావాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అన్నారు. ఎన్నికల ఫలితాలతో నిరుత్సాహం పడాల్సిన అవసరం లేదని, ఫలితాలు పోరాడే శక్తులకు అనుకూలంగా రాలేదని, అందుకు అనేక కారణాలున్నాయని తెలిపారు. గెలుపు, ఓటములు సహజమని, ప్రశ్నించడం, పోరాటం ఎప్పుడూ సజీవంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ మేరకు లక్ష్మణరావు విడుదల చేసిన ప్రకటనలో... గ్రాడ్యుయేట్ ఎన్నికలను అధికార పార్టీ రాజకీయ పరం చేసిందని, చివరకు పిడిఎఫ్ అభ్యర్థిపై దుష్ప్రచారం చేశారని, ఉద్యోగులు, ఉపాధ్యాయ వర్గాల మధ్య చీలిక తెచ్చారని, పెద్దల సభకు జరిగిన ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేశారని పేర్కొన్నారు. అనేక చోట్ల ఎన్నికల రోజు దొంగ ఓట్లు, అక్రమాలు చోటుచేసుకున్నాయని, వాటికి అధికార యంత్రాంగం కూడా సహకరించిందన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని, ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, నిరుద్యోగులు, రైతులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, స్కీమ్ వర్కర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని రానున్న కాలంలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరమందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛగా ఓటు వేసే హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదని పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులు తెలిపారు. 20 వేలు ఓట్లు చెల్లనివిగా ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, మహిళల, యువత పక్షాన పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల్లో ఓడినా విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయ సమస్యలపైనా తమ పోరాటాలు కొనసాగుతాయని పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన యుటిఎఫ్ నాయకులు కె.విజయగౌరి అన్నారు. ఎటువంటి ప్రలోభాలకూ, అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు గురికాకుండా తనకు ఓట్లు వేసిన ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో అనేక విద్యారంగ సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉందని, అందుకోసం ఉద్యమాలను మరింత విస్తరించాల్సి ఉందని పేర్కొన్నారు.

పోలవరం ఎత్తు 41.15 మీటర్లే

- చట్టసభలో ప్రభుత్వ సమాధానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం ఎత్తును 41.15 మీటర్లకు మాత్రమే రివైజ్డ్ కాస్ట్ కమిటీ(ఆర్‌సిసి) అనుమతిచ్చిందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆ మేరకే పనులు చేపడుతున్నట్లు తెలిపింది. మండలిలో వైసిపి సభ్యులు దువ్వారపు రామారావు, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బి.తిరుమలనాయుడు అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం పై విధంగా సమాధానం ఇచ్చింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని సవరించింది వాస్తవమేననీ తెలిపింది. వీటిల్లో సివిల్ పనులకు రూ.17,790.87 కోట్లు, భూసేకరణకు రూ.4,853.22 కోట్లు, రిహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్‌కు రూ.7,417.20 కోట్లు, పిపిఏ కోసం రూ.375.66 కోట్లకు అనుమతిచ్చినట్లు తెలిపింది. అదే సమయం లో హెడ్ వర్క్సు 75.79 శాతం పూరికద చేసినట్లు, పునరావసం పనులు మాత్రం 25.11 శాతం పూర్తయినట్లు తెలిపింది. దీంతో ప్రాజెక్టును పూర్తి స్థాయి సామర్థ్యానికి నిర్మిస్తామని చెబుతున్న మాట అబద్ధమని తేలిపో యింది. అలాగే పునరావాసం అంశాన్ని విస్మరించినట్లు అర్థమవుతోంది.

సర్వీస్, ఈనాం, గ్రామకంఠాలపై స్పష్టత ఏదీ ?

- రైతులకు గుదిబండగా మారిన జాయింట్ ఎల్‌పిఎమ్‌లు
- ప్రశ్నోత్తరాల్లో అధికారపార్టీ ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా సర్వీస్, ఇనామ్, గ్రామకంఠాలు, స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికులకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వ హయాంలో 22(ఎ1)సి, లో పెట్టారని, ఈ విషయంపై ప్రభుత్వ వైఖరేంటో స్పష్టం చేయాలని అధకార పార్టీ ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో 'భూ వివాదాలపై ఫిర్యాదులు' అనే అంశంపై జరిగిన చర్చలో పలువురు సభ్యులు మాట్లాడారు. ప్రభుత్వ విప్ కూన రవికుమార్ మాట్లాడుతూ రీసర్వేలో గత ప్రభుత్వ హయాంలో అనాలోచిత నిర్ణయాలతో గ్రామ కంఠాలను ఎండోమెంట్ భూములుగా చూపారని దీంతో వాటిని సర్వే చేయడం లేదన్నారు. స్వాతంత్ర్య సమరయోధులకిచ్చిన భూములు పదేళ్ల తర్వాత అమ్ముకునే హక్కు వారికుంటుందని, మాజీసైనికులకు ఇచ్చిన భూములను వారు 12 ఏళ్ల తర్వాత అమ్ముకోవచ్చని చట్టం చెబుతుంటే ఏదో ఒక అవసరానికి అమ్ముకున్న వారి భూములను రీ సర్వేలో ప్రభుత్వ భూములుగా నమోదు చేశార న్నారు. జాయింట్ ఎల్‌పిఎమ్‌ల కారణంగా బ్యాంకు రుణాలు తీసుకోవడంలోనూ ఇబ్బందులు ఎదుర్కొ వాల్సివ స్తోందన్నారు.

జాయింట్ ఎల్‌పిఎమ్‌ల గురించి సిసిఎల్‌ఎ, కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లకు ఉత్తర్వులిచ్చిన జిల్లాల్లో ఆ ఉత్తర్వులను పట్టించుకోవడం లేదన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో కొన్ని భూములను ఎస్‌ఎల్‌ఆర్‌లో "జరాయితీ" అని, ఎఫ్‌ఎల్‌ఆర్‌లో "బంజరు" అని నమోదు చేశారని, రైతులు ఏ రికార్డులను ప్రామాణికంగా తీసుకోవాలో స్పష్టత నివ్వాలన్నారు. చిలకలూరి పేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా 12 లక్షల ఎకరాల భూములు 22(ఎ)(ఇ)కింద నమోదు చేశారన్నారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్ మాట్లాడుతూ భూమి పొజిషన్ విషయంలో అక్రమాలకు తావు లేకుండా చూడాలని కోరారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగిన భూ అక్రమాలపై కమిటీ వేసి వాస్త వాలను నిగ్గుతేల్చాలని ఆయన ప్రభుత్వాన్నికోరారు.

మూడేళ్ల లో రీసర్వే పూర్తి : మంత్రి అనగాని

రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జవాబిస్తూ మూడేళ్ల కాల పరిమితిలో భూముల రీసర్వే పూర్తవుతుందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో చేసిన సర్వే తప్పుల తడక అని విమర్శించారు. ప్రస్తుతం మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్‌గా ఎన్నుకుని రీ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోజుకు 20 ఎకరాలు సర్వే చేయిస్తున్నట్లు మంత్రి అనగాని వెల్లడించారు. 22(ఎ1)(సి)లో పోట్టిన భూములపై నిర్ణయం తీసుకునేందుకు మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారని, ఉప సంఘం సిఫార్సులతో ఆ భూములపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

త్వరలోనే తల్లికి వందనం

ఈ నెలలోనే డిఎస్సి నోటిఫికేషన్ • మండలిలో మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తలికి వందనం పథకాన్ని త్వరలోనే అమలు చేయనున్నట్లు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. శాసనమండలిలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఆయన దీనికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. వైసిపి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాంలు డిఎస్‌సిపై అడిగిన మరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఈ నెలలోనే డిఎస్‌సి నోటిషికేషన్ విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఎస్సి వర్గీకరణపై నియమించిన ఏకసభ్య కమిషన్ నివేదిక త్వరలోనే రాబోతోందని భావిస్తునట్లు మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అంతకుముందు సభ ప్రారంభం కాగానే నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన అంశాలపై చర్చించాలని వైసిపి సభ్యులు కెజెఆర్ భరత్, బి ఇస్రాయిల్, పి చంద్రశేఖర్ రెడ్డి చైర్మన్ కె మోషేను రాజకు వాయిదా తీర్మానం అందజేశారు. ఈ తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించి ప్రశ్నోత్తరాలకు అనుమతి ఇచ్చారు.

త్వరలో 'శక్తి' యాప్ ఆవిష్కరణ:హోంమంత్రి అనిత

గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన దిశ యాప్‌కు బదులు శక్తి యాప్‌ను తీసుకొస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల కేసులపై వైసిపి సభ్యులు టి కల్పలత, వరుదు కళ్యాణి అడిగిన ప్రశ్నకు అనిత సమాధానం చెప్పారు. శక్తి యాప్ నెట్‌వర్క్ లేని రిమోట్ ప్రదేశాల్లో కూడా పనిచేస్తుందన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8వ తేదిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ యాప్‌ను ప్రారంభిస్తారని చెప్పారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన దిశ చట్టం కేవలం ప్రచారానికే పరిమితమైందని విమర్శించారు. పని ప్రదేశాల్లో మహిళల భద్రత కోసం పిఓఎస్‌హెచ్ చట్టం-2013 అమలవుతోం దని వెల్లడించారు. 2019-24 వరకు ఈ చట్టం కింద 85 కేసులు నమోదయ్యాయని చెప్పారు.

హాస్టళ్లకు బిపిటి బియ్యం: మంత్రి వీరాంజనేయ స్వామి

సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు త్వరలోనే బిపిటి బియ్యం అందిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి వెల్లడించారు. మధ్యాహ్నం భోజనం పథకానికి కూడా ఇదే బియ్యాని అందిస్తామన్నారు. టిడిపి సభ్యులు పి అశోక్‌బాబు ఎస్సి హాస్టళ్ల మౌలిక సదుపాయాలపై ప్రశ్న అడిగారు. హాస్టళ్ల మరమ్మతుల కోసం బడ్జెట్‌లో రూ.57.60కోట్లు కేటాయించిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచలేదని, పెంచబోమని వైసిపి సభ్యులు శివరామిరెడ్డి, అరుణ్‌కుమార్, రవిబాబు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు.

జిఆర్‌ఎంబి సమావేశం వాయిదా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జిఆర్‌ఎంబి) సమావేశం వాయిదా పడింది. బుధవారం జరగాల్సిన 17వ జిఆర్‌ఎంబి భేటీని వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. దీంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నాయని, ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామని జిఆర్‌ఎంబి సభ్య కార్యదర్శి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి : మంత్రి సంధ్యారాణి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8వ తేదీన ప్రకాశం జిల్లా మార్కాపురంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి జి సంధ్యారాణి కోరారు. రాష్ట్ర హోం మంత్రి వి అనిత, బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితలో కలిసి సచివాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సిఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో వ్యవహరించి విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వంద మంది మహిళా పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి సత్కరించనున్నట్లు చెప్పారు.

అందరికీ అందని పింఛను

- మిగిలిన నిధులు రూ.178 కోట్లు



ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పింఛన్లలో కోతలు కనిపిస్తున్నాయి.. తాజాగా రాష్ట్ర ప్రణాళిక శాఖ శాసనసభలో ప్రవేశపెట్టిన సోషియో, ఎకనమిక్ సర్వే ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులకు, లబ్ధిదారులకు అందించిన నిధులకు మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 28 రకాల పింఛన్లను ప్రతి నెలా అందిస్తోంది. ఇందులో ప్రధానంగా వృద్ధాప్య, వితంతు పింఛన్లే అధికంగా ఉంటాయి. ఆ తరువాత స్థానాల్లో వికలాంగులు, ఒంటరి మహిళ, అభయహస్తం ద్వారా అందించే పింఛన్లు ఉన్నాయి. తాజా గణాంకాల మేరకు రాష్ట్రంలో డిసెంబర్ వరకు 65.5 లక్షల మందికి 23.84 వేల కోట్లను విడుదల చేసినట్లు తేలింది. అయితే చివరకు 65.18 లక్షల మందికి 23.66 వేల కోట్లు మాత్రమే పంపిణీ చేశారు. దీంతో మొత్తం 31,841 మందికి పింఛన్లు అందలేదని తేలింది. ఇక వృద్ధాప్య పింఛన్ల విభాగంలో 33.87 లక్షలమంది లబ్ధిదారులకు 12 వేల కోట్లను విడుదల చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయితే పంపిణీ సమయానికి కేవలం 33.71 లక్షల మందికి మాత్రమే నగదు అందినట్లు తేలింది. అలాగే నగదు కూడా 11.90 వేల కోట్లు మాత్రమే అందింది. ఇలా ఇటు లబ్ధిదారుల సంఖ్యలోనూ అటు ఇచ్చిన నగదులోనూ తగ్గుదల కనిపించడం పట్ల అధికారవర్గాల్లోనే ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. వితంతు పింఛన్లలోనూ ఇదే పరిస్థితి ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. రాష్ట్రంలోని 15.87 లక్షల మందికి పింఛన్లు ఇచ్చేం దుకుగాను 5,696 కోట్లు విడుదల చేసినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే డిసెంబర్ వరకు 15.85 లక్షల మందికి మాత్రమే 5,667 కోట్లు అందించినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ విభాగంలో రెండు వేల మంది లబ్ధిదారులు తగ్గినట్లు లెక్క తేలింది. ఈ లెక్కన వృద్ధాప్యపు పింఛన్లలో రూ. 178 కోట్లు మిగిలినట్లయింది. అయితే ఇలా లబ్ధిదారుల సంఖ్య తగ్గడానికి కారణాలు మాత్రం నివేదికలో వివరించలేదు. ఇదే విధంగా మరికొన్ని రకాల పింఛన్లలోనూ లబ్ధిదారుల సంఖ్య, ఇచ్చిన నిధుల్లో అంతరాలు చోటుచేసుకున్నాయి.

ఉద్యమాన్ని బలోపేతం చేసి ఒత్తిడి పెంచాలి

- స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్

ప్రజాశక్తి -ఉక్కునగరం (విశాఖపట్నం)



విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేయడం ద్వారా కేంద్ర, రాష్ట్ర పాలకులపై ఒత్తిడి పెంచాలని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) సీనియర్ నాయకులు డిసిహెచ్ వెంకటేశ్వరరావు కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 1482వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్రం ప్రకటించిన ప్యాకేజీలో స్టీల్‌ప్లాంట్ అభివృద్ధికి అవసరమైన నిధులు లేకపోవడం వల్లే ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. రాష్ట్ర జెఎసి తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఈ నెల 14న ప్రతి జిల్లా కేంద్రం వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ సీనియర్ నాయకులు యు.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. స్టీల్ కర్మాగారం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగుల భవిష్యత్తును, వారి హక్కులను హరించే విధంగా యాజమాన్యం నిర్ణయాలు చేసోందని విమర్శించారు. గతంలో యాజమాన్యం అనాలోచిత నిర్ణయాలు, ఉత్పత్తికి అవసరమైన నిర్మాణాత్మక నిర్ణయాలు తీసుకోవడంలో అలసత్వం ప్రదర్శించడంతో అనేక ప్రమాదాలు జరిగాయని తెలిపారు. నేడు అనేక విభాగాల్లో యంత్రాలు పూర్తి సామర్థ్యాన్ని తీయడానికి అనువుగా లేవని, దీనిపై యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కె.గంగాధర్, భానుమూర్తి, ఆర్.వెంకట్రావు, రామ్మోహన్, విజయ్‌కుమార్, ఎర్రయ్య, సత్యారావు, సూరిబాబు, వైవి.సుధాకర్, ఎంవి.రమణ, రమణ, నర్సింగరావు, పాపారావు, గౌరీశంకర్, మహేష్, ఎన్.అప్పలనాయుడు, ఎఐసిటియు నాయకులు సిహెచ్ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో తగ్గుతున్న ఎయిడ్స్ రోగులు

- వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎయిడ్స్ రోగుల సంఖ్య తగ్గుతోందని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎయిడ్స్ వ్యాప్తి చెందుతుందనే ప్రచారంలో వాస్తవం లేదన్నారు. శాసనసభలో మంగళవారం "ఎయిడ్స్ నివారణ"పై జరిగిన చర్చలో శ్రీరామ్ రాజగోపాల్, సొంగా రోషన్‌కుమార్, చదలవాడ అరవిందబాబుల అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 2010 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 2.25లక్షల కేసులు నమోదు కాగా, 2024-25 (డిసెంబరు24) వరకు ఈ ఏడాదిలో రాష్ట్ర వ్యాప్తంగా 10,345 కేసులు (0.5) శాతం మాత్రమే నమోదయ్యాయన్నారు. ఏడాదికేడాదికి ఎయిడ్స్ కేసులు తగ్గుతున్నాయన్నారు. ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. 59 ఎఆర్‌టి (యాంటి రెట్రోవల్ థెరఫి) కేంద్రాల ద్వారా 2.25లక్షల పిఎల్‌హెచ్ఐవి రోగులకు సేవలందిస్తున్నాయని, ఎఆర్‌టి ఔషదాలు, వైరల్ లోడ్ టెస్టింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎయిడ్స్ పిఎల్‌హెచ్ఐవి)తో జీవిస్తున్న 42,845మందికి నెలకు రూ.4వేల చొప్పున పింఛన్లు ఇప్పటి వరకు మంజూరు చేయడం జరిగిందని, ప్రస్తుతం 34,556 మంది పింఛన్‌కోసం దరకాస్తులు చేసుకున్నారని ప్రస్తుతం అవి పరిశీలనలో ఉన్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 2024లో నమోదైన ఎయిడ్స్ కేసుల్లో అత్యధికంగా ఎన్‌టిఆర్ జిల్లాలో 936, గుంటూరులో 847, కాకినాడలో 738, విశాఖ 576, ప్రకాశం 578, తిరుపతి550 మంది ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

విదేశీ వైద్య పట్టభద్రుల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యేలు అదితి, విజయలక్ష్మి, శంకరరావు వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విదేశాల్లో విద్యనభ్యసించిన వైద్య పట్టభద్రుల (ఎఫ్ఎంజి) సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎమ్మెల్యేలు పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు, డాక్టర్ నెలవల విజయలక్ష్మి, గొండు శంకరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కోవిడ్-19, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణాలతో అనేక మంది ఎంబిబిఎస్ విద్యార్థులు దేశానికి తిరిగివచ్చి కొంత భాగాన్ని ఆన్‌లైన్‌లో చదివారని తెలిపారు. కొంతమంది ఎఫ్ఎంజిలు ఆయా విశ్వవిద్యాలయాలు జారీ చేసిన పరిహార ధృవపత్రాల ప్రకారం ఒక సంవత్సరం ఇంటర్న్ షిప్ పూర్తి చేశారన్నారు. అనంతరం శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం ఏపి మెడికల్ కౌన్సిల్‌కు దరకాస్తు చేసుకోగా..రెండు సంవత్సరాల ఇంటర్న్‌షిఫ్ చేయాలంటున్నారని, దీంతో మూడేళ్ల కాలం వృధా అవుతోందని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సమాధానమిస్తూ ఎన్ఎంసి మార్గదర్శకాలను సవరించడానికి ఎపి మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్‌కు ఎటువంటి స్వతంత్ర అధికారం లేదన్నారు. ఎఫ్ఎంజిలు లేవనెత్తిన పలు సమస్యలకు సంబంధించి అవసరమైన సూచనలు అందించేందుకు ఎపి మెడికల్ కౌన్సిల్ ఎన్ఎంసితో ఉత్తర ప్రత్యుత్తరాలు నిర్వహిస్తోందని మంత్రి తెలిపారు.

పనులపై ప్రపంచ బ్యాంకు పరిశీలన

- ఎడిసి అధికారులతో సమీక్ష
- టెండర్లు, నీటి సరఫరా ప్లానుపై వివరాల సేకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులిస్తున్న ప్రపంచబ్యాంకు బృందం పనులపై పర్యవేక్షణ మొదలుపెట్టింది. వివిధ పనులకు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకుంది. ప్రపంచబ్యాంకు నిధులతో చేపట్టే పనులకు సంబంధించి టెండర్ల వారీగా పర్యవేక్షణ చేసేందుకు ప్రపంచబ్యాంకుకు సిఆర్‌డిఏ ఇప్పటికే అనుమతిచ్చిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా ఇప్పటికే 32 ప్రధాన పనులకు టెండర్లను పిలిచింది. వీటిల్లో జనవరిలో పనులు ప్రారంభించే విధంగా 18 టెండర్లను ఆహ్వానించారు. వాటిల్లో నీటి సరఫరా ప్రాజెక్టు కీలకమైంది. దీనిపై ప్రపంచబ్యాంకు ప్రతినిధులు గెరాల్డ్‌పాల్ అలివియర్, క్వింగ్యున్‌షెన్, శ్రీనివాసరావు పొడిపిరెడ్డి, వేదమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఎడిసి నుండి ఛైర్‌పర్సన్ లక్ష్మీపార్థసారథి హాజరయ్యారు. ఇప్పటి వరకూ పిలిచిన టెండర్లు, ఎన్ని పనులు ప్రారంభమయ్యాయి అనే అంశాలపై ఎడిసి అధికారులు నరసింహమూర్తి, డిజైన్ హెడ్ గణేష్‌బాబు, శ్రీనివాసరావు వివరించారు. ప్రస్తుతం తాగునీటి సరఫరా ప్రాజెక్టుకు సంబంధించిన పనులపై దృష్టి సారించామని తెలిపారు. కొత్తగా ఏర్పాటయ్యే నగరంతోపాటు ఇప్పటికే ఉన్న గ్రామాల్లో ప్రజలకు నీటి అవసరాలు తీర్చే విధంగా పనులు చేపట్టనున్నామని వివరించారు. వాటి వివరాలను కన్సల్టెన్సీ ద్వారా తెప్పించుకున్న ప్రపంచబ్యాంకు బృందం ప్రతినిధులు టెండర్లు పిలిచిన పనులకు షెడ్యూలు ప్రకారం పనులు చేయాలని సూచించినట్లు తెలిసింది. వీలైనంత త్వరగా నీటి సరఫరా ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని చెబుతూ మిగిలిన పనులనూ ప్రారంభించాలని కోరినట్లు సమాచారం.

సంక్షోభంలో వ్యవసాయ రంగం

- సానుభూతి లేకుండా వ్యవహరిస్తున్న ప్రభుత్వం : వి శ్రీనివాసరావు

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- నెల్లూరు

రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో చిక్కుకుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వం సానుభూతి లేకుండా వ్యవహరిస్తోందని చెప్పారు. మంగళవారం ఆయన నెల్లూరు జిల్లా కార్యాలయం డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్లో విలేకర్లతో మాట్లాడారు. ఒకవైపు కరువు, మరోవైపు వర్షాభావం వల్ల పంటల దిగుబడి తగ్గిపోయిందన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించలేదన్నారు. నెల్లూరు జిల్లాలో గతేడాది పుట్టి (850 కిలోల) ధాన్యానికి రూ.22 వేలుకుపైగా ధర వచ్చేదని, ప్రస్తుతం రూ.17 వేలు మాత్రమే వస్తోందని, రైతులను మిల్లర్లు దోచుకుంటున్నారని వివరించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పుట్టికి రూ.5 వేలు, ఎకరాకు రూ.10 వేలు నష్టపోతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నా ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదన్నారు. రైతు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని అసెంబ్లీ సమావేశాల్లో ఆర్భాటంగా ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. పుట్టి ధాన్యం ధర గతేడాది కంటే ఈ ఏడాది ధర రూ.5 వేలకు తగ్గడంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు రైతులకు సమాధానం చెప్పాలన్నారు. జిల్లాల్లో పర్యటించి, రైతులతో మాట్లాడి వారి కష్టనష్టాలు తెలుసుకోకుండా మంత్రి అసెంబ్లీలో ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రకటనలు చేస్తే వ్యవసాయంలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించలేమన్నారు. మిర్చి రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం మిర్చి రైతుల కళ్లల్లో నీళ్లు రప్పిస్తోందన్నారు. రైతులకు టమాటాకు కిలో ఒక్కంటికి రూ.3 మాత్రమే దళారులు చెల్లిస్తున్నారని తెలిపారు. దీనివల్ల టమాటా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. శనగ, పత్తి, పొగాకు ధరలు కూడా గతేడాదితో పోలిస్తే గణనీయంగా పడిపోయాయన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఏమి చేయనుందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్లో ధరల స్థిరీకరణ నిధికి రూ.300 కోట్ల మాత్రమే కేటాయించారని, ఈ మొత్తం ఏ మూలకూ చాలదని తెలిపారు. ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు వయబులిటీ గ్యాప్ ఫండ్ రూ.2 వేల కోట్లు కేటాయించిందన్నారు. పేదల సంక్షేమ పథకాల్లో కోత, రైతులకు నిధుల కోత, వ్యవసాయ రంగానికి నిధుల్లో కోత... ఇలా కోతలు, వాతలు ప్రజలకు, ప్రోత్సాహకాలు, నజరానాలు కార్పొరేట్ కంపెనీలకు ఇస్తోందని వివరించారు. పోలవరం నిర్వాసితులకు ఈ బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం శోచనీయమన్నారు. కార్పొరేట్ కంపెనీలకు వరాలు కురిపించిన ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులకు మేలు చేకూర్చాలనే ఆలోచనతో ఆప్కాస్ విధానాన్ని రద్దు చేసి ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగించాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఎన్నిక హామీల విస్మరణ తగదన్నారు. టిడిపి కూటమికి ప్రజలు అధికారం ఇచ్చింది గత ప్రభుత్వ విధానాలను అమలు చేసేందుకేనా? అని ప్రశ్నించారు.

విద్యుత్ ఛార్జీల భారాలు మోపడం తగదన్నారు. స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. అదాని ప్రయోజనాల కోసమే గత ప్రభుత్వం సెకీతో ఒప్పందం కుదుర్చుకుందని, దీన్ని టిడిపి కూటమి ప్రభుత్వం కొనసాగించడం తగదని అన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వ తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేదిగా ఉందని వివరించారు. ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 8వ తేదీ నుంచి సిపిఎం ఆధ్వర్యాన ప్రజాచైతన్య యాత్రలు చేపట్టనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎవి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పాల్గొన్నారు.

రూ.40 కోట్లతో విశాఖ స్టేడియం ఆధునీకరణ

- విశాఖ వేదికగా రెండు ఐపిఎల్ మ్యాచ్‌లు : కేశినేని శివనాథ్

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 18వ సీజన్‌లో భాగంగా మార్చి 24, 30 తేదీల్లో విశాఖపట్నం వేదికగా రెండు మ్యాచ్‌లు నిర్వహిస్తున్నామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ (నాని) తెలిపారు. విశాఖలోని వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఎసిఎ-విడిసిఎ క్రీడా మైదానంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐపిఎల్ 18వ సీజన్‌లో ఢిల్లీ క్రికెట్ జట్టు విశాఖపట్నం మైదానాన్ని హోమ్ గ్రౌండ్‌గా ఎంచుకుందని, ఈ క్రమంలో ఈ నెల 24వ తేదీన ఢిల్లీ – లక్నో సూపర్ జైంట్స్, 30వ తేదీన ఢిల్లీ – సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు విశాఖలో తలపడతాయని తెలిపారు. ఢిల్లీ క్రికెట్ టీం అభ్యర్థన మేరకు సుమారు రూ.40 కోట్లతో స్టేడియాన్ని పూర్తిగా ఆధునీకరిస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగా స్టేడియంలో రూ.తొమ్మిది కోట్ల వ్యయంతో పూర్తి 4కె ఎల్ఇడి లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రీడాభిమానుల సౌకర్యార్థం ఒకేసారి 64 మందిని తీసుకెళ్లగలిగే నాలుగు లిఫ్ట్‌లను నూతనంగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. స్టేడియంలో ఉన్న టాయిలెట్ల సంఖ్యను 60 నుంచి 300కు పెంచినట్లు పేర్కొన్నారు. ఢిల్లీ యాజమాన్యం అభ్యర్థన మేరకు 34 విఐపి బాక్సులు, రెండు టీం బాక్సులు నూతనంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ మ్యాచ్‌లకు టికెట్లను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో త్వరలోనే అమ్మకాలు ప్రారంభిస్తామని చెప్పారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టెస్ట్ హోదా కలిగిన ఏకైక స్టేడియం ఎసిఎ- విడిసిఎ స్టేడియం అన్నారు. భారత క్రికెట్ జట్టుకు విశాఖలో మంచి రికార్డు ఉందని తెలిపారు. మరొక ప్రశ్నకు సమాధానంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్య కలాపాలు విశాఖపట్నం నుంచే కొనసాగుతున్నాయని, భవిష్యత్తులోనూ ఇక్కడి నుండే కొనసాగుతాయని స్పష్టం చేశారు. క్రికెట్‌ను అభివృద్ధి చేసే క్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల్లోనూ స్టేడియాలు నిర్మిస్తామని, విశాఖలో మరో స్టేడియంతో పాటు, అమరావతి, తిరుపతిలో అంతర్జాతీయ స్థాయి స్టేడియాలు నిర్మిస్తామని తెలిపారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ.. విశాఖలో జరిగే రెండు మ్యాచ్‌లకు పూర్తిస్థాయి భద్రత కల్పించేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. ఈ సమావేశంలో ఎసిఎ కార్యదర్శి సానా సతీష్, డిసిపి-1 అజితా వేజెండ్ల తదితరులు పాల్గొన్నారు.

జగనన్న, టిడ్కో ఇళ్లను పూర్తి చేయండి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి రాంభూపాల్

అసంపూర్తిగా ఉన్న జగనన్న ఇళ్లను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

గత ప్రభుత్వంలో జగనన్న ఇళ్లు, అంతకు ముందు టిడిపి ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల పేరుతో కోట్ల రూపాయల వెచ్చించి నిర్మాణాలు చేపట్టిన గృహాలను వెంటనే పూర్తి చేసి పేదలకు అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి రాంభూపాల్ డిమాండ్ చేశారు. అనంతపురం రూరల్ మండలంలోని కొడిమి, ఆలమూరు గ్రామాల్లో పేదల కోసం నిర్మించిన జగనన్న కాలనీలను సిపిఎం బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ అనంతపురం అర్బన్‌లో సుమారు పదివేల మంది పేదలు జగనన్న ఇళ్లకు అర్హులుగా ఎంపికయ్యారన్నారు. వారికి కొడిమి, ఆలమూరు పంచాయతీల్లో స్థలాల కేటాయించి నిర్మాణాలు చేపట్టారని, ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం ముగిసినా కొడిమి దగ్గర ఒక్క ఇల్లైనా పూర్తి కాలేదని తెలిపారు. ఆలమూరు దగ్గర 7,500 ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇక్కడ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం ఇచ్చే మొత్తం సరిపోదంటూ లబ్ధిదారుల నుంచి అదనంగా కాంట్రాక్టర్ రూ.35 వేలు వసూలు చేశారని చెప్పారు. డబ్బులు తీసుకున్నా ఆలమూరు కాలనీలో పది శాతం ఇళ్లు కూడా పూర్తి కాలేదన్నారు. నిర్మాణం పూర్తయిన వంద ఇళ్లకు మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు పూర్తిగా ఆగాయన్నారు. ఈ నిర్మాణాల కోసం కొడిమి, ఆలమూరు దగ్గర లక్షల విలువ చేసే ఐరన్ తుప్పు పట్టిందని తెలిపారు. అక్కడి ఇసుక, కంకర, ఐరన్ యథేచ్ఛగా దొంగలిస్తున్నా అడిగే వారు లేరన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం జెఎన్‌టియు కళాశాల వద్ద టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని, 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ నిర్మాణ పనులను ఆపేసిందని తెలిపారు. పేదవారికి ఇళ్లు ఇస్తామని ఆశ చూపి ప్రభుత్వం మారడంతో వారి ఆశలపై నీళ్లుచల్లుతున్నారని అన్నారు. పూర్తికాని టిడ్కో ఇళ్లకు లబ్ధిదారులు కంతులు చెల్లించాలని పేదలకు బ్యాంకులు నోటీసులు పంపుతున్నారన్నారు. నేటి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జగనన్న, టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి పేదలకు వాటిని పంపిణీ చేయాలని కోరారు. లేకుంటే లబ్ధిదారుల పక్షాన సిపిఎం పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మన్నీల రామాంజనేయులు, రాప్తాడు కార్యదర్శి పోతులయ్య, స్థానిక నాయకులు నాగార్జున పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలల పనివేళల్లో మార్పులు

- మంత్రి ఫరూక్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్రంలోని ఉర్దూ పాఠశాలల పని వేళల్లో మార్పు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయ సంఘాలు, తదితర సంస్థల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు రంజాన్ మాసం సందర్భంగా ఈ నెల 3 నుంచి 30వ తేదీ వరకూ ఉర్దూ పాఠశాలల పని వేళలు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1:30 గంటలకు మార్పు చేసినట్లు తెలిపారు. ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, సమాంతర విభాగం, డైట్ కళాశాలల పని వేళల్లో మార్పు వర్తిస్తుందని తెలిపారు.

జూ పార్కు రోడ్డులో చిరుత సంచారం

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం)

తిరుపతిలోని అలిపిరి- చెర్లోపల్లి జూ పార్కు రోడ్డులో సోమవారం రాత్రి చిరుత సంచారం స్థానికులను భయాందోళనకు గురిచేసింది. గత నెల రోజులుగా ఎస్‌వియు, వేద విశ్వవిద్యాలయం పరిధిలో చిరుత పులి సంచరిస్తున్న విషయం విదితమే. ఇనుప కంచె అడ్డుగా ఉండడంతో లోపలికి ప్రవేశించడానికి వీలుకాక అక్కడే మాటువేసింది. రాత్రి వేళలో చిరుత సంచరిస్తుండడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు అప్రమత్తమై చిరుత పులుల సంచారంపై దృష్టి సారించి వాటిని బోన్లలో బంధించి దట్టమైన అటవీ ప్రాంతంలో విడిచి పెట్టాలని వర్సిటీ విద్యార్థులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా
(రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ)

రాజ పత్ర ప్రకటన

ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి & అటవీ దళ అధిపతి, ఆంధ్రప్రదేశ్, మంగళగిరి.
రిఫ.నం.731/2025/WLR-1 **తేదీ. 19-02-2025.**

అటవీ బ్లాక్ రిజర్వేషన్లు - నంద్యాల జిల్లా - వెలుగోడు రేంజ్ - CA భూమి, మిడ్తూరు మండలం, రోల్లపాడు గ్రామంలోని సర్వే.నం.132/B2లోని భూమి, 2.19 హెక్టార్లు లేదా సుమారు 5.41 ఎకరాలు రోల్లపాడు అటవీ ప్రాంతంలో బ్లాక్- I - నోటిఫికేషన్ U/s 24 OF AP FOREST ACT, 1967.

రిఫరెన్స్:-
1. విజయవాడలోని MOEF & CC సబ్-ఆఫీస్, ప్రాంతీయ కార్యాలయం చెన్నై, GoI, విజయవాడ ప్రతిపాదన నం. FP/AP/ROAD/446298/2023, తేదీ.15.08.2024.
2. కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, నంద్యాల, జిల్లా ఫైల్ నం. REV02-POPMOEOFF(FST)/12/2025-B2(EST)-COLLNDL, తేదీ.01.02.2025.
3. CF& FD NSTR, PT సర్కిల్ నంద్యాల, Rc.No.538/2023/TO, తేదీ.04.02.2025.
4. G.O.Ms.No.66, EFS &T (సెక్షన్-II) విభాగం, తేదీ.19.09.2023.
5. G.O.Ms.No.1, EFS &T (సెక్షన్-II) విభాగం, తేదీ.03.01.2024.
6. కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, నంద్యాల జిల్లా. Rc.No.721/2022/A7, తేదీ.20.12.2024.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అటవీ చట్టము 1967 (1967లోని మొదటి చట్టం) లోని 24 వ అధికరణం ద్వారా లభించిన అధికారాలను పురస్కరించుకొని, మరియు ప్రభుత్వం G.O.Ms.No.66 EFS &T (సెక్షన్-II) శాఖ తేది.19.09.2023 మరియు G.O.Ms.No.1 EFS &T (సెక్షన్-II) శాఖ తేది.03.01.2024 ద్వార బదలాయించిన అధికారం ద్వారా ప్రధానముఖ్య అటవీ సంరక్షణాధికారి మరియు అటవీ దళాధిపతి, ఆంధ్రప్రదేశ్ వారు, ఈ క్రింది సూచికలో వివరించిన అటవీ భూమిని (ఆంధ్రప్రదేశ్ అటవీ ప్రధాన సంరక్షణాధికారి, మంగళగిరి కార్యాలయంలో ఉంచిన మ్యాపులో వర్ణించబడినది). వారు ఈ ప్రకటనను ఆంధ్రప్రదేశ్ రాజపత్రంలో ప్రచురించిన తేది నుండి రక్షిత అడవిగా పరిగణించబడును అని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

***

అనుసూచిక

1	జిల్లాపేరు	:	నంద్యాల
2	అటవీ డివిజన్ పేరు	:	ప్రాజెక్ట్ టైగర్ డివిజన్, ఆత్మకూరు
3	అటవీ క్షేత్రము (రేంజ్) పేరు	:	వెలుగోడు
4	రెవెన్యూ మండలం పేరు	:	మిడ్తూరు
5	రెవెన్యూ గ్రామం పేరు	:	రోళ్ళపాడు
6	ప్రతిపాదిత బ్లాక్ పేరు	:	రోళ్ళపాడు అటవీ ఎక్స్టెన్షన్-I బ్లాక్
7	ప్రతిపాదిత బ్లాక్ యొక్క విస్తీర్ణము	:	2.19 హెక్టార్లు (లేదా) 5.41 ఎకరములు

ప్రతిపాదించిన బ్లాక్ లో చేర్చ బడిన విస్తీర్ణం యొక్క వివరములు

క్రమ సంఖ్య	గ్రామము పేరు	సర్వే నెంబర్	భూమి స్వభావము	విస్తీర్ణం		బ్లాక్ లో చేర్చబడిన భూమి విస్తీర్ణం ఎకరములలో
				హెక్టార్లలో	ఎకరములలో	
1	రోళ్ళపాడు	132/బి2	ప్రభుత్వ భూమి	2.19	5.41	2.19
			మొత్తము:-	2.19	5.41	2.19 హెక్టార్లు (లేదా) 5.41 ఎకరములు

టై లైన్:- ప్రతిపాదిత బ్లాక్ నకు దక్షిణం వైపు ఉన్న రోళ్ళపాడు నుండి అలగనూరుకు అనుసంధించు మార్గము (రోడ్డు) యందు వున్నటువంటి పైప్ లైన్ కల్వర్ట్ (మోరి) దగ్గర అక్షాంశము 15.739206 మరియు రేఖాంశము 78.377336 నుండి ఉత్తరము వైపుగా సుమారు 285.51 వద్ద రోళ్ళపాడు గ్రామ సర్వే నెంలు. 132/A, 132/B2, 133, 134/Aలు కలువు జంక్షన్ పాయింట్ వద్ద స్టేషన్ R1గా నిర్ధారించడమైనది.

సరిహద్దు వివరణ

రెవిన్యూ వారి రికార్డుల ప్రకారము, రోళ్ళపాడు గ్రామంలోని సర్వే నెం. 132/బి, మొత్తం విస్తీర్ణం 2.43 హెక్టార్లు (లేదా) 6.02 ఎకరములు. సర్వే నెం. 132/బి సబ్ డివిజన్ చేయబడి రెండు విభాగములుగా విడదీయడమైనది. వాటి సర్వే నెంబరు 132/బి1 మరియు 132/బి2. ప్రతిపాదిత రక్షిత అటవీ అనగా రోళ్ళపాడు ఎక్స్టెన్షన్-I బ్లాక్ సర్వే నంబర్ 132/బి2 యందు మొత్తం 2.10 హెక్టార్ల యందు వున్నది. సర్వే నెంబరు 132/బి2 రోళ్ళపాడు సర్వే నంబర్ 132/బి1 మరియు 134/ఎ లకు మధ్యన వున్నది. రెవిన్యూ రికార్డుల ప్రకారము సర్వే నంబర్ 132/ బి2 విస్తీర్ణం 2.10 హెక్టార్లు (లేదా) 5.20 ఎకరములు. అయితే, అటవీ శాఖ వారి DGPS సర్వే ప్రకారము ప్రధాన అటవీ సంరక్షణాధికారి మరియు అటవీ దళపతి, మంగళగిరి, గుంటూరు జిల్లా వారి ఆధీనములో ఉన్న ఐ.టి. (I.T.) విభాగము వారు పరిశీలించి 2.19 హెక్టార్లు (లేదా) 5.20 ఎకరములు ఉన్నట్లుగా ప్రధాన అటవీ సంరక్షణాధికారి మరియు అటవీ దళపతి, మంగళగిరి, ఆంధ్ర ప్రదేశ్ వారి లేఖ సంఖ్య నెం. EFSO2-17/89/2022-IT, తేదీ. 11- 09-2023 నందు ధ్రువీకరించడమైనది. పైన కనబరిచిన భూ విస్తీర్ణంలో తేడా వున్నది. ఈ చిన్నపాటి తేడా (5%) ను పరిగణలోనికి తీసుకోవలసిన అవసరము లేదు.

దక్షిణం:-
ప్రతిపాదిత బ్లాక్ యొక్క మొదటి స్టేషన్ నెం. అనగా R1 యొక్క అక్షాంశము 15.741418 మరియు రేఖాంశము 78.378775 ను సుమారు 285.51 మీటర్ల టై లైన్ పాయింట్ నుండి (రోళ్ళపాడు నుండి అలగనూరు రోడ్డు యందు వున్నటువంటి పైప్ లైన్ కల్వర్ట్ దగ్గర అక్షాంశము 15.739206 మరియు రేఖాంశము 78.377336) స్టేషన్ R1 కు మధ్య దూరము. స్టేషన్ R1 నుండి బౌండరీ యొక్క లైన్ పడమటి వైపుగా సర్వే నెం. 132/బి2 మరియు సర్వే నెం. 130/ఎ ల ఉమ్మడి సరిహద్దు వెంట సుమారు 63.46 మీటర్ల దూరంలో ప్రయాణించి స్టేషన్ నెం. R2 యొక్క అక్షాంశము 15.741993 మరియు రేఖాంశము 78.377059 ను చేరుకొనును. ఈ దిగువన DGPS సర్వే కోఆర్డినేట్స్ మరియు స్టేషన్ల మధ్య దూరాలతో సరిచూసుకోవలెను.

స్టేషన్ నెం.	DGPS కోఆర్డినేట్స్		దూరం మీటర్లలో		
	అక్షాంశములు	రేఖాంశములు	స్టేషన్ నుండి	స్టేషన్ వరకు	దూరం మీటర్లలో
R1	15.741418	78.378775	R1	R2	63.46
R2	15.741993	78.377059	--	--	--

పడమర:- ప్రతిపాదిత బ్లాక్ యొక్క స్టేషన్ నెం. R2 అనగా అక్షాంశము 15.741993 మరియు రేఖాంశము 78.377059 వద్ద నుండి కుడి వైపుగా తిరిగి ఉత్తర దిశ వైపు సర్వే నెం. 132/బి2 మరియు 132/బి1ల ఉమ్మడి సరిహద్దు వెంట సుమారు 133.83 మీటర్లు ప్రయాణించి స్టేషన్ నెం. R3 అక్షాంశము 15.743004 మరియు 78.377743 రేఖాంశమును చేరుకొనును. ఈ దిగువన DGPS సర్వే కోఆర్డినేట్స్ మరియు స్టేషన్ల మధ్య దూరాలతో సరిచూసుకోవలెను.

స్టేషన్ నెం.	DGPS కోఆర్డినేట్స్		దూరం మీటర్లలో		
	అక్షాంశములు	రేఖాంశములు	స్టేషన్ నుండి	స్టేషన్ వరకు	దూరం మీటర్లలో
R2	15.741993	78.377059	R2	R3	133.83
R3	15.743004	78.377743	--	--	--

ఉత్తరము :- ప్రతిపాదిత బ్లాక్ యొక్క స్టేషన్ నెం. R3 అనగా అక్షాంశము 15.743004 మరియు రేఖాంశము 78.377743 వద్ద నుండి కుడి వైపుగా తిరిగి తూర్పు దిశ వైపు సర్వే నెం. 132/బి2 మరియు 132/సి ల ఉమ్మడి సరిహద్దు వెంట సుమారు 126.95 మీటర్లు ప్రయాణించి స్టేషన్ నెం. R4 అక్షాంశము 15.742748 మరియు 78.378897 రేఖాంశమును చేరుకొనును. ఈ దిగువన DGPS సర్వే కోఆర్డినేట్స్ మరియు స్టేషన్ల మధ్య దూరాలతో సరిచూసుకోవలెను.

స్టేషన్ నెం.	DGPS కోఆర్డినేట్స్		దూరం మీటర్లలో		
	అక్షాంశములు	రేఖాంశములు	స్టేషన్ నుండి	స్టేషన్ వరకు	దూరం మీటర్లలో
R3	15.743004	78.377743	R3	R4	126.95
R4	15.742748	78.378897	--	--	--

తూర్పు:- ప్రతిపాదిత బ్లాక్ యొక్క స్టేషన్ నెం. R4 అనగా అక్షాంశము 15.742748 మరియు రేఖాంశము 78.378897 వద్ద నుండి కుడి వైపుగా తిరిగి దక్షి దిశ వైపు సర్వే నెం. 132/బి2 మరియు 134/ఎ ల ఉమ్మడి సరిహద్దు వెంట సుమారు 147.84 మీటర్లు ప్రయాణించి స్టేషన్ నెం. R1 అక్షాంశము 15.741418 మరియు 78.378775 రేఖాంశము (ఈ బ్లాక్ యొక్క మొదటి స్టేషన్) నకు చేరుకొనును. ఈ దిగువన DGPS సర్వే కోఆర్డినేట్స్ మరియు స్టేషన్ల మధ్య దూరాలతో సరిచూసుకోవలెను.

స్టేషన్ నెం.	DGPS కోఆర్డినేట్స్		దూరం మీటర్లలో		
	అక్షాంశములు	రేఖాంశములు	స్టేషన్ నుండి	స్టేషన్ వరకు	దూరం మీటర్లలో
R4	15.742748	78.378897	R4	R1	147.84
R1	15.741418	78.378775	--	--	--

గమనిక:- భౌగోళిక అక్షాంశాలన్నీ WGS-84 datum నందు నమోదు చేయడమైనది.

రిమార్కులు:
1. ఈ బ్లాకు నందు ఎలాంటి అనుమతించబడిన ఎంక్లోజర్స్ లేవు.
2. ఈ బ్లాకు నందు ఎలాంటి అనుమతించబడిన దారులు లేవు.
3. బ్లాక్లో ఎలాంటి హక్కులు మరియు రాయితీలు లేవు, ఎందుకనగ చేర్చబడిన భూమి వినియోగదారు ఏజెన్సీ ద్వారా కొనుగోలు చేయబడింది మరియు ఎటువంటి భారం లేకుండా అటవీ శాఖకు అనుకూలంగా మార్చబడింది

సం/- చిరంజీవ్ చౌదరి,
ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణ అధికారి మరియు అటవీ దళాధిపతి.

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితం..

టిడిపి కూటమి పాలనకు చెంపపెట్టు

- గుడివాడ అమర్‌నాథ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

టిడిపి కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనకు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితం చెంపపెట్టులాంటిదని వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పేర్కొన్నారు. విశాఖలోని వైసిపి కార్యాలయంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఉత్తరాంధ్రపై చూపుతున్న వివక్షకు నిరసనగా ఉపాధ్యాయులు గట్టి షాకిచ్చారని తెలిపారు. హామీలను అమలు చేయకుండా వేధిస్తున్న ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులు తిరస్కరించారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థి రఘువర్మ ఘోర పరాజయం తర్వాత ఉత్తరాంధ్రకు చెందిన టిడిపి నాయకులు మాట మార్చారని, గెలిచిన పిఆర్‌టియు అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు తమ అభ్యర్థే అంటూ మంత్రి అచ్చెన్నాయుడు చేస్తున్న ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శించారు. రఘువర్మను గెలిపించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సమావేశాలు నిర్వహించారని, రఘువర్మకు టిడిపి శ్రేణులు ఓటు వేయాలని ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారని, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు లాంటి సీనియర్ నాయకులు బహిరంగంగానే పిలుపునిచ్చారని తెలిపారు. రఘువర్మను గెలిపించాలని టిడిపి నాయకుల పేరుతో పత్రికా ప్రకటనలు కూడా వచ్చాయని గుర్తు చేశారు.

జనసేన పార్టీ సైతం తన అధికారిక ఖాతాలో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా రఘువర్మను గెలిపించాలని కోరారని వివరించారు. శ్రీనివాసులు నాయుడుకు మద్దతు ఇచ్చినట్టు టిడిపి కూటమి నాయకులు ఒక్క ఆధారమైనా చూపించగలరా? అని ప్రశ్నించారు. ఓటమిని అంగీకరించలేక గెలిచిన అభ్యర్థే తమ అభ్యర్థి అని టిడిపి కూటమి నేతలు సిగ్గులేకుండా చెప్పుకుంటున్నారని విమర్శించారు.

రెండోరోజూ భూ పోరాటం

స్వాధీన భూముల నుంచి వెళ్లిపోవాలని పోలీసుల ఒత్తిడి
కల్లూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయింపు
దరఖాస్తులు స్వీకరించిన అధికారులు

తహశీల్దార్ కార్యాలయం వద్ద పేదలనుద్దేశించి మాట్లాడుతున్న గౌస్‌దేశాయ్

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కర్నూలు జిల్లా కల్లూరు మండలం పరిధిలోని పెద్దపాడు గ్రామ శివారులో సిపిఎం ఆధ్వర్యంలో పేదలు చేపట్టిన భూ పోరాటం మంగళవారం రెండో రోజు కొనసాగింది. పేదలకు న్యాయం చేస్తామని, దరఖాస్తులు ఇవ్వాలని సోమవారం కల్లూరు తహశీల్దారు ఇచ్చిన హామీ మేరకు రెండవరోజు నగరంలోని వేలాదిమంది పేదలు దరఖాస్తులు చేతపట్టుకుని పెద్దపాడు గ్రామ శివారులోని ప్రభుత్వ భూముల వద్దకు వచ్చారు.

అయితే అప్పటికే అక్కడ పోలీసులు భారీగా మోహరించారు. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని, తహశీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లిపోవాలని పోలీసులు బలవంతం చేశారు. చంటి బిడ్డలతో మండుటెండల్లో వచ్చిన మహిళలు అక్కడి నుంచి తహశీల్దార్ కార్యాలయానికి దరఖాస్తులతో చేరుకున్నారు. పేదలతో కలిసి సిపిఎం నాయకులు తహశీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించారు. పేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని నినాదాలు చేశారు. దరఖాస్తులను తీసుకుని వారికి న్యాయం చేయాలని కోరారు. తహశీల్దారు స్థానికంగా లేకపోవడంతో డిప్యూటీ తహశీల్దారు, విఆర్ఓలు దరఖాస్తులు స్వీకరించారు. ఇంటిస్థలాల దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తున్నారని సమాచారం తెలియడంతో నగరంలోని పేద ప్రజలు వేలాదిగా తరలివచ్చి దరఖాస్తులను అందజేశారు. దీంతో తహశీల్దార్ కార్యాలయం ఒక్కసారిగా కిక్కిరిసిపోయింది.అంతకుముందు జరిగిన ధర్నా కార్యక్రంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా పట్టణంలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున స్థలం ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. ఈ హామీ మేరకు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని తాము కోరుతున్నామని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ... పేదలకు పట్టాలిచ్చేంత వరకూ వంటావార్పు కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిఎస్ రాధాకృష్ణ, పి.నిర్మల, టి.రాముడు, జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్, అలివేలమ్మ, ప్రజలు పాల్గొన్నారు.

ANANTAPURAMU MUNICIPAL CORPORATION

e-Procurement-Tender Notice

S.No	Tender Notice No.	364/2024-25/ to 374/2024-25/NCAP/15Th FC/General Funds/SE/FE
1	Scope of Work	Laying of CC Road & BT Road, CC Drains, Construction of Compound Wall, Development of Greenery
2	No. of Works	11 Nos. (Short Tender Works-4Nos.) 14 days-7 Nos.
3	Estimate Cost Ranging	Rs. 2.00 Lakhs-200.00 Lakhs
4	Bid Downloading date	05-03-2025 @ 10.30 AM
5	Bid Closing date	12-03-2025 @ 5.00 PM (Short Tender works) 19-03-2025 @ 5.00 PM (for 14 days tender works)

Note: The details of tender may be seen on e-procurement market Place available @ https://tender.apeprocurement.gov.in

Sd/- B.Balaswamy, M.A (Litt)
Commissioner
Anantapuramu Municipal Corporation

ప్రపంచ స్థాయి లాజిస్టిక్స్ హబ్‌గా రాష్ట్రం

- మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి తెలిపారు. విజయవాడలోని ఒక హోటల్‌లో నిర్వహించిన మారిటైం, లాజిస్టిక్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. 2030 నాటికి భారత మారిటైం గేట్‌వేగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోని 20 భారీ పోర్టుల్లో ఒకటి రాష్ట్రంలో ఉండే విధంగా సామర్థ్యం పెంచుకోనున్నట్లు చెప్పారు. లాజిస్టిక్స్ రంగంలో వివిధ రాష్ట్రాలు సాధించిన ప్రగతిపై 6వ లీడ్స్ లాజిస్టిక్స్ ఇండెక్స్ ఛార్ట్ (2024) ప్రకారం రాష్ట్రం ఫాస్ట్ మూవర్‌గా ఉందని పేర్కొన్నారు. గ్రీన్, బ్రౌన్ ఫీల్డ్ పోర్టుల సామర్థ్యాన్ని మరింత పెంచనున్నట్లు తెలిపారు. తీరప్రాంతంలో పర్యాటకంపైన ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐ అండ్ ఐ శాఖ కార్యదర్శి యువరాజ్, మారిటైం బోర్డు సిఇఒ ప్రవీణ్ ఆదిత్య, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సు బోల్తా

- 14 మంది ప్రయాణికులకు గాయాలు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల (నంద్యాల జిల్లా)

ఆర్‌టిసి బస్సు అదుపుతప్పి బోల్తా పడటంతో 14 మంది ప్రయాణికులకు గాయాలైన సంఘటన నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మలమడుగు నుండి తాడిపత్రికి 34 మంది ప్రయాణికులతో వెళుతున్న ఆర్‌టిసి బస్సు కలవటాల గ్రామ సమీపంలో ప్రధాన రహదారి పక్కనున్న పొలం గుంతలో బోల్తా పడింది. ఈ ఘటనలో 14 మందికి గాయాలయ్యాయి. నందిపాడుకు చెందిన దస్తగిరమ్మ, కలవటాలకు చెందిన లక్ష్మమ్మ, జమ్మలమడుగుకు చెందిన రామశంకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న సిఐ రమేష్ బాబు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌తో పాటు పోలీస్ పెట్రోలింగ్ వాహనంలో కొలిమిగుండ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరికొందరిని మెరుగైన వైద్యం కోసం అవుకు, తాడిపత్రి ప్రభుత్వ వైద్యశాలలకు తరలించారు. బస్సు డ్రైవర్ సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ నడపడంతోనే బస్సు అదుపుతప్పిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. డ్రైవర్‌ను హెచ్చరించినా పట్టించుకోలేదని వారు చెబుతున్నారు.

సంపాదకీయం

ఫీల్‌గుడ్ భ్రమలు!

తొమ్మిది నెలల కాలంలోనే ఊహించని ప్రగతి సాకారమైందని సోషియో ఎకనామిక్ సర్వే పేర్కొనడం అతిశయోక్తి. వైఎస్‌ఆర్‌సిపి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాళా తీయించిందని ఊరూవాడా ప్రచారం చేసిన టిడిపి కూటమి నేతలు... ఇంతటి స్వల్పకాలంలో అంచనాలకు మించి అభివృద్ధి చేస్తే అభినందించవచ్చు. కాని, కనీసం ఒక్క ఏడాదైనా పూర్తి కాకుండానే అంతగొప్ప అభివృద్ధి సాధ్యమా! ఫీల్ గుడ్ భ్రమలు సృష్టించేందుకు తాపత్రయం ఈ నివేదిక అంతటా కనిపిస్తోంది. దానికే 'అన్నీ' మంచి శకునములే' అని కొందరు యోగ్యతాపత్రాలివ్వడం ఎంతవరకు సబబు?

2024- 25లో 12.94 శాతం వృద్ధి రేటుతో 16.06 లక్షల కోట్ల జిఎస్‌డిపి నమోదవుతుందని, తాజాగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఈ సర్వే అంచనా వేసింది. జాతీయ తలసరి ఆదాయం రూ.2,00,162కి మించి రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2,68,653 నమోదవుతుందని పేర్కొంది. ఈ నెల 31తో ముగియనున్న ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా... రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని తేల్చేసింది. కుబేరులకు, సామాన్యులకు మధ్య పెరుగుతున్న తీవ్ర అంతరాల విషయం ఏమాత్రం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వ జోక్యంతో ఉల్లి ధరలను నియంత్రించినట్లు వివరించిన సర్వే భారీగా పెరిగిన ఇతర నిత్యావసర వస్తువుల ధరల విషయాన్ని దాటేసింది. వ్యవసాయరంగం రూ.5.19 లక్షల కోట్ల అదనపు స్థూల విలువను జోడిస్తుందని, సాగులో 15.86 శాతం, మత్స్యరంగంలో 16 శాతం వృద్ధి రేటు ఉంటుందని వివరించింది. పారిశ్రామిక రంగం 6.71 శాతం, సేవల రంగం 11.70 శాతం వృద్ధి, కమ్యూనికేషన్ 15. 28 శాతం, బ్యాంకింగ్, బీమా రంగాలు 14.61 శాతం వృద్ధి నమోదవుతుందని అంచనా వేసింది. కాని, పెరుగుతున్న నిత్య జీవితావసర ఖర్చులు గురించిన ఆందోళన కనిపించడం లేదు.

మరోవైపు స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలను నిర్దేశించింది. రాష్ట్రాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా మార్చడం, స్థూల ఉత్పత్తిని 2.4 ట్రిలియన్లకు పెంచడం, నిరుద్యోగితను 5.8 శాతం నుంచి 2 శాతం కంటే తగ్గించడం, మహిళా శ్రమ శక్తి భాగస్వామ్యాన్ని 80 శాతానికి పెంచడం, 95 శాతం కంటే ఎక్కువమంది శ్రామికులను నైపుణ్యం కలిగిన వారిగా మార్చడం వంటి భారీ లక్ష్యాలు ఉన్నాయి. 22 ఏళ్ల తరువాతి లక్ష్యాల సంగతి సరే! ఈ ఐదేళ్లలో అలాంటి నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకుని, కార్యాచరణలోకి దిగితేనే సార్థకత. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శలు ఎక్కుపెట్టిన కూటమి పాలనలో తొమ్మిది నెలల్లోనే రాష్ట్ర అప్పు రూ.4,91,734 కోట్ల నుంచి రూ.5,64,488 కోట్లకు చేరింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో అప్పుల శాతం గత ఏడాది 34.58 శాతం కాగా, 2024-25కి 35.15 శాతానికి పెరిగింది. మరి 'కూటమి' పాలనలో కూడా రాష్ట్రం అప్పుల కుప్పగానే మారుతోంది కదా!

నీతి ఆయోగ్ రూపొందించిన మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎంపిఐ) ఆధారంగానే రాష్ట్ర ప్రణాళికా శాఖ రూపొందించిన లెక్కల ప్రకారమే 0.002 ఎంపిఐ స్కోరుతో కేరళ అతి తక్కువ పేదరికాన్ని కలిగివుంది. లక్షల కోట్లు పేదరిక నిర్మూలన కోసం ఖర్చు చేస్తున్నామని చెప్పుకుంటున్న రాష్ట్రప్రభుత్వం ఆ రాష్ట్రంతో పోలిస్తే 0.025 ఎంపిఐ స్కోర్‌తో తొమ్మిదో స్థానంలో ఉండటానికి కారణాలేమిటో విశ్లేషించాలి. మన పొరుగు రాష్ట్రం తెలంగాణతో పోల్చినా ఒక స్థానం దిగువన ఉన్నాం. పేదరికానికి కొలబద్దలుగా ఉన్న అన్ని కీలక అంశాల్లోనూ వెనుకబాటే. పౌష్టికాహారంలో సిక్కిం అగ్రస్థానంలో ఉంటే మనం పదోస్థానంలో ఉన్నాం. శిశు మరణాల నివారణలోనూ, ప్రసూతి ఆరోగ్య సేవల్లోనూ కేరళ అగ్రస్థానంలో ఉంటే, మనం 11వ స్థానానికే పరిమితమయ్యాం. బడిలో పిల్లలను చేర్చడం, డ్రాపవుట్లు లేకుండా చూడటం, తాగునీరు, విద్యుత్ .... ఇలా అన్నింటా వెనుకబాటే! అంతెందుకు ఒక్క అంశంలోనూ దేశంలో తొలిస్థానంలో లేకపోవడమే మన పాలకుల తీరును ఎత్తిచూపుతుంది. సోషియో ఎకనామిక్ సర్వే వాస్తవ పరిస్థితిని అంచనా వేసి, దాని ఆధారంగా పరిస్థితిని చక్కదిద్దేందుకు మంచి సాధనం. అందుకు భిన్నంగా ఆత్మస్తుతి, పరనిందకు పరిమితమైతే ప్రయోజనం ఉండదు సరికదా పొరపాటు గుణపాఠాలకు దారితీస్తుంది.

మహనీయుల మాట

ఆలోచనలు తుపాకుల కంటే శక్తిమంతమైనవి.
శత్రువులు మన దగ్గర తుపాకులను వుండనివ్వరు.
- జోసెఫ్ స్టాలిన్

అమెరికాకు డీప్ సీక్ షాక్

విశ్లేషణ



ప్రబీర్ పురకాయస్థ



అమెరికన్ కంపెనీలను దిమ్మెర పోయేట్టుగా చేసింది మరొకటుంది. ఏ.ఐ లో అమెరికన్ టెక్ కంపెనీలను చైనా దాటుకొని వెళ్లిందనేది పక్కన పెడితే, 8 బిలియన్ల కోట్ల డాలర్ల విలువ కూడా చేయని ఒక కంపెనీ, పెద్దగా గత అనుభవం లేని కంపెనీ, అతి తక్కువ ఖర్చుతో ఈ ఫలితాన్ని సాధించడం ఏ విధంగా సాధ్యమైంది? అనేది వారి ప్రశ్న. ఓపెన్ ఏ.ఐ తో సరితూగే నమూనాను, రెండు నెలల్లోనే, ఆరు బిలియన్ల డాలర్లు మాత్రమే ఖర్చు పెట్టి ఏ విధంగా సాధించారనేది ఒక పెద్ద ప్రశ్న. పైగా, ఈ విజయాన్ని, ఎన్విడియా కంపెనీ ఇచ్చిన హెచ్ 800 లాంటి, తక్కువ సామర్థ్యపు చిప్స్‌ను వాడి సాధించారు. చైనా సాంకేతిక నాణ్యతలంటే ఒక తీవ్రమైన అపనమ్మకం చాలామందికి ఉంది. దాన్ని పటాపంచలు చేయడానికే చైనా డీప్ సీక్‌ను ఓపెన్ సోర్స్ చేసింది. తమ పరిశోధనల గురించిన వివరమైన వ్యాసాలను ప్రచురించింది.

పెద్దగా ఎవరికీ తెలియని, ఓ చిన్న చైనా కంపెనీ, డీప్ సీక్ అనే ఏ.ఐ మోడల్ (కృత్రిమ మేధ నమూనా)ను, ఆవిష్కరించి మొత్తం ప్రపంచంలోని సాంకేతిక నిపుణులందరినీ దిగ్భ్రముల్ని చేసింది. ప్రఖ్యాతిగాంచిన ఓపెన్ ఏ.ఐ తాజా నమూనాలతో సరిపోలే ఈ విధంగా ఈ డీప్ సీక్ ఉండటం, దీనికైన వ్యయం అతి స్వల్పంగా ఉండటం ఈ దిగ్భ్రమకు కారణం. గత నెల టెక్ ప్రపంచమంతా ఒకటే హడావుడి. ఎన్విడియా కంపెనీ ప్రాభవాన్ని ఊపిరి బిగపట్టుకొని అందరూ ఆస్వాదిస్తున్న తరుణంలో, డీప్ సీక్ వచ్చి, ప్రముఖ టెక్ కంపెనీలకు ట్రిలియన్ డాలర్ల నష్టం చేసి దు:ఖాన్ని మిగిల్చింది. ఉన్నత స్థాయి గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్ల (జిపియు)ను ఉత్పత్తి చేసే, ఈ ప్రఖ్యాత ఎన్విడియా కంపెనీ, కూడా భారీగా నష్టపోయింది. ఒకేరోజు 600 మిలియన్ల డాలర్లు కోల్పోయింది. నిజానికి చైనాకు ఉన్నత స్థాయి చిప్స్ ఎగుమతిపై అమెరికా పెట్టిన తీవ్రమైన ఆంక్షలను, తట్టుకుంటూనే, చైనా కంపెనీ డీప్ సీక్‌ను చాలా తక్కువ వ్యయంతో తయారు చేసింది. ఓపెన్ ఏ.ఐ, ఆంత్రోపిక్, గూగుల్, మెటా లాంటి కంపెనీలు పెడుతున్న ఖర్చులో అది 3-5 శాతం కూడా ఉండదు.

ఆంక్షల మధ్య ఎదిగిన డీప్ సీక్

ఇమేజ్ డేటా లను జి.పి.యు లు ప్రాసెస్ చేస్తాయి. ఇప్పుడివి అన్ని ఏ.ఐ మోడళ్లలోనూ వాడుతున్నారు. జి.పి.యు లను చైనాకు అందుబాటులో లేకుండా చేయాలని అమెరికా చూసింది. కొద్ది ఇన్వెస్ట్‌మెంట్లతో, చిన్న చిన్న టీమ్‌లతో మౌలికమైన ఏ.ఐ మోడళ్లను తయారుచేసే పనికి ఎవరు పూనుకున్నా, వ్యర్థమని, అమెరికన్ టెక్ దిగ్గజాలతో పోటీ పడలేరనీ అనేవారు. పోయిన సంవత్సరం భారతదేశ పర్యటనలో, 'ఓపెన్ ఏ.ఐ గురు'గా ప్రాచుర్యంలో ఉండే శామ్ ఆల్ట్ మన్ కూడా ఈ మాట అన్నాడు. ఇండియన్ టెక్ గురు నందన్ నీలేఖరి కూడా దాదాపు ఇదే అన్నాడు. మౌలికమైన ఏ.ఐ మోడళ్లను తయారు చేసే పని జోలికి ఇండియా పోకూడదని, వాటిని వాడుకోవడం మాత్రం చేయాలని, తయారీ నియంత్రణలను అమెరికాకు వదిలేయాలని ఆయన అన్నాడు. అయితే, ఈ అభిప్రాయంతో గట్టిగా విభేదించిన అరవింద్ శ్రీనివాసన్ (పర్‌ప్లెక్సిటీ అనే ఏ.ఐ కంపెనీకి సహ వ్యవస్థాపకుడు, సిఇఓ కూడా) లాంటి వాళ్లూ లేకపోలేదు.

శామ్ ఆల్ట్‌మన్ చెప్పింది తప్పని డీప్ సీక్ రుజువు చేసింది. దానిది చాలా తక్కువ బడ్జెట్. కానీ మిలియన్ల డాలర్లు ఖర్చు పెట్టే పెద్ద కంపెనీలతో ఢీకొన్నది. అది కూడా హార్డ్ వేర్‌పై అమెరికా పెట్టే అనేక నియంత్రణలను తట్టుకొని. ఇటువంటి నియంత్రణలకు పనికి వచ్చే విధంగా ఎన్విడియా కంపెనీ చైనా మార్కెట్ కోసమే హెచ్ 800 చిప్స్‌ను ప్రత్యేకంగా తయారు చేసింది. అయితే శాస్త్ర సాంకేతిక పురోగమనాలను, వ్యాపార ఆంక్షలతో అడ్డుకోలేరనే చారిత్రక సత్యం టెక్ ప్రపంచానికి ఇప్పుడిప్పుడే అవగతం అవుతున్నది.

ఏ.ఐ మోడళ్లు మామూలివి కావు. మన ప్రశ్నలకు జవాబు చెప్పే, మంచి సంక్షిప్తీకరణలు చేసే, గూగుల్ సెర్చ్ కంటే మెరుగ్గా ఉన్నట్లనిపించే, చాట్ జిపిటి చాట్ బోట్స్ లేదా డీప్ సీక్ చాట్ బోట్స్ కాదు. చాట్ జిపిటి కూడా ఇంటర్నెట్‌లో ఉన్న సమాచారమే ఇస్తుంది తప్ప, కొత్త విషయం చెప్పదు. కానీ ఈ కొత్త ఏ.ఐ నమూనాలు, తార్కికంగా వ్యవహరిస్తాయి. సరికొత్తవి నేర్చుకుంటాయి. వీటినే రీజనింగ్ మోడళ్లు (తర్కించే నమూనాలు) అంటున్నారు. మానవ మేధను అనుకరించాలనుకొని, పెద్దగా సఫలం కాలేకపోతున్న ఆర్టిఫీషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఎజిఐ) కూడా ఈ రీజనింగ్ మోడళ్ల దారిలో నడవాల్సిందే. ఇప్పుడు జరుగుతున్న పరిశోధనలన్నీ, ఈ రీజనింగ్ మోడళ్లలోనే జరుగుతున్నాయి. ఇక్కడే డీప్ సీక్ సాధించిన ఘనత ఉంది. శక్తివంతమైన అమెరికన్ డిజిటల్ కంపెనీల కంటే ఎక్కువగా గానీ, లేదా కనీసం దానితో సరి సమానంగా గాని డీప్ సీక్ వెళ్లిందని అంటున్నారు. ఏఐ విషయంలో 'అమెరికాను చైనా కబళిస్తోందా?' అంటూ పత్రికా శీర్షికలు పెడుతున్నారు.

అయితే అమెరికన్ కంపెనీలను దిమ్మెర పోయేట్టుగా చేసింది మరొకటుంది. ఏ.ఐ లో అమెరికన్ టెక్ కంపెనీలను చైనా దాటుకొని వెళ్లిందనేది పక్కన పెడితే, 8 బిలియన్ల కోట్ల డాలర్ల విలువ కూడా చేయని ఒక కంపెనీ, పెద్దగా గత అనుభవం లేని కంపెనీ, అతి తక్కువ ఖర్చుతో ఈ ఫలితాన్ని సాధించడం ఏ విధంగా సాధ్యమైంది? అనేది వారి ప్రశ్న. ఓపెన్ ఏ.ఐ తో సరితూగే నమూనాను, రెండు నెలల్లోనే, ఆరు బిలియన్ల డాలర్లు మాత్రమే ఖర్చు పెట్టి ఏ విధంగా సాధించారనేది ఒక పెద్ద ప్రశ్న. పైగా, ఈ విజయాన్ని, ఎన్విడియా కంపెనీ ఇచ్చిన హెచ్ 800 లాంటి, తక్కువ సామర్థ్యపు చిప్స్‌ను వాడి సాధించారు. చైనా సాంకేతిక నాణ్యతలంటే ఒక తీవ్రమైన అపనమ్మకం చాలామందికి ఉంది. దాన్ని పటాపంచలు చేయడానికే చైనా డీప్ సీక్‌ను ఓపెన్ సోర్స్ చేసింది. తమ పరిశోధనల గురించిన వివరమైన వ్యాసాలను ప్రచురించింది.

క్వాంట్‌లు అంటే...

ఇంతకూ ఈ డీప్ సీక్ కి వెనుక ఏ కంపెనీ ఉంది? ఎవరెవరున్నారో? చూద్దాం. ఫైనాన్షియల్ ప్రపంచంలో వారిని క్వాంట్స్ అంటారు. వీళ్ల గణిత శాస్త్రాన్ని, కంప్యూటర్ ప్రోగ్రాముల మోడళ్లను అనుసంధానం చేసి పని చేస్తారు. 2008లో వచ్చిన వాల్ స్ట్రీట్ కుప్పకూలి, సబ్ ప్రైమ్ సంక్షోభం రావడానికి వీళ్లనే కారణంగా చూపిస్తారు. ఆ విధంగా వీరికి చెడ్డ పేరు కూడా కొద్దిగా వచ్చింది. కానీ వీళ్ళు లేకపోతే ఈ ఫైనాన్స్ ప్రపంచానికి గడవదు. డీప్ సీక్ వెనుక ఉన్నది లియాంగ్ వెంగ్ ఫెంగ్ అనబడే ఒక క్వాంట్. 2012లో తాను మదుపు చేసిన 12 బిలియన్ల డాలర్లలో, మూడో భాగం వరకు పోగొట్టుకున్నాడు. మిగిలిన కొంచెం డబ్బులతో, మరికొందరు క్వాంట్‌లను టీమ్‌గా చేసి, కృత్రిమ మేధ వైపు మళ్ళించాడు.

అయితే డీప్ సీక్ కొత్త గణిత విజ్ఞానాన్నేమీ కనుక్కోలేదు. వాళ్లు చేసిందంతా, కొంచెం ఇంజనీరింగ్ తెలివి ఉపయోగించి, రెండు కొత్త మోడళ్లను సృష్టించడమే. కంప్యూటింగ్ వైపు డబ్బులు వెదజల్లితే సమస్యలు అవే పరిష్కారం అవుతాయి. అని చాలామంది లాగా వాళ్లు అనుకోలేదు. ఓపెన్ ఏ.ఐ, ఆంత్రోపిక్ కంపెనీల నమూనాలతో సరి సమానమైన ప్రపంచ స్థాయి నమూనాలతో డీప్ సీక్‌ను పోల్చవచ్చని, ప్రఖ్యాత టెకి జాఫ్రి ఇమాన్యుయేల్ అభిప్రాయపడ్డారు. కానీ ఈ కంపెనీలు పెట్టిన ఖర్చుతో పోల్చుకుంటే, డీప్ సీక్‌కు ఆయన ఖర్చు 5 శాతం మాత్రమే. ఇమాన్యుయేల్ అంచనా ఏమంటే, డీప్ సీక్ మిగిలిన ప్లాట్ ఫామ్స్ కంటే 40-50 రెట్లు మెరుగ్గా పనిచేయగలదని. డీప్ సీక్ మోడళ్లను పబ్లిక్ డొమైన్‌లో పెట్టారు. అంతేకాదు మార్పులు చేర్పులకు వీలుగా, గిట్ హబ్ లాంటి వాటిలో కూడా వాటిని విడుదల చేశారు. ఇంకా, వారు ఏ విధంగా డీప్ సీక్‌ను నిర్మించారో, దశలవారీగా వివరిస్తూ టెక్నికల్ రిపోర్టులను అందరికీ అందుబాటులో ఉంచారు. అంటే వారు తయారు చేసిన మోడళ్లను, దాని వెనుక ఉన్న వైజ్ఞానికాంశాలను మాత్రమే కాకుండా, ఒకవేళ ఏవైనా సమస్యలు వస్తే వాటిని ఏ విధంగా పరిష్కరించారో కూడా, విశ్లేషణలను అందరికీ అందుబాటులో ఉంచారు. అంటే ఎవరైనా సరే, వీటి ఆధారంగా సొంత మోడళ్లను తయారు చేసుకుని, తమ సర్వర్లలో ఉపయోగించుకోవచ్చన్నమాట.

పర్యవసానాలు

డీప్ సీక్ సృష్టించిన మార్కెట్ షాక్‌కు మూడు పర్యవసానాలు ఉన్నాయి. మొదటిది, ఏ.ఐ బూమ్‌లో ఒక వెలుగు వెలిగిన ఎన్విడియా కంపెనీ, షేర్ల విలువలు ఒక కుదింపుకు గురి అవుతున్నాయి. ఇక, రెండవది, ఏ.ఐ పోటీలో చిన్న కంపెనీలు కూడా, ప్రవేశించే ధైర్యం చేయగలుగుతున్నాయి. పెద్ద పెద్ద కంపెనీలు భయపెట్టినట్టు అదేమీ అంత వ్యయభరితమైనది కాదని అర్థం చేసుకుంటున్నారు. జీవ పరిణామంలో లాగే, పెద్ద పెద్ద జంతువులే ఈ పోటీలో గెలవాలనేదేమీ లేదు.

మూడవ విషయం ఏమిటంటే, టెక్నాలజీపై ఆంక్షలు ఉంచినా అవి పెద్దగా పని చేయవని. న్యూక్లియర్ రంగంలో కానీ, అంతరిక్ష రంగంలోగానీ మన దేశంలో ఈ ఆంక్షలు పనిచేయలేదని మనకు తెలుసు. అట్లాగే చైనాపై ఏ.ఐ రంగంలో పెట్టిన ఆంక్షలు కూడా పనిచేయలేదు. కంప్యూటింగ్ పెంచుకుంటూ పోవడం ఒకటే, మార్కెట్ వాటాను పెంచుకోవడానికి మార్గం కాదని అర్థమైన తర్వాత, ఏఐ పరిశ్రమ కోసం ఇంతింత పెద్ద డేటా సెంటర్లు అవసరమా? అనే ప్రశ్న వస్తుంది. మైక్రో ప్రాసెసర్లు, కంప్యూటర్లు తొలి రోజుల్లో ఎటువంటి కుదుపునిచ్చాయో, అటువంటి షాక్‌నే ఇప్పుడు డీప్ సీక్ ఇస్తోంది. కంప్యూటర్లలో అభివృద్ధి అంటేనే, ఒకప్పుడు పెద్ద పెద్ద గదుల్లో, పెద్ద పెద్ద కంప్యూటర్లు నిర్మించడంగా అనుకునేవారు.

ట్రంప్ అధికారంలోకి వచ్చిన రెండవ రోజునే, 500 కోట్ల డాలర్లతో స్టోర్ గేట్ అనే బృహత్ ప్రాజెక్టును ప్రకటించాడు. శక్తివంతమైన డేటా ప్రాసెసింగ్ యూనిట్లతో కూడిన డేటా సెంటర్లను నిర్మించడం అనే ప్రణాళిక ఇందులో ఉంది. ఇవన్నీ దాదాపు ఎన్విడియాకు సంబంధించినవే. ఈ డేటా సెంటర్లకు పెద్ద ఎత్తున విద్యుత్ శక్తి అవసరం అవుతుంది. దీనికోసం, డ్రిల్ చేసిన సహజ వాయువులతో విద్యుత్తు ఉత్పత్తి చేయాలనే ట్రంప్ వ్యవహారం కూడా బొక్క బోర్లా పడేట్టు ఉంది. ఈ డేటా సెంటర్లే లేకుంటే, సహజ వాయువు నుండి ఉత్పత్తి చేసే విద్యుత్ శక్తికి పెద్దగా. గిరాకీ ఉండేట్టు లేదు. ఎందుకంటే అమెరికాలో సౌరశక్తి, పవన విద్యుత్‌లు, మరింత చౌకగా లభ్యం అవుతున్నాయి. మొత్తం మీద డీప్ సీక్ పెద్ద పెద్ద ప్రణాళికలపై ఉండే మోజును తుత్తునియలు చేసింది. ఒక విధంగా అమెరికాకు గ్రీన్ హౌస్ వాయువులు పెరిగే బెడద కూడా తగ్గింది.

ఒక గొప్ప తాత్వికుడు అన్న మాటేమిటంటే...సమాజంలో ఒక్కోసారి పదుల సంవత్సరాలు గడుస్తూ ఉన్నా ఏమీ జరిగినట్టే ఉండదట. కానీ కొన్ని వారాల్లోనే, ఎన్నో దశాబ్దాలలో జరగాల్సినవి జరిగిపోతాయట. బహుశా ఇప్పుడివి అటువంటి సమయాలేనేమో. కనీసం కృత్రిమ మేధకు సంబంధించినంత వరకైనా.

(స్వేచ్ఛానువాదం)

★

ఎన్నికలు స్వేచ్ఛగా న్యాయబద్ధంగా జరుగుతాయా?

వ్యాఖ్య



పి.డి.టి. ఆచారి

చట్టంలో కీలకమైన అంశం ఏమిటంటే ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర కమిషనర్లను ఎంపిక చేసే కమిటీ పొందిక ఎలా ఉండాలి అన్నదే. ప్రధాని నేతృత్వం వహించే ఈ కమిటీలో లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడితోపాటు ప్రధాని స్వయంగా ఎంపిక చేసే మరో కేబినెట్ మంత్రి సభ్యుడిగా ఉండటం ఏ రకంగా చూసినా న్యాయబద్ధం కాదు. ఈ కమిటీ సిఫార్సు చేసిన వారినే రాష్ట్రపతి ఆ యా పదవుల్లో నియమించాలని చట్టంలోని ఏడో సెక్షన్ స్పష్టం చేస్తుంది. అంటే ఏతావాతా ఈ సెలక్ట్ కమిటీదే అంతిమ నిర్ణయంగా చలామణి అవుతుంది.



ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర కమిషనర్ల (నియామకం, ఉద్యోగ నియమావళి, పదవీ కాలం) బిల్లు-2023ని రాజ్యాంగంలోని అధికరణం 324(5)ను అనుసరించి పార్లమెంటు ఆమోదించింది. 2023 మార్చి నెలలో సుప్రీంకోర్టు ఎన్నికల ప్రధాన కమిషనర్, ఇతర కమిషనర్ల నిమామకాలను ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో కూడిన అత్యున్నత స్థాయి కమిటీ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై పార్లమెంటు తగిన చట్టం రూపొందించే వరకు ఈ 'మధ్యంతర ఏర్పాటు' కొనసాగుతుందని ఆదేశాల్లో స్పష్టం చేసింది. గతంలో ఎన్నికల ప్రధాన కమిషనర్, ఇతర కమిషనర్లను ప్రధాని సిఫార్సు మేరకు రాష్ట్రపతి నియమించే వారు. ఈ నియామక విధానం సంతృప్తికరంగా లేదని సుప్రీం కోర్టు భావించింది. ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా నిర్వహించాల్సిన రాజ్యాంగ కర్తవ్యాన్ని నిష్పక్షపాతంగా నెరవేర్చడం మీద ఈ విధానం ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉన్నదని సుప్రీంకోర్టు తలపోసింది.

సవాలు ఎదుర్కొంటున్న కొత్త చట్టం

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకువచ్చినప్పటికీ నియామకాల కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బదులు...ఈ త్రిసభ్య కమిటీకి అధ్యక్షత వహించే ప్రధాని సిఫార్సు చేసిన మరో క్యాబినెట్ మంత్రి సభ్యుడిగా ఉండేలా కమిటీ పొందికను మార్చారు. లోక్‌సభలో ప్రతిపక్ష పార్టీ నాయకుడు మరో సభ్యుడిగా ఉంటారు. కమిటీ పొందిక ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించేదిగా ఉందని సవాలు చేస్తూ కోర్టులో వ్యాజ్యం వేశారు. ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి నేతృత్వం వహించిన కె.ఎం.జోసెఫ్ ప్రస్తుతం పదవీ విరమణ చేశారు.

కొత్త చట్టాన్ని అనుసరించి కేంద్ర న్యాయ శాఖా మంత్రి, ఇద్దరు సీనియర్ ఉన్నతాధికారులతో కూడిన 'సెర్చ్ కమిటీ' అర్హతలుగల ఐదుగురు అభ్యర్థుల పేర్లను నియామక కమిటీకి అందించాలి. అయితే సెర్చ్ కమిటీ రూపొందించిన అర్హత కలిగిన ఐదుగురు అభ్యర్థుల జాబితాను బహిరంగపరచలేదు. ఎన్నికల కమిషనర్లలో సీనియర్‌ని ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమించారు. కమిటీలోని ప్రధాని, హోంమంత్రి ఈ ఎంపికకు ఆమోదం తెలుపగా ప్రతిపక్ష నాయకుడు సుప్రీంకోర్టు ముందున్న వ్యాజ్యం పరిష్కారం అయ్యేవరకు ఈ నియామకాన్ని నిలుపుదల చెయ్యాలని అభ్యంతరం తెలియచేశారు. త్రిసభ్య కమిటీలో ఇద్దరి అభిప్రాయం మెజార్టీ కనుక నియామకాలను అధికారికంగా ప్రకటించారు. చట్టాన్ని అనుసరించి విధి విధానాలన్నీ పాటించాం కాబట్టి నియామకాలను వెల్లడించామని ప్రభుత్వం వివరణ ఇచ్చింది.

ప్రస్తుతం ఈ నియామక విధానం మీద సుప్రీం కోర్టులో దావా నడుస్తున్నది కాబట్టి ఇందులో ఇమిడి ఉన్న రాజ్యాంగపరమైన అంశాలను సరైన దృక్పథంతో మనం పరిశీలించాలి.

ఎన్నికల విధానంలో బలహీనతలు

పార్లమెంటుకు, రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు నిర్వహించే బాధ్యతను మన రాజ్యాంగం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతుల మీద వుంచింది. ఓటర్ల జాబితాను రూపొందించే బాధ్యతను ఎన్నికల సంఘం మీద ఉంచింది. ఈ బాధ్యతలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘానికి విశేషాధికారాలు కల్పించింది.

ఎన్నికల సంఘం వర్సెస్ తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం, ఇతరుల కేసులో ఎన్నికల సంఘం అధికారాల గురించి సుప్రీంకోర్టు ఈ విధంగా అభిప్రాయ పడింది. "ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా నిర్వహించి ఎన్నికల స్వచ్ఛతను కాపాడే కర్తవ్యాన్ని రాజ్యాంగ పరంగా అత్యున్నత సంస్థ అయిన ఎన్నికల సంఘం మీద ఉన్నది. రాజ్యాంగపరమైన లక్ష్య సాధనకు అవసరమైన అనుబంధ అధికారాలు ఎన్నికల సంఘానికి ఉన్నాయి. అత్యున్నత రాజ్యాంగ కర్తవ్యం నిభాయించడానికి కమిషన్‌కు ఈ అధికారాలు దఖలు పడ్డాయి."

సుప్రీంకోర్టు ఇచ్చిన పై తీర్పుగానీ, ఇతరత్రా కేసులలో ఇచ్చిన తీర్పులు గానీ పరిశీలిస్తే, ఎన్నికలను స్వచ్ఛంగా, స్వేచ్ఛగా, న్యాయంగా జరపాల్సిన విధి ఎన్నికల సంఘం మీద ఉన్నదని స్పష్టం అవుతున్నది. ప్రపంచంలో ఎక్కడా లేనంత స్థాయిలో మన దేశంలో 96 కోట్ల పై చిలుకు మంది ఓటర్లు ఎన్నికలలో పాల్గొంటారు. ఇంత భారీ స్థాయి ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించాలంటే సదరు ఎన్నికల సంఘంలో పని చేసేవారు ఎవరూ వేలెత్తి చూపలేనంత నిజాయితీపరులు, నిష్పక్షపాతులే కాకుండా అందుకు తగిన సామర్థ్యం కలిగిన వ్యక్తులై ఉండాలి. కాబట్టి అలాంటి వ్యక్తులను ఎంపిక చేసే ప్రక్రియ రాజ్యాంగబద్ధంగా సరైనదిగా సాగడం, అలాగే భారతీయ పౌరులలో గొప్ప విశ్వాసం కలిగించేదిగా ఉండటం అత్యంత ముఖ్యమైన విషయం.

చట్టంలో కీలకమైన అంశం ఏమిటంటే ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర కమిషనర్లను ఎంపిక చేసే కమిటీ పొందిక ఎలా ఉండాలి అన్నదే. ప్రధాని నేతృత్వం వహించే ఈ కమిటీలో లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడితోపాటు ప్రధాని స్వయంగా ఎంపిక చేసే మరో కేబినెట్ మంత్రి సభ్యుడిగా ఉండటం ఏ రకంగా చూసినా న్యాయబద్ధం కాదు. ఈ కమిటీ సిఫార్సు చేసిన వారినే రాష్ట్రపతి ఆ యా పదవుల్లో నియమించాలని చట్టంలోని ఏడో సెక్షన్ స్పష్టం చేస్తుంది. అంటే ఏతావాతా ఈ సెలక్ట్ కమిటీదే అంతిమ నిర్ణయంగా చలామణి అవుతుంది.

కొత్త చట్టంలో లొసుగు ఏమిటంటే సెలక్ట్ కమిటీ సభ్యుల కూర్పే ప్రభుత్వానికి అనుకూలంగా ఉండటం. ప్రధాని, ప్రతిపక్ష నాయకుడు కాకుండా మూడో సభ్యుడి నియామకం ప్రధాని సిఫార్సు మీదే ఆధారపడి ఉండటం మూలంగా ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను మదింపు చేసే అవకాశం లేకుండా పోతుంది. ప్రధాని సిఫార్సు చేసే సెలక్ట్ కమిటీ సభ్యుడు ప్రధాని అభిప్రాయంతో విభేదించగలడా? చట్టం పని ఏమిటి? ఎన్నికల సంఘం నియామకాలకు తగిన అభ్యర్థుల జాబితా రూపొందించేటప్పుడు వారి అర్హతలు, స్థాయిలను పరిగణనలోకి తీసుకుంటుంది. జాబితా నుండి ప్రభుత్వం తరపున ఇద్దరు సభ్యులుంటే వారు నిర్ణయించినవారే ఎన్నికల సంఘానికి నియమించబడతారు. కానీ అదే మూడవ సభ్యుడు స్వతంత్రుడు అయి ఉంటే ఆ ఎంపిక మరింత పటిష్టంగా ఉంటుందనేది వాస్తవం. ప్రస్తుత కమిటీ పొందిక ప్రభుత్వానికి అనుకూలంగా ఉంది కాబట్టి ఎన్నికల సంఘానికి ఎవరు నియమించ బడతారనేది ఇట్టే ఊహించడానికి అవకాశం ఉంది.

న్యాయబద్ధతకు ఓటమి

చట్టంలో ఉన్న ఈ లొసుగుల మూలంగా రాజ్యాంగపరంగా ఇది చెల్లుబాటు కాకపోవచ్చు. కమిటీ కూర్పు ఏకపక్షంగా ఉండటమే కాదు. హేతుబద్ధత కూడా లోపించింది. ప్రభుత్వానికి అనుకూలంగా మెజార్టీ సృష్టించుకోవడం ప్రతిభగల అభ్యర్థులను అంచనా వేయడానికి ఆటంకంగా మారుతుంది. ఇది రాజ్యంగంలోని 14వ అధికరణానికి వ్యతిరేకమైనది. ఎన్నికలను స్వచ్ఛంగా, స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా నిర్వహించడం అనేది రాజ్యంగా మౌలిక నిర్మాణంలో అంతర్భాగం. కాబట్టి ప్రధాన ఎన్నికల అధికారి, ఇతర ఎన్నికల అధికారుల ఎంపిక ప్రభుత్వ తోడ్పాటుతో జరిగితే ఎన్నికలు న్యాయబద్ధంగా జరగడానికి ఆస్కారం ఉండదు.

కాబట్టి సుప్రీంకోర్టు ఈ అంశంపై లోతుగా పరిశీలిస్తుందని ఆశిద్దాం.

/వ్యాసకర్త లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ /
/ హిందూ సౌజన్యంతో /

కవిత్వం

భూ దేహమంతా గాయాలే...

భూ దేహమంతా ఎన్నో సందేహాలు
శ్రమకు నలిగిన శరీరానికి మాయని మచ్చలు
చరిత్ర పుటల్లో చేదు జ్ఞాపకాలుగా
ప్రపంచ పటంలో రుధిరపు మరకలుగా
మిగిలే.

కాలపు ఋతువులన్నీ వికసిస్తుంటే
గత గాయాలు మాత్రం ఇంకా సజీవమే
కోకిల తింటున్నది కాలుష్యపు చిగుర్లే
పావురానికి అంటుకున్నది రక్తపు బొట్లులే.

విశ్వంలో విశ్వాసాన్ని పరీక్షించడం ఎలా
ఆశను ఆవాహనం చేసుకొని బ్రతుకుతుంటే
భూమిని చీల్చిన వాళ్లే రాజులవుతుంటే
కత్తుల పెత్తనం ఇంకా జరుగుతోంది ఎక్కడ
చూసినా.

ప్రపంచం నేడు ఒక బంతిలా ఎగురుతూంది
ఆర్థిక అసమానతల గణాంకాల చేతుల్లో
దేశాల మధ్య ధృతరాష్ట్ర ఆలింగనం
జరుగుతూంది
ముగియని యుద్ధానికి పావురాల రాయబారం.

పిశాచ గణాల స్వార్థంతో యుద్ధ తంత్రం
మోగుతున్నది
బాధితుడి నెత్తురు ఇంకా వెచ్చగా పారుతున్నది
అజ్ఞాతంలో నడిపించే శక్తి నింగిలో తిరుగుతూ
భూభాగంపై పెత్తనం కోసం
ఎదురుచూస్తున్నది.

రెక్కలు తెగిన చిన్న పక్షులను బుట్టలో వేస్తూ
పెద్దన్న పాత్రలో చిల్లర వ్యాపారాలు
మొదలుపెడుతూ
ఆదరిస్తూ ఆక్రమించే కుయుక్తుల దేశాలు
లోపలి అశాంతిని బైటికి శాంతిలా ప్రదర్శిస్తారు.

- కొప్పుల ప్రసాద్,
సెల్ : 9885066235

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

జిఎస్‌టి వసూళ్లలో 3.79 శాతం వృద్ధి

- కమిషనర్ ఎ.బాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది జిఎస్‌టి వసూళ్లు గణనీయంగా పెరిగాయని కమిషనర్ ఎ.బాబు తెలిపారు. జిఎస్‌టి వసూళ్లలో స్వల్ప పూర్తస్థ విధానాలు మంచి ఫలితాలు ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. దీనిపై మంగళవారం ప్రకటన విడుదల చేశారు. వృద్ధిరేటు 3.79 శాతానికి చేరుకుందని, తెలంగాణ ఒక శాతం మాత్రమే పెరుగుదల నమోదు చేసిందని ఆయన వివరించారు. 2024 ఫిబ్రవరితో పోల్చుకుంటే ఈ ఏడాది ఫిబ్రవరిలో 11.82 శాతం పెరుగుదల ఉందని వివరించారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 4.76 శాతం వసూళ్లు పెరిగాయని బాబు పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే నికర వసూళ్లు రాష్ట్ర ఆర్థిక బలోపేతానికి ఖచ్చితమైన సూచనగా ఉందని వివరించారు. గత ఏడాది స్థూల వసూళ్లు 1.43 నికర వసూళ్లు 4.76 శాతం పెరిగాయని పేర్కొన్నారు. 2024 ఫిబ్రవరి నుండి 2025 వరకూ 11 నెలల కాలంలో కేంద్ర పన్నుల విభాగంలో స్థూల వసూళ్ల 1.0 శాతం మాత్రమే పెరిగాయని, రాష్ట్రాలు 2.0 శాతం వృద్ధిని సాధించాయని తెలిపారు. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో వసూళ్లు గణనీయంగా పెరిగాయని, ఒక్క ఫిబ్రవరిలోనే రూ.2936 కోట్లు సాధించిందని తెలిపారు. గత పదినెలల కాలంతో పోలిస్తే ఇది అత్యధికమని చెప్పారు. వసూళ్లలో అనుసరించిన వ్యూహాలు ఫలించాయని పేర్కొన్నారు. రంగాల వారీగా చూస్తే ఆర్థిక సంబంధిత సేవలు 26.06 శాతం, టెలీ కమ్యూనికేషన్స్, ప్రసార సేవలు 78.90 శాతం పెరుగుదలను చూపిస్తున్నాయని పేర్కొన్నారు.

'ఉపాధి'లో అదనపు పని దినాలు కల్పించాలి

- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధి పథకంలో 100 రోజుల పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనపు పని దినాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజను కలిసి వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. వేతనానికి అదనంగా 30 శాతం సమ్మర్ అలవెన్స్ చెల్లించాలని, పనిముట్లు, మంచినీళ్లకు రూ.5 చెల్లించాలని, ప్రతివారం పే స్లిప్‌లు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. మేట్‌లకు ప్రతి కుటుంబానికి రూ.5 పారితోషికం అందించాలని, ఉపాధి హామీలో యంత్రాలు, కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలని కోరారు. వ్యవసాయానికి ఈ పథకాన్ని అనుసంధానం చేయరాదని చెప్పారు. ఈ పథకం అమలులో అవినీతిని నిర్మూలించాలని, మస్టర్లకు ఉపాధి సిబ్బందికి మాత్రమే ఇవ్వాలని రాజకీయ జోక్యం నిర్మూలించాలని సూచించారు. వలస కార్మికులకు గుర్తింపు కార్డులిచ్చి ఉచితంగా రవాణా సౌకర్యం, బియ్యం, గ్యాస్ సిలిండర్ అందించాలని కోరారు. ప్రమాదాల్లో చనిపోయిన కుటుంబాలకు భీమా సౌకర్యం రూ.25 లక్షలు నగదు, రెండెకరాల భూమి ఇవ్వాలన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి రూ.12వేలు కూలి బంధు పథకం కింద నగదు ఇవ్వాలని కోరారు. 3 సెంట్ల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు నగదుతోపాటు ప్రతి దళిత కాలనీలో 2 ఎకరాల స్మశాన స్థలం కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. మార్చి 12వ తేదీన విజయవాడలోని ధర్నా చౌక్‌లో డిమాండ్ల సాధనకు ప్రజాస్వామ్యయుతంగా నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

పాక్‌లో సైనిక స్థావరంపై ఆత్మాహుతి దాడి

- నలుగురు చిన్నారులుసహా తొమ్మిది మంది మృతి
- 25 మందికి గాయాలు

చికిత్స పొందుతున్న చిన్నారి

పెషావర్ : పాకిస్తాన్‌లో ఒక సైనిక స్థావరంపై ఇద్దరు ఆత్మాహుతి సభ్యులు చేసిన దాడిలో నలుగురు చిన్నారులుసహా తొమ్మిది మంది మరణించారు. మరో 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని బన్ను జిల్లాలోని ఉన్న సైనిక స్థావరంపై మంగళవారం సాయంత్రం రంజాన్ ఉపవాస దీక్షల విరమణ సమయంలో ఈ దాడి జరిగింది. సైనిక స్థావర గోడను దాటుకుని లోపలకు రావడానికి ఆత్మాహుతి సభ్యులు ప్రయత్నించారు. సైన్యం బాంబర్లను అడ్డుకోవడానికి ప్రయత్నించింది. పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక భద్రతాధికారి ఈ దాడి గురించి మాట్లాడుతూ విశాలమైన సైనిక ప్రాంతం గోడ దగ్గర ఇద్దరు ఆత్మాహుతి బాంబర్లు తమను తాము పేల్చుకున్నారని, తరువాత మరికొంత మంది సభ్యులు స్థావరంలో ప్రవేశించడానికి ప్రయత్నించారని, వారందర్నీ హతమార్చామని చెప్పారు. ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్లు తాలిబన్లకు అనుబంధంగా ఉండే జైష్ అల్ ఫుర్సాన్ సంస్థ ప్రకటించింది. ఈ దాడిలో పదుల సంఖ్యలో పాకిస్తాన్ సైనికులు మరణించారని కూడా తెలిపింది. పాక్ అధికారులు ప్రాణనష్టంపై ప్రకటన చేయలేదు. బన్ను జిల్లా ఆసుపత్రి మాత్రం తొమ్మిది మంది మరణించినట్లు తెలిపింది. మృతుల్లో నలుగురు చిన్నారులు కూడా ఉన్నట్లు వెల్లడించింది. వీరంతా సైనిక స్థావరం సమీపంలో నివసించేవారని తెలిపింది. బాంబు పేలుడు కారణంగా సమీపంలో ఇళ్లు, ఇతర భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని స్థానికులు చెప్పారు. పైకప్పులు, గోడలు కూలిపోవడంతో అనేక మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు.

తప్పుడు కేసుల్ని కొట్టేయండి

- హైకోర్టులో పోసాని పిటిషన్

ప్రజాశక్తి, అమరావతి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, కొన్ని మీడియా ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తనపై నమోదైన కేసులను కొట్టేయాలని కోరుతూ సినీ నటుడు పోసాని కృష్ణమురళి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం, విజయవాడ, సూర్యారావుపేట, కర్నూలు, ఆలోని 2వ పట్టణ పోలీసులు వేర్వేరుగా నమోదు చేసిన కేసులను కొట్టేయాలని, ఆ కేసుల్లో తదుపరి చర్యల్ని నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా బహుళ ఎఫ్‌ఐఆర్ లు నమోదు చేయడం చట్ట వ్యతిరేకమన్నారు. రాజకీయ కక్షతో, వ్యక్తిగత ద్వేషంతో తప్పుడు ఫిర్యాదులు చేస్తే వాటిని పోలీసులు నమోదు చేయడం చెల్లదన్నారు. కేసులోని సెక్షన్లు తనకు వర్తించవన్నారు. సమూహాలు, వర్గాలు, మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయనే కేసుల్లోని అభియోగాలు ఏవీ తనకు వర్తించవన్నారు. ఈ పిటిషన్‌ను గురువారం హైకోర్టు విచారించే అవకాశముంది.

యాంత్రికంగా రిమాండ్ సరికాదు : హైకోర్టు

ప్రజాశక్తి, అమరావతి

సోషల్ మీడియా పోస్టులపై నమోదైన కేసుల్లో మేజిస్ట్రేట్ కోర్టు యాంత్రికంగా ఉత్తర్వులు జారీ చేయడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. ఫిర్యాదులో లేని అంశాలపై పోలీసులు కేసు నమోదు చేస్తే నిందితులను రిమాండ్‌కు పంపడం చెల్లదని పేర్కొంది. నిందితులను హాజరుపర్చినప్పుడు వాస్తవాలను పరిశీలించకుండా రిమాండ్ ఉత్తర్వులు ఇవ్వడం సరికాదంది. సోషల్ మీడియా యాక్టివిస్ట్, మాదిగ మహాసేన వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేపాటి ప్రేమ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేయడంపై ఆయన కుమారుడు కె.అభియాన్ దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను జస్టిస్ రావు రఘునందన్‌రావు, జస్టిస్ కె. మన్మథరావు ధర్మాసనం మంగళవారం విచారించింది. సోషల్ మీడియా యాక్టివిస్టుల పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని లాయర్ వాదించారు. వ్యంగ్య పోస్టులను కూడా నేరంగా పరిగణించి కేసు నమోదు చేస్తున్నారని చెప్పారు. బెదిరింపులు, బ్లాక్ మెయిలింగ్ పాల్పడ్డారనే విషయం ఫిర్యాదులో లేకపోయినా ఆ విధంగాపోలీసులు కేసు పెట్టారన్నారు. విచారణను ఈ నెల 11కి హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

ఆ పాఠశాల్లో హిందీ బోధిస్తే..

కేంద్ర విద్యా విధానాన్నే నిందించాలి : స్టాలిన్

చెన్నై : కొంతమంది డిఎంకె నాయకులు నిర్వహిస్తున్న పాఠశాలల్లో హిందీ బోధిస్తే.. దానికి కేంద్ర విద్యా విధానాన్ని మాత్రమే నిందించాలని, పాఠశాలల యజమానులను కాదని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పేర్కొన్నారు. డిఎంకె నాయకులు నిర్వహిస్తున్న పాఠశాలల్లో హిందీ బోధిస్తున్నారనే విమర్శలకు స్టాలిన్ పై విధంగా స్పందించారు. వీరంతా అనుమతి పొందిన తరువాత రాష్ట్ర బోర్డు, సిబిఎస్ఇ సిలబస్‌లను అనుసరించి పాఠశాలలను నడుపుతున్నారని స్టాలిన్ గుర్తు చేశారు. అనేక ఏళ్లుగా 'విద్యను అమ్ముకుంటున్న' బిజెపి నాయకుల, మద్దతుదారుల జాబితాను విడుదల చేయడం తన లక్ష్యం కాదని స్టాలిన్ చెప్పారు.

రాష్ట్ర బోర్డును అనుసరిస్తున్న వేలాది ప్రైవేట్ పాఠశాలల్లో త్రి భాష సూత్రాన్ని పాటించడం లేదని తెలిపారు. 'ఈ ప్రైవేటు పాఠశాలల్లో హిందీ తప్పనిసరి కాదు. పరీక్షలు హిందీలో నిర్వహించరు. ఈ పరిస్థితి గురించి బిజెపి నాయకులకు తెలిసినా.. తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. బిజెపి నాయకులు నటించడం మాత్రమే చేస్తున్నారు' అని స్టాలిన్ విమర్శించారు. హిందీ మాట్లాడే ఉత్తర భారత రాష్ట్రాల కంటే తమిళనాడులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నాణ్యత మెరుగ్గా ఉందని, ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యావేత్తలు, అధికారులు చెబుతున్నారని అన్నారు. తమిళం, ఇతర ప్రాంతీయ భాషలను నాశనం చేయడమే బిజెపి రహస్య ప్రణాళిక, వారి ప్రణాళికను వ్యతిరేకించే బలం ద్రవిడ ఉద్యమానికి ఉందని స్టాలిన్ స్పష్టం చేశారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- పరిశ్రమలకు ప్రధాని మోడీ పిలుపు

న్యూఢిల్లీ : ప్రపంచ సరఫరా గొలుసులో అందుబాటులోఉన్న అవకాశాలను పరిశ్రమల యాజమాన్యాలు సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ కోరారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు వృద్ధి చోదకశక్తిగా నూతన ఆవిష్కరణలు చేస్తూ ప్రపంచ సరఫరా గొలుసులో కలిసిపోవాలని దేశంలోని పరిశ్రమల యాజమాన్యాలను మోడీ కోరారు. పరిశ్రమలు కేవలం ప్రేక్షకుడిగా ఉండకూడదని సూచించారు. సులభతర వాణిజ్యం సంస్కరణలు, పెట్టుబడులు, నియంత్రణ అంశాలపై నిర్వహించిన ఒక పోస్ట్ బడ్జెట్ వెబినార్‌లో ప్రసంగిస్తూ మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం ప్రభుత్వం స్థిరమైన విధానాలు, మెరుగైన వ్యాపార వాతావరణాన్ని అందిస్తుంది. దేశంలో తయారీ రంగాన్ని, ఎగుమతులను ముందుకు తీసుకెళ్లడానికి భారీ ఎత్తున చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాను' అని మోడీ తెలిపారు. పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డి)ను ఉపయోగించి పరిశ్రమలు వినూత్న ఉత్పత్తులు తయారు చేయడానికి ప్రయత్నించాలని, ఇది ఎగుమతులను పంచుతుందని మోడీ తెలిపారు. సులభతర వాణిజ్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మోడీ పేర్కొంటూ ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో 40 వేలకు పైగా నిబంధనలను రద్దు చేశామని చెప్పారు.

'లడ్కీ బహెన్'కు నిధుల కొరత

- మహారాష్ట్రలో ఆపసోపాలు పడుతున్న ఎన్‌డిఎ ప్రభుత్వం
- లబ్ధిదారుల జాబితాలో కోతలు
- నమ్మకద్రోహం అంటున్న మహిళలు

ముంబయి : లడ్కీ బహెన్ పథకం అమలులో మహారాష్ట్ర ప్రభుత్వం ఆపసోపాలు పడుతోంది. శాసనసభ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం సాధించడానికి ఈ సంక్షేమ పథకం ఎంతగానో ఉపకరించింది. అయితే ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా దానిని అమలు చేయడం కష్టతరం కావడంతో లబ్దిదారుల సంఖ్యను ప్రభుత్వం కుదిస్తోంది. దీనిపై మహిళా లోకం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తమ ఖాతాలో సొమ్ము ఎప్పుడు జమ అవుతుందంటూ మహిళలు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇచ్చిన హామీని ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలలకే తుంగలో తొక్కిందని, ఇది నమ్మకద్రోహం కాక మరేమిటని వారు నిలదీస్తున్నారు.

లడ్కీ బహెన్ పథకం కింద ఆర్థిక సాయం పొందాలంటే కుటుంబ వార్షిక ఆదాయం రెండున్నర లక్షల రూపాయలకు మించకూడదు. ఈ పథకం కింద నెల నెలా అందుతున్న ఆర్థిక సాయంతో పేదలు కుటుంబ అవసరాలను కొంత మేర తీర్చుకునే వారు. అయితే లబ్దిదారుల జాబితాను కుదించడంతో చాలా మంది అర్హులకు సైతం ఆర్థిక సాయం అందడం లేదు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని బిజెపి, శివసేన, ఎన్‌సిపి సంకీర్ణ ప్రభుత్వం గత ఆగస్టులో ఈ నగదు బదిలీ పథకాన్ని ప్రారంభించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఈ పథకం కోసం రూ.35,000 కోట్ల రూపాయల బడ్జెటరీ కేటాయింపులు జరిపింది. కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.5 లక్షల లోపు ఉండి, ఏ ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకం ద్వారా ప్రయోజనం పొందని 18-65 సంవత్సరాల మధ్య వయస్కులైన మహిళలకు ఈ పథకం కింద నెలకు రూ.1,500 ఆర్థిక సాయాన్ని అందజేస్తారు. లబ్దిదారులు ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులు అయి ఉండకూడదు. వారికి నాలుగు చక్రాల వాహనమూ ఉండరాదు.

గత నవంబరులో మహారాష్ట్రలో శాసనసభ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనం పొందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అర్హతల్ని పక్కన పెట్టి ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి మహిళ ఖాతాలో నగదు జమ చేసింది. మళ్లీ అధికారంలోకి వస్తే లబ్దిదారులకు అందిస్తున్న మొత్తాన్ని రూ.1,500 నుండి రూ.2,100కు పెంచుతామని ఏక్‌నాథ్ షిండే ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. గత అక్టోబర్ వరకూ మహిళల బ్యాంక్ ఖాతాల్లో ఠంచనుగా సొమ్ము జమ అయింది. అప్పటి వరకూ 2.46 కోట్ల మంది మహిళల బ్యాంక్ ఖాతాల్లో ఆరు వేల రూపాయల చొప్పున జమ చేశారు.

ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రభుత్వం కళ్ల ముందు ఏడాదికి రూ.43,380 కోట్ల ఆర్థిక భారం కన్పించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన రూ.2,100 హామీ సంగతి దేవుడెరుగు...గతంలో ఇచ్చిన రూ.1,500 కోసం కండ్లు కాయలు కాచేలా ఎదురు చూడాల్సి వస్తోందని పలువురు లబ్దిదారులు వాపోయారు. ఇప్పటికే జమ చేసిన సొమ్మును అర్హులు కాని వారి నుండి వాపసు తీసుకుంటారంటూ వస్తున్న వార్తలు వారిలో మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. అదీకాక మహారాష్ట్ర ఆర్థిక పరిస్థితులను ఈ పథకం తల్లకిందులు చేసింది. ఇతర సంక్షేమ పథకాల లబ్దిదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ జనవరిలో లడ్కీ బహెన్ లబ్దిదారుల జాబితాను జల్లెడ పట్టింది. లబ్దిదారుల సంఖ్యను 2.46 కోట్ల నుంచి 2.41 కోట్లకు తగ్గించింది. అంటే ఐదు లక్షల మంది మహిళలను అనర్హులుగా గుర్తించిందన్న మాట.

అనేక ప్రాంతాలకు చెందిన లబ్దిదారులకు ఇప్పటికీ జనవరి సొమ్మే అందలేదు. అనర్హుల నుంచి సొమ్మును రికవరీ చేసే ఉద్దేశమేమీ లేదని మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి అదితి తత్కరే భరోసా ఇస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వ శాఖ కింద ఒక ప్రత్యేక పద్దును సృష్టించింది. డబ్బు వాపసు ఇవ్వాలని అనుకునే వారు అందులో జమ చేయవచ్చునని చెప్పింది.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street,
Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020

FORM No.17
(See rule 53 of Second Schedule to the Incom-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.184 of 2023 in OA No.1062 of 2018
Bank of Baroda, Lakshmipuram Branch, Guntur
Versus
M/s. Sri Venkateswara Cotton Company & Others

To,
(CD-1) **M/s. Sri Venkateswara Cotton Company, rep by its proprietor N.Anuradha,** D.No.5-62-8, Brodipet , 6/19, Pandaripuram, 1st Line, Guntur
(CD-2) **Smt Nelakudithi Anuradha,** D.No.5-62-8, Brodipet 6/19, Pandaripuram, 1st Line, Guntur.
(CD-3) **Sri Nelakudithi Lakshmi Narayana,** D.No.5-62-8, Brodipet 6/19, Pandaripuram, 1st Line, Guntur.
(CD-4) **Sri Nelakudithi Sambasiva Rao,** D.No.5-62-8, Brodipet 6/19, Pandaripuram, 1st Line, Guntur.

Whereas in execution of Recovery Certificate dated **29.04.2023** in **O.A. No.1062 of 2018 for Rs.40,48,974.25 Ps. with future interest @ 11.40% p.a with monthly rests from 26.09.2018** till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersinged has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the *proclamation of sale* and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTY
SCHEDULE-A
Property situated in Guntur District, Guntur Sub District, within the Guntur Municipal Corporation area which was not town Surveyed Guntur Village D.No.980/A and as per Urban Land Ceiling Resurvey Guntur Village D.No.980/1A, 980/A1. an extent of 1600 sq.yards of vacant site out of Ac.4-52 cents is being **Bounded by : East :** 30 ft wide joint nadava having right for the depositor and Muthavarapu Madan Mohan, **South :** Property of others - 100'-0", **West :** Property of others - 145'-0", **North :** Property of others - 100'-0",.
within these boundaries an extent of 1600 sq.yards or 1337.76 sq.mtrs of vacantt site

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 04th November, 2024)
(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer-II, Debts Recovery Tribunal, Visakhapatnam

HDFC BANK హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.48-18-19బి, గ్రౌండ్ ఫ్లోర్, మహానాడు రోడ్, కరెన్సీ నగర్, విజయవాడ, ఆం.ప్ర.

వేలం ప్రకటన

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత స్టాకులను తాకట్టుపెట్టి రుణం పొందియున్నారు. బ్యాంకు చేత పలు డిమాండ్/ లిక్విడేషన్ నోటీసులు జారీచేసినప్పటికీ రుణగ్రహీత బకాయిలను పూర్తిగా చెల్లించలేదు. ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్-1872 యొక్క సెక్షన్ 176 క్రింద బ్యాంకుకు తాకట్టుపెట్టిన కమడిటీస్ నిలువలను మరియు "ఎక్కడ ఉన్నవి, అవి అక్కడ అలాగే ఉంటాయి" మరియు "నో రీకోర్స్" ప్రాతిపదికన ఆసక్తిగల పార్టీల నుండి గోడౌన్‌లోని దిగువ పేర్కొన్న స్టోర్స్‌ను విక్రయించుటకు బ్యాంకు నిర్ణయించింది. కమడిటీ అనగా., **ఎండు మిర్చి** అనునవి **ఇండియన్ కమడిటీ** యొక్క లాక్ & కీ క్రింద గోడౌన్‌లో నిలువచేయబడిఉన్నవి. అవసరమనుకొంటే దిగువ పేర్కొన్న రుణగ్రహీత కూడా ఆ సమయమున హాజరవవచ్చును.
వేలం ప్రదేశం: **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.48-18-19బి, గ్రౌండ్ ఫ్లోర్, మహానాడు రోడ్, కరెన్సీ నగర్, విజయవాడ, ఆం.ప్ర.**

వినియోగదారుని పేరు	వేర్‌హౌస్ పేరు	కమడిటీ పేరు	మె.ట. ప్రకారం కమడిటీ యొక్క రిజర్వు ధర
నల్లమోతు అరుణ	శ్రీ రాధాకృష్ణ కోల్డ్ సోరేజి, దేవ్‌గణేష్ ఎక్స్‌పోర్ట్స్ యొక్క ఒక యూనిట్, ప్లాట్ నం.34పి, 35పి, 42పి, 43&44, స్పైసెస్ పార్క్ మైదవోలు గ్రామం, ఎడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా-522233.	ఎండి మిర్చి (తేజా): 24.36	Rs. 60,000/-
యాథం పుల్లారావు		ఎండి మిర్చి (తేజా): 4.697	Rs. 60,000/-

బిడ్ దరఖాస్తును **05.03.2025 నుండి 12.03.2025** కాలవ్యవధిలో ఏదేని పనిదినమున ఉ॥ 10గం.ల నుండి సా॥ 4గం.ల మధ్య **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.48-18-19బి, గ్రౌండ్ ఫ్లోర్, మహానాడు రోడ్, కరెన్సీ నగర్, విజయవాడ, ఆం.ప్ర** వారికి దాఖలుచేయగలరు.
బిడ్స్‌ను **13.03.2025** న అనగా., (వేలం తేదీన) మ॥ 2.00గం. నుండి సా॥ 4.00గం.ల మధ్య **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.48-18-19బి, గ్రౌండ్ ఫ్లోర్, మహానాడు రోడ్, కరెన్సీ నగర్, విజయవాడ, ఆం.ప్ర** వద్ద హాజరై అందుబాటగులోని/ ఆసక్తిగల బిడ్డరుదారుల సమక్షంలో, బ్యాంకు యొక్క అధీకృత ప్రతినిధిచేత తెరువబడును.
టెండరుదారులు / ఆసక్తిగల కొనుగోలుదారులకు టెండర్లు తెరిచిన తరువాత అవసరమనుకొంటే, వారి ఆఫర్లను పెంచుకొనుటకు ఒక అవకాశం ఇవ్వబడుతుంది. అథారిటీ యొక్క డాక్యుమెంట్‌తో వారిని తమంతట తాముగా/ ఆమెంతట ఆమెగా/ వారంతట వారుగా స్వయంగా లేదా వారి అధీకృత ప్రతినిధిచేత లేదా సాధికారత ప్రతినిధులచే హాజరై ఉండవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.
వేలం యొక్క నియమాలు& షరతుల వివరాలు మా పై బ్రాంచి **ఆర్ఎం శ్రీ కుసుమ సాయి బండారు మొబైల్- 6302935550** వారి వద్ద అందుబాటులో ఉంటాయి.

సం/-
తేది: 05.03.2025 అధీకృత అధికారి,
ప్రదేశం: గుంటూరు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
RELIGARE HOME LOANS Values that bind
రిజిస్టర్డు ఆఫీసు: 1407, 14వ అంతస్తు, చిరంజీవ్ టవర్, 43, నెహ్రూ ప్లేస్, న్యూ ఢిల్లీ-110019. **కార్పొరేట్ ఆఫీసు:** 8వ అంతస్తు, మాక్స్ హౌస్, బ్లాక్-ఎ, డా॥ ఝా మార్గ్, ఓఖ్లా ఫేజ్-3, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూ ఢిల్లీ-110020, సిఐఎన్ నం. యు74899డిఎల్1993పిఎల్‌సి054259, **వెబ్‌సైట్: www.religarehomeloans.com**

స్వాధీనతా ప్రకటన ((అనుబంధం-4) రూల్ 8(1))
ఏదైతే, క్రింది సంతకందారు **మెసర్స్ రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్), నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (పూర్తిగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే స్వంతమైనది)తో నమోదిత ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) (ఇందు తదుపరి "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్"గా పేర్కొనబడును) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే, సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని తేది: **29.06.2024** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, **క్రాంతి కుమార్ కూనిశెట్టి తండ్రి కున్నిశెట్టి నాగేశ్వర రావు & కున్నిశెట్టి నాగేశ్వర రావు తండ్రి సుబ్రమణ్యం కూనిశెట్టి, ఇరువురి నివాసం: 9-11-31/ఎ, దేవిశెట్టి వారి వీధి, నేరెళ్లభవన్, గుంటూరు, కొత్తపేట (గుంటూరు), ఆం.ప్ర-522001, మరో చిరునామా: ఫ్లాట్ 503, మహావీర్ వాసవి విల్లా అపార్టుమెంట్స్, వాసవి నగర్ మెయిన్ రోడ్, గుంటూరు, ఆం.ప్ర-522001, మరో చిరునామా: డోర్ నం.286, 287, అసెస్మెంట్ నం.691, డోర్ నం.8-99, అక్కిరెడ్డిపాలెం గ్రామం, లాలూపురం గ్రామపంచాయతి ఏరియా, అక్కిరెడ్డిపాలెం శివరు, నల్లపాడు సబ్-డివిజన్, గుంటూరు, గుంటూరు జిల్లా ("రుణగ్రహీత" & "సహ-రుణగ్రహీత")** అనువారిని, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా **24.06.2024** నుండి వడ్డీతోపాటు నోటీసులో పేర్కొనిన మొత్తాలు **రూ.17,19,487.55 పై.లు** ను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
"రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **03 మార్చి, 2025**న స్వాధీనంచేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్"కు మొత్తాలు **రూ.17,19,487.55 పై.లు (రూపాయలు పదిహేడు లక్షల పందొమ్మిది వేల నాలుగు వందల ఎనభై ఏడు మరియు యాభై ఐదు మాత్రమే)** మరియు దానిపై **24.06.2024** నుండి వడ్డీ& ఇతర చార్జీలతోసహా చెల్లించుటకు లోబడి ఉంటుంది.
"అమ్మకం లేదా బదిలీచేయుట కొరకు నిర్ణయించిన తేదీకి ముందు ఏ సమయమునైనా, వెచ్చించిన అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోపాటు "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" యొక్క బకాయిలను ఒకవేళ రుణగ్రహీత క్లియర్ చేసినట్లైతే, "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" ద్వారా సెక్యూర్డ్ అసెట్స్‌ఉ అమ్మకం లేదా బదిలీ చేయబడదు మరియు "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" చేత సెక్యూర్డ్ అసెట్స్ బదిలీ లేదా అమ్మకం కొరకు తదుపరి చర్య తీసుకోబడదు. చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

ఆస్తి యొక్క షెడ్యూలు:
గుంటూరు జిల్లా, గుంటూరు, నల్లపాడు సబ్-డివిజన్, అక్కిరెడ్డిపాలెం శివారు, లాలూపురం గ్రామపంచాయతి ఏరియా, అక్కిరెడ్డిపాలెం గ్రామం వద్ద డి.నం.286, 287, అసెస్మెంట్ నం: 691, డోర్ నం.8-99 మరియు అది అంకిరెడ్డిపాలెం గ్రామం వద్దగల తాట్చెడ్ షెత్‌తోపాటు ఎక.0.05 సెంట్లు లేదా 242చ.గ.లు లేదా 202.33చ.మీ.ల విస్తీర్ణపు నివాసిత సైటు యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు:** ఉత్తరం: శృంగారపు వేంకటేశ్వర రావు ఆస్తి, 120 లింక్స్, దక్షిణం: కాలువ, 120 లింకులు, తూర్పు: 2-1/52 వెడల్పు రోడ్డు, 42 లింకులు, పడమర: కాలువ, 42 లింకులు.

ప్రదేశం: ఆం.ప్ర. అధీకృత అధికారి,
తేది: 03.03.2025 మెసర్స్ రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
లబ్బీపేట బ్రాంచి (03431)
డి.నెం. 39-10-5, వి.ఎన్.ఆర్. టవర్స్, లబ్బీపేట, విజయవాడ, ఎపి-520010

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, లబ్బీపేట బ్రాంచి, డి.నెం. 39-10-5, వివిఎన్‌ఆర్ టవర్స్, వాటర్ ట్యాంక్ రోడ్డు, లబ్బీపేట, విజయవాడ - 520010 యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత శ్రీ తిరుమలశెట్టి సురేష్ కుమార్**, డి.నెం. 48-13-3, ఫ్లాట్ నెం. 403, 3వ అంతస్తు, సాయి కార్తీక్ పార్క్ వ్యూ అపార్ట్‌మెంట్, కనకదుర్గ నగర్, రోడ్డు నెం. 2, రామచంద్ర నగర్, విజయవాడ - 520008. **కో-అప్లికెంట్ : శ్రీమతి తిరుమలశెట్టి రాణి**, డి.నెం. 48-13-3, ఫ్లాట్ నెం. 403, 3వ అంతస్తు, సాయి కార్తీక్ పార్క్ వ్యూ అపార్ట్‌మెంట్, కనకదుర్గ నగర్, రోడ్డు నెం. 2, రామచంద్ర నగర్, విజయవాడ - 520008 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 26,90,105.89/- (అక్షరాలా ఇరవై ఆరు లక్షల తొంభై వేల నూట ఐదు రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి వడ్డీతోపాటు 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 02-11-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము **తేది. 04-03-2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లబ్బీపేట బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 26,90,105.89/- (అక్షరాలా ఇరవై ఆరు లక్షల తొంభై వేల నూట ఐదు రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జ్‌కి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు
ఐటమ్ నెం. 1 : సమానమైన తనఖా : కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, కనక దుర్గ నగర్, రోడ్డు నెం. 2, రామచంద్ర నగర్, ఆర్.ఎస్.నెం. 366/2ఎ, డి.నెం. 48-13-3 వద్ద మొత్తం 2215.10 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన సాయి కార్తీక్ పార్క్ వ్యూ అపార్ట్‌మెంట్ నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 41.70 చ॥గ॥ల ఆస్తితో పాటు 3వ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 403కి చెందిన నివాస ఫ్లాట్. **స్థలమునకు హద్దులు : తూర్పు :** మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు, **దక్షిణం :** ఇతరులకు చెందిన ఆస్తి, **పడమర :** నల్లూరు కాశీ విశ్వేశ్వరరావు గారి ఆస్తి, **ఉత్తరం :** నల్లూరు సుబ్బారావు గారి ఆస్తి.
ఐటమ్ నెం. 2 : సమానమైన తనఖా గల ఫ్లాట్ వివరాలు: పైన తెలిపిన 1వ షెడ్యూల్ ఆస్తి నందు నిర్మించిన అపార్ట్‌మెంట్ పేరు 'సాయి కార్తీక్ పార్క్ వ్యూ అపార్ట్‌మెంట్' నందు 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 403కి చెందిన నివాస ఫ్లాట్ అది కనకదుర్గా నగర్, రోడ్డు నెం. 2, రామచంద్ర నగర్ వద్ద ఉన్నది. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.
పై తెలిపిన సరిహద్దుల మధ్య 1152.20 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కామన్ ఏరియాతో కలిపి (245.00 చ॥అ॥లు) మరియు సెల్లార్ నందు పార్కింగ్ ఏరియా 142.00 చ॥అ॥లు విస్తీర్ణంతో ఫ్లాట్ కి చెందిన అన్ని సౌలభ్య హక్కులు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా రెసిడెన్షియల్ ఫ్లాట్.

తేది : 04-03-2025 అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చెమ్మనూర్ క్రెడిట్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 3వ అంతస్తు, అవెన్యూ టవర్, తూర్పు ఫోర్ట్, త్రిసూర్, కేరళ-680005, సిఐఎన్: U 65923KL 2008PLC023560

వేలం నోటీసు
ఖాతాదారులకు రిజిస్టర్ పోస్ట్ ద్వారా వ్యక్తిగతంగా తెలియజేసినప్పటికీ వారు తీసుకున్న బంగారు రుణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా మా వివిధ శాఖలలో 31.12.2024 తేది నాటికి గడువు మించి బకాయి ఉన్న దిగువ పేర్కొన్న గోల్డ్ లోన్ ఖాతా క్రింద తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను క్రింద చూపిన విధంగా తాలూకా స్థాయి వేలం కేంద్రాలలో బహిరంగా వేలం నిర్వహించబడుతుంది. ఆసక్తి గల బిడ్డర్లు వేలం తేదికి కనీసం ఒక రోజు ముందుగా కంపెనీ బ్యాంక్ ఖాతాలో రూ.5,00,000/- ఇఎమ్‌డి ని చెల్లించాలి మరియు వారి పాన్ కార్డు ఆమోదయోగ్యమైన ఫోటో ఐడిని సమర్పించాలి. వేలంలో పాల్గొనే బిడ్డర్లు అర్హత/సంఖ్య నిబంధనలు మరియు షరతులను ఇఎమ్‌డి బిడ్డను కంఫర్మ్ చేయటం మొదలైన వాటికి సంబంధించిన అంతిమనిర్ణయం కంపెనీకి ఉంటుంది. వేలంలో తగినంత సంఖ్యలో బిడ్డర్లు పాల్గొననప్పుడు లేదా నిర్ణయించబడిన కనీస మొత్తం (బిఎస్ఇ) పొందడం లో విఫలమైన లేదా ఏ ఇతర చెల్లుబాటు అయ్యే కారణాలు గుర్తించినప్పుడు కంపెనీకి వేలం వేదికను మరియు తేదిని మార్చటానికి కంపెనీ కి పూర్తి హక్కు ఉంటుంది.

వివరాల కోసం సంప్రదించండి : 8606344949 లేదా 8111865577

వేదిక : రేపల్లె శాఖ, తేది : 14.03.2025, సమయం : ఉ.9.30 గం.- రేపల్లె: 515,19,618, వేదిక : గుడివాడ శాఖ, తేది : 14-03-2025, సమయం: మ.12గం.-గుడివాడ: 93,106,16,23,26,27,57,58,వేదిక : మచిలీపట్నం శాఖ, తేది : 14.03.2025, సమయం : మ.3 గం.- మచిలీపట్నం : 360,74,96,99,432,47,48,49,వేదిక : బ్రాడీపేట శాఖ, తేది : 17.03.2025, సమయం : ఉ.9.30 గం.- బ్రాడీపేట : 171,81,90,205, 10,13,14, 17, 19,21,38,40,58,59,62,64,66,77,79,91,311, చుట్టుగుంట : 458,79,504,13,39,95,602,03,05,24,90,91, పట్నం బజారు : 394,95,407, 23, 24,25,28,40,42,45,47,48,50,53,54,56,59,60,62,63,67,69,500,08,12,13,14,25,34,35, వేదిక : మంగళగిరి శాఖ, తేది : 17.03.2025, సమయం : మ.12 గం.- మంగళగిరి : 535,72,78,83,92,604,22,26,40,49,61, 64,65,66,72,78,89, 701,03,13,27,30, 38,39,40,42,43, 50, 51, 53,56,68,75,81,82,84,91,93,94,95,97,801,08,09,10,11,13,17,18,68,78, వేదిక : తెనాలి శాఖ, తేది : 17.03.2025, సమయం : మ.3 గం. - తెనాలి: 406,44,45,54,89,92,93,94,99,501,02,06,11,19,27,37,39,51,64,67.

తాలూకా స్థాయి వేలం కేంద్రాలలో బహిరంగ వేలం విజయవంతంగా పూర్తి కానట్లయితే తిరిగి పున: వేలం దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం జిల్లా స్థాయి వేలం కేంద్రాలలో ఆభరణాలు తిరిగి వేలం వేయబడతాయి.
పున:- వేలం కేంద్రాలు :
బాపట్ల- వేదిక : రేపల్లె శాఖ, తేది : 15.03.2025, సమయం : ఉ.10 గం.
కృష్ణ- వేదిక : మచిలీపట్నం శాఖ, తేది : 15.03.2025, సమయం : మ.2 గం.
గుంటూరు- వేదిక : బ్రాడీపేట శాఖ, తేది : 18.03.2025, సమయం : మ.2 గం.

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: "చోళా క్రెస్ట్", సి 54 & సి55, సూపర్ బి-4, తిరువికా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ చిరునామా: జి2.నెం.1-8-384/385, గౌర గ్రౌండ్, 3వ అంతస్తు, ఎస్.పి.రోడ్, రసూల్‌పుర, సికింద్రాబాద్-500003.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు దిగువ పేర్కొన్న రుణగ్రహీత/తాకట్టుదారునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై ప్రొసీడింగ్స్‌ను కంపెనీ ప్రారంభించింది మరియు రుణగ్రహీత/ల కొరకు రిజిష్టర్డు పోస్టు అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు పంపబడిన నోటీసు చేరకుండానే వెనుదిరిగింది. కావున, మిమ్మల్ని కోరడమేమనగా ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు వడ్డీతో సదరు ఖాతాపై పేర్కొన్న బాకీపడిన రుణం మొత్తాలను చెల్లించుటకు నోటీసు స్వీకరించగలరు, విఫలం చెందిన విషయంలో, వడ్డీ మరియు ఖర్చులతో దీని బకాయిలను రాబట్టుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఎన్‌ఫోర్సింగ్ ద్వారా చట్టంలోని సెక్షన్ 13లోని సాప-సెక్షన్(4) క్రింద దీని హక్కును వినియోగించుట ద్వారా మీ పైన కంపెనీ చర్యలను ప్రారంభించును. కంపెనీకి అందుబాటులోనున్న ఏదేని ఇతర రెమెడీకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అనవసరం.

1	రుణ ఖాతా నెం. & రుణగ్రహీతల పేరు & చిరునామా	రుణం మొత్తాలు	బాకీపడిన మొత్తం
	రుణ ఖాతా నెంబరు: X0HEHYD00003275266 డిమాండ్ నోటీసు తేదీ: 13.02.2025: **1) పద్మజా రాణి పారా,** (డాక్టర్ పి. వి. లక్ష్మయ్య) (దరఖాస్తుదారు). **డాక్టర్ పి.వి.లక్ష్మయ్య,** (తండ్రి పెద్ద రామయ్య పారా) (సహ-దరఖాస్తుదారు), ఇరువురి నివాసం: ఇ.నెం.1-1 -785/2/ఏబి ఫ్లాట్ నెం.103, వైష్ణవి ఎస్టేట్, గాంధీనగర్, హైదరాబాద్, తెలంగాణ-500020. **ఇక్కడ కూడా:** ఫ్లాట్ నెం.304, నెం.1-10-233/ఏ/304, నిస్చింత్ టవర్ అపార్ట్‌మెంట్స్, అశోక్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500020. **ఇక్కడ కూడా:** ఫ్లాట్ నెం.406, నెం.1-10-233/ఏబి/406, నిస్చింత్ టవర్ అపార్ట్‌మెంట్స్, అశోక్ నగర్, హైదరాబాద్, తెలంగాణ 500020. **ఇక్కడ కూడా:** డి.నెం.640, శ్రీ భ్రమర జెనిత్, తిమ్మాయపాలెం, వినుకొండ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522647. **2) వోట్ల విజయ లక్ష్మి,** (తండ్రి లాం లక్ష్మయ్య (సహ-దరఖాస్తుదారు), ఇంటి నెం.1- 1-785/2/ఏబి, ఫ్లాట్ నెం.103, వైష్ణవి ఎస్టేట్, గాంధీనగర్, హైదరాబాద్, తెలంగాణ-500020. **4) డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్** (సహ-దరఖాస్తుదారు), దీని ప్రతినిధి పద్మజా రాణి పారా, భర్త డాక్టర్ పి. వి.లక్ష్మయ్య, 1-10-233/బి, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ రోడ్, అశోక్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500020. **ఇక్కడ కూడా:** ఫ్లాట్ నెం.304, నెం.1-10-233/ఎ/304, నిస్చింత్ టవర్ అపార్ట్‌మెంట్స్, అశోక్ నగర్, హైదరాబాద్, తెలంగాణ 500020. **ఇక్కడ కూడా:** ఫ్లాట్ నెం.406, నెం.1-10-233/ఎ/406, నిస్చింత్ టవర్ అపార్ట్‌మెంట్స్, అశోక్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500020.	**Rs. 80,00,000/-**	13.02.2025 నాటికి **రూ.61,63,707/-** దానిపై తదుపరి వడ్డీతోకలిపి.

ఆస్తికి సంబంధించిన షెడ్యూల్: ఆస్తి నెం.1: నివాస ఫ్లాట్ నెం.406, ప్రత్యేక మున్సిపల్ నెం.1-10-233/ఎ/406, (పిటిఐఎన్ నెం.115010566) నాల్గవ అంతస్తులోని విస్తీర్ణం 550 చ.అ.లలో 25.70 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోకలిపి నిస్చింత్ టవర్ అపార్ట్‌మెంట్స్, ఎంసిహెచ్ నెం.1-10-233/ఎ, అశోక్ నగర్, హైదరాబాద్, టి.ఎస్.లో కలదు మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు: ఉత్తరం ద్వారా: ఓపెన్ టు స్కై, దక్షిణం ద్వారా: ఫ్లాట్ నెం.405, తూర్పు ద్వారా: ఓపెన్ టు స్కై, పడమర ద్వారా: కారిడార్ & డక్ట్.
ఆస్తి నెం. 2: నివాస ఫ్లాట్ నెం.304, ప్రత్యేక మున్సిపల్ నెం.1-10-233/ఎ/304, (పిటిఐఎన్ నెం.1150105665) మూడవ అంతస్తు 1110 చ.గ.ల విస్తీర్ణంలో, 17.95 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోకలిపి నిస్చింత్ టవర్ అపార్ట్‌మెంట్స్, ఎంసిహెచ్ నెం. 1-10-233/ఎ, అశోక్ నగర్, హైదరాబాద్ లో కలదు మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్‌టు స్కై, దక్షిణం: కారిడార్, తూర్పు: ఫ్లాట్ నెం.306, పడమర: ఫ్లాట్ నెం.302.

తేది: 05-03-2025 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

రైతు నేతలను విడిచిపెట్టండి

- పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వ చర్యలకు ఎఐకెఎస్ ఖండన

న్యూఢిల్లీ : పంజాబ్‌లో అరెస్టు చేసిన రైతు నాయకులందర్నీ తక్షణమే విడుదల చేయాలని, భావ ప్రకటనా స్వేచ్ఛపై ఆంక్షలను తొలగించాలని ఎఐకెఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 5న చండీగఢ్‌లో నిరసన ప్రదర్శనకు పంజాబ్ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ప్రణాళిక సిద్ధం చేసింది. ఆప్ నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్‌కెఎం నాయకులను వారి ఇళ్ల వద్దే బలవంతంగా అరెస్టు చేసింది. ఈ అరెస్టులను రైతుల ప్రజాస్వామ్య హక్కులపై క్రూరమైన దాడిగా ఎఐకెఎస్ విమర్శించింది. ఈ నెల 2న రైతు సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ నిర్వహించిన సమావేశం విఫలమైన దగ్గర నుంచి రైతులను అణిచివేసే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయని ఎఐకెఎస్ విమర్శించింది. 2021 చారిత్రాత్మక రైతు ఉద్యమం సందర్భంగా మోడీ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసినా, ఇప్పటికీ నెరవేర్చలేదని, విద్యుత్ ప్రైవేటీకరణను మరింత ప్రోత్సహిస్తున్నారని విమర్శించింది. ఈ నేపథ్యంలోనే ఎస్‌కెఎం తన ఉద్యమాన్ని తిరిగి ప్రారంభించడానికి సిద్ధమవుతోందని తెలిపింది. భగవంత్ మాన్ ప్రభుత్వం మోడీ సర్కార్‌ను అనుసరించడం ద్వారా ప్రజాస్వామ్య, రైతు, ప్రజా వ్యతిరేక వైఖరిని అవలంభించిందని విమర్శించింది. ఎస్‌కెఎంతో పాటు ఇతర సంస్థలపై అణచివేత చర్యలను ప్రతిఘటిస్తామని తెలిపింది. ఈ నెల 5న నిరసనలో పంజాబ్‌లోని రైతులందరూ భారీ సంఖ్యలో పాల్గొనాలని ఎఐకెఎస్ విజ్ఞప్తి చేసింది.

తేలికపాటి యుద్ధ విమానాల ఉత్పత్తిలో ప్రైవేటు రంగం పాత్ర

- రక్షణ ప్యానెల్ సిఫార్సు

న్యూఢిల్లీ : తేలికపాటి యుద్ధ విమానాలు (ఎల్‌సిఎ) ఎంకె-1ఎ ఉత్పత్తిని వేగిరపరిచేందుకు దశలవారీగా చర్యలు తీసుకోవాలని రక్షణ సాధికారతా కమిటీ సిఫార్సు చేసింది. ఐఎఎఫ్ స్క్వాడ్రన్ బలాన్ని, కార్యాచరణ సంసిద్ధతను మరింత పెంచడంలో ప్రైవేటు రంగం పాత్ర వుండాలని కమిటీ నొక్కి చెప్పింది. భారత యుద్ధ విమానాల కార్యక్రమంలో ప్రైవేటు రంగం భాగస్వామ్యానికి మార్గాన్ని సుగమం చేసింది. ఎల్‌సిఎ కార్యక్రమంలోని జాప్యాలను పరిష్కరించేందుకు ఐదుగురు సభ్యులతో ఏర్పడిన ఈ కమిటీ తన నివేదికను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు అందజేసింది. కమిటీ చేసిన సిఫార్సుల అమలును దశలవారీగా చేపట్టాలని మంత్రి కోరినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఎల్‌సిఎ డెలివరీల్లో అసాధారణ జాప్యాల పట్ల ఐఎఎఫ్ చీఫ్ అమర్ ప్రీత్‌సింగ్ ఆందోళన వ్యక్తం చేయడంతో గత నెలలో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. తక్షణమే కార్యాచరణకు దిగగల స్క్వాడ్రన్‌ల సంఖ్య తగ్గిపోతున్న నేపథ్యంలో వాటి సంఖ్యను పెంచాల్సిన అవసరాన్ని ఐఎఎఫ్ నొక్కి చెప్పింది.

జెఎంఐ విద్యార్థుల సస్పెన్షన్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే

న్యూఢిల్లీ : ముందస్తు అనుమతి లేకుండా నిరసన చేసిన జామియా మిలియా ఇస్లామియా (జెఎంఐ) విద్యార్థులపై విధించిన సస్పెన్షన్‌పై ఢిల్లీ హైకోర్టు మంగళవారం స్టే విధించింది. సిఎఎ వ్యతిరేక నిరసనల ఐదో వార్షికోత్సవం సందర్భంగా గతేడాది డిసెంబరు 14న యూనివర్శిటీ క్యాంపస్‌లో కొంతమంది విద్యార్థులు సమావేశాలు, నిరసనలు నిర్వహించారు. దీంతో 17 మంది విద్యార్థులపై యూనివర్శిటీ సస్పెన్షన్ వేటు వేసింది. ఈ సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. దీనిని విచారించిన కోర్టు సస్పెన్షన్‌పై స్టే విధించింది. సమస్యను పరిష్కరించడానికి వైస్ ఛాన్సలర్ పర్యవేక్షణలో ప్యానెల్ ఏర్పాటు చేయాలని, నివేదికను సమర్పించాలని ఆదేశించింది.

వంతరాలో పక్షులు, జంతువులతో ప్రధాని

జామ్‌నగర్ : సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ప్రధాని మోడీ బిజీగా గడుపుతున్నారు. జామ్‌నగర్‌లో 'వంతర' ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ ఒరంగుటాన్‌లతో సమయం గడుపుతున్నారు. పక్షులు, జంతువులతో సేద దీరుతున్నారు. ప్రజాసమస్యలు వదిలి ఈ వనవాసమేంటని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి.

ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో మంగళవారం సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలను అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీ రంగనాథ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు విశ్వక్సేనుని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మురళీధరన్ తదితరులు పాల్గొన్నారు.

ఐదు లక్షల స్మార్ట్ ఏసిల విక్రయ లక్ష్యం

- శ్రీసిటీ ప్లాంట్‌ను విస్తరిస్తాం
- రూ.200 కోట్ల పెట్టుబడులు
- బ్లూస్టార్ ఎండి త్యాగరాజన్ వెల్లడి

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

ప్రముఖ ఎయిర్ కండిషనింగ్ ఉత్పత్తుల కంపెనీ బ్లూస్టార్ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో 5 లక్షల యూనిట్ల స్మార్ట్ ఏసిలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంతక్రితం ఏడాది 70,000 యూనిట్ల అమ్మకాలు చేసినట్లు బ్లూస్టార్ మేనేజింగ్ డైరెక్టర్ బి త్యాగరాజన్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన నూతన శ్రేణి ఏసిలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తమ కంపెనీ 0.8 టిఆర్ నుంచి 4 టిఆర్ సామర్థ్యం కలిగిన 150 ఏసిలను కొత్తగా అందుబాటులోకి తెచ్చిందన్నారు. వీటి ధరలు రూ.28,990 నుంచి ప్రారంభం అవుతాయన్నారు. ఇందులో 40 మోడళ్ల స్మార్ట్‌వైఫై ఏసిలని వెల్లడించారు.

గది ఏసిల్లో తమకు 13.75 శాతం మార్కెట్ వాటా ఉందన్నారు. వచ్చే ఏడాది దీన్ని 14.5 శాతానికి చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రూ.100 కోట్లతో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీ ప్లాంట్‌ను విస్తరించనున్నామన్నారు. 2025-26లో మొత్తంగా రూ.200 కోట్ల మూలధన వ్యయం చేయనున్నామన్నారు. ప్రస్తుతం తమ అన్ని ప్లాంట్ల ఉత్పత్తి సామర్థ్యం 14 లక్షల యూనిట్లుగా ఉందని.. క్రమంగా దీన్ని 18 లక్షల యూనిట్లకు చేర్చాలని నిర్దేశించుకున్నామన్నారు. శ్రీసిటీ ఉత్పత్తి సామర్థ్యం 6.5 లక్షల యూనిట్లుగా ఉందని.. వచ్చే ఏడాదిలో 8.25 లక్షల యూనిట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

బ్లూస్టార్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) గిరిష్ హింగోరని మాట్లాడుతూ.. స్మార్ట్ ఏసిల్లో వాయిస్ కమాండింగ్, ఎఐ ఫీచర్లు కలిగిన ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 15 లక్షల యూనిట్ల అమ్మకాలను అంచనా వేస్తున్నామన్నారు. 2023-24లో 10 లక్షల యూనిట్ల విక్రయాలు చేశామన్నారు. స్మార్ట్ ఏసి విక్రయాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరిస్తోన్నామన్నారు.

సెర్బియా పార్లమెంట్‌లో గందరగోళం

- పొగబాంబులు విసరడంతో ముగ్గురు ఎంపిలకు గాయాలు

బెల్గ్రేడ్ : సభలో పొగ బాంబులు విసరడంతో మంగళవారం సెర్బియా పార్లమెంట్‌లో గందరగోళం నెలకొంది. ఈ సందర్భంగా ముగ్గురు పార్లమెంట్ సభ్యులు గాయపడగా, వారిలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. విశ్వ విద్యాలయ విద్యకు నిధుల పెంపునకు ఉద్దేశించిన చట్టంపై ఓటింగ్ జరగాల్సి వుంది. ఈ సమావేశమే చట్ట విరుద్ధమైనదని వాదిస్తూ ప్రతిపక్ష పార్టీలు, ముందుగా ప్రధాని మిలోస్ వుసెవిక్ ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. సమావేశం ప్రారంభమైన గంట తర్వాత పార్లమెంట్‌లో గందరగోళం నెలకొంది. సెర్బియా ఎదుగుతోంది, పాలన క్షీణిస్తోంది అని రాసి వున్న బ్యానర్‌ను చేబూని, ఈలలు ఊదుతూ ప్రతిపక్ష సభ్యులు సభలో నినాదాలు చేశారు. దీంతో ఎంపీల మధ్య తొలుత ఘర్షణ మొదలైంది. ఆ వెంటనే పొగ బాంబులు విసురుకున్నారని బయటకు వచ్చిన వీడియోలను బట్టి తెలుస్తోంది. గుడ్లు, నీళ్ళ సీసాలను కూడా ఒకరిపై ఒకరు విసురుకున్నారు. ఈ అల్లర్లలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారని అధికారులు తెలిపారు. ప్రతిపక్షం తీవ్రవాదుల్లా వ్యవహరిస్తోందని పార్లమెంట్ స్పీకర్ అనా బ్రనబిక్ విమర్శించారు. ఈ సంఘటనతో దేశంలో రాజకీయ సంక్షోభం ఎంతలా నెలకొందో స్పష్టమవుతోంది. నెలల తరబడి కొనసాగుతున్న అవినీతి వ్యతిరేక నిరసనలతో ప్రభుత్వం అట్టుడికిపోతోంది. ఆందోళనలు ఉధృతం కావడంతో ప్రధాని వుసెవిక్ తన పదవికి జనవరిలో రాజీనామా చేశారు. పార్లమెంట్ ఇంకా దాన్ని ఆమోదించాల్సి వుంది.

ఉత్సాహంగా నారీ ఫెస్ట్

ప్రజాశక్తి - రాజానగరం (తూర్పుగోదావరి జిల్లా)

నన్నయ యూనివర్శిటీ కన్వెన్షన్ సెంటర్‌లో నారీ ఫెస్ట్ మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా విసి ఎస్.ప్రసన్నశ్రీ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడారు. మనిషికి ఎన్ని డిగ్రీలు ఉన్నా ప్రేమ, అనురాగం, ఆప్యాయత, ఆదరణ, మానవ విలువలు లేకపోతే అన్ని వృథాయే అన్నారు. గతంలో మహిళలు ఎన్నో వివక్షతను ఎదుర్కొనే వారన్నారు. నేటి సమాజంలో కొంత మార్పు వచ్చిందన్నారు. భవిష్యత్‌లో వివక్షత లేని సమాజం వైపు అడుగులు వేయాలన్నారు. ఆకాశంలో సగం, అవకాశంలో సగం మాత్రమే కాదు ఆధరించడంలో సగం కావాలన్నారు. ఆధరణే ఆధారం, మహిళలు ఆదరణను కోరుకుంటారని, అటువంటి ఆదరణ తల్లిదండ్రుల నుంచి, జీవిత భాగస్వామి నుంచి, పిల్లల నుంచి, గురువుల నుంచి, స్నేహితులు, సన్నిహితుల నుంచి లభిస్తుందన్నారు. మానవ విలువలు పెంపొందించుకోవాలన్నారు. విశ్వవిద్యాలయం మామ్మ మనవరాలు ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నామని, మామ్మ తరం నుండి మనవరాలు తరం వరకు బంధంతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. మామ్మ మనవరాలు చెయ్యి పట్టుకొని నడుస్తుంటే మామ్మ స్ఫూర్తిని మార్గదర్శకంగా తీసుకున్న మనవరాలు కనిపిస్తుందన్నారు. పెద్దలను గౌరవించాలని, అనాథ ఆశ్రమాలు లేని సమాజం వైపు పయనించాలని సూచించారు. ఈ మూడు రోజుల పోటీల్లో అందరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనతంరం వివిధ కేటగిరీలకు చెందిన మహిళలను, శిశువులను వేదికపైకి పిలిచి బుడగలు వదిలి పోటీలు ప్రారంభించారు. గ్రూప్ సింగింగ్, గ్రూప్ డ్యాన్స్, ఫ్యాషన్ షో, స్కిట్స్, మామ్మ మనవరాలు ఫ్యాషన్ షో, హెల్దీ బేబీ పోటీలు నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలలు, స్థానిక మహిళలు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. అలాగే స్థానిక పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.ఉమామహేశ్వరిదేవి, ప్రెసిడింగ్ ఆఫీసర్ డాక్టర్ వి.పెర్సిస్, ఛీఫ్ పెట్రన్ డాక్టర్ ఎస్.సజనారాజ్, సెక్రటరీ డాక్టర్ కె.దీప్తి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ డి.లత, ట్రెజరర్ డాక్టర్ బి.విజయకుమారి, స్పెషల్ అడ్వయిజరీ కమిటీ మెంబర్స్ డి.జ్యోతిర్మయి, డాక్టర్ పి.విజయనిర్మల, డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ కె.నూకరత్నం, డాక్టర్ పద్మావతి, డాక్టర్ కె.రమణేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రేపు అనుబంధ కళాశాలల సిబ్బందికి పోటీలు..

5వ తేదీన ఆదికవి నన్నయ యూనివర్సిటీ మరియు అనుబంధ కళాశాలల మహిళా సిబ్బందికి వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు నారీ ఫెస్ట్ నిర్వాహకులు తెలిపారు. సృజనాత్మక చేతిపనులు, చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారీ, పూల అలంకరణ వంటి పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు రూ.100 చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

భానుడి భగభగ

- క్రమంగా పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు
- రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

వేసవి పూర్తిగా రాకముందే జిల్లాలో ఎండల తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. గడిచిన రెండు వారాలుగా రోజురోజుకు భానుడు భగ భగమంటున్నాడు. ఫిబ్రవరి రెండో వారం నుంచే ఎండల తీవ్రత ప్రారంభమైంది. మార్చినాటికి ఇవి మరింత ముదిరాయి. ఇక ఎలా ఉండబోతోందనే జనం బెంబేలెత్తుతున్నారు. మరో పక్క రాత్రి వేళలో పొద్దుపోయిన తర్వాత చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఈ విచిత్ర వాతావరణంలో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వృద్ధులు, చిన్నారులు వివిధ రోగాల బారిన పడుతున్నారు. ఈ ఏడాది ఎండలు ఎక్కువ ఉంటాయనే వాతావరణ హెచ్చ రికలతో మరింత ఆందోళన పెరిగింది.

36 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

తూర్పుగోదావరి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 36 డిగ్రీలు దాటి నమోదవుతున్నాయి. మొదటి వారంలోనే పలుప్రాంతాల్లో 38 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో పక్క ఉక్కపోత ప్రజలను కుదురుగా ఉండనీయట్లేదు. జిల్లాలో ఎండల తీవ్రత పెరగడంతో ఏసిలు, కూలర్ల వినియోగం పెరిగింది. చాలా మంది తమ ఇళ్లలో ఉన్న ఏసిలకు సర్వీసింగ్ చేయిస్తున్నారు. వీటితో పాటు కూలర్లు కూడా రిపేరు చేయించుకుంటున్నారు. అలాగే ఎత్తయిన భవనాల్లో ఉండేవాళ్లు కూల్ పేయింట్లను వేసుకునేందుకు సిద్ధం అవుతున్నారు. గ్రామాల్లో కూడా జనం ఇళ్లపైన ఆరుబయట పడుకోవటం ఆరంభించారు. మార్చి చివర నాటికి 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. గత ఏడాది ఇదే సమయానికి ఇంత ఎండలేదని ఈ సారి భానుడు భగ భగమంటున్నాడని ప్రజలు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులు ఉక్కిరి బిక్కిరి

ఈ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మార్చి 1వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. దీంతో మధ్యాహ్నం విద్యార్థులు తిరుగు ప్రయాణంలో అవస్థలు పడుతున్నారు.

అలాగే ఈ నెల 17 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. బాగా ఎండల తీవ్రత పెరుగుతున్న సమయంలో పరీక్షలు ప్రారంభం కావటంతో పిల్లలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పరీక్షలు ఉదయమే ప్రారంభం అవుతాయి కనుక ఎండ తీవ్రత కొద్దిగా తక్కువ ఉన్నా పరీక్ష ముగిసే సమయానికి మాత్రం ఎండలు అదరగొట్టే అవకాశం ఉంటుంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పరీక్షలకు సిద్ధమవ్వాలని వైద్యులు సూచిస్తున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

బయటకు వెళ్లేటపుడు తప్పకుండా గొడుగు లేదా టోపీ వాడాలి. తెలుపు రంగు, పలుచటి దుస్తులు, లూజుగా కాటన్ దుస్తులను ధరించాలి. దయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో ఆరుబయట తిరుగకూడదు. వీలైనన్ని సార్లు నీరు తీసుకోవాలి. ఎండలో తిరిగే సమయంలో కొబ్బరి నీరు, మజ్జిగ, నీటిలో నిమ్మరసం, కాస్తంత ఉప్పు కలిపిన ద్రావణాన్ని తీసుకోవాలి. ఎండలో బయటకు వెళ్లినపుడు తల తిరగడం వికారంగా ఉండటం జరిగితే తక్షణమే వైద్యులను సంప్రదించాలి.

గంజాయికి అడ్డాగా రాష్ట్రం

- టిడిపి కూటమి ప్రభుత్వంపై రోజా ఫైర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు సబ్ జైల్లోని వైసిపి నాయకులను మంగళవారం మాజీ మంత్రి ఆర్కే రోజా పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైసిపి నేతలపై తప్పుడు కేసులతో అరాచకం సృష్టిస్తుందన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పడ్డాయని, రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా మార్చారని వాపోయారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసం ఉన్న గుంటూరులో డ్రగ్స్ విచ్చలవిడిగా దొరుకుతున్నాయని, పుత్తూరులో తెలుగు యువత నాయకులు డ్రగ్స్ విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారని, నగిరి నియోజకవర్గంలో విద్యార్థులు గంజాయి తాగి ప్రధానోపాధ్యాన్ని కాలర్ పట్టుకున్న సంఘటన చోటు చేసుకుందని, కుప్పంలో ఏకంగా గంజాయి సాగు చేస్తున్నారాని ఆరోపించారు. రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ రాజ్యాంగానికి విరుద్ధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. పోసాని కృష్ణమురళిపై నిబంధనలకు విరుద్ధంగా కేసులు పెడుతున్నారని, పోసాని ఆరోగ్యం సరిలేకపోయిన టార్చర్ పెడుతున్నారని ఆరోపించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు తిలోదకాలు ఇచ్చి కూటమి నేతలు చెప్పినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలల్లోనే అట్టర్ ఫెయిల్యూర్ అయిందని, అందుకు నిదర్శనం ఉత్తరాంధ్రలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఓటమి అని అన్నారు. రాబోయే జమిలి ఎన్నిక లైన, సాధారణ ఎన్నికలైన వైఎస్‌ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు.

భారీగా కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - ఆదోని (కర్నూలు)

కర్ణాటక మద్యాన్ని భారీగా చేసుకున్నట్లు, కర్ణాటక మద్యం రవాణా చేసినా, విక్రయించినా పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని ప్రొహిబిషన్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు హెచ్చరించారు. స్వాధీనం చేసుకున్న మద్యాన్ని, వాహనాన్ని మంగళవారం ఆదోని ఎక్సైజ్ పోలీసు స్టేషన్ ఆవరణలో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆలూరు నుంచి ఆదోనికి బొలెరో వాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తుండగా పట్టణ శివారులోని మహాయోగి లక్ష్మమ్మ ఆర్చి వద్ద కాపు కాచి పట్టుకున్నామని తెలిపారు. సుమారు 80 బాక్సుల కర్ణాటక టెట్రా మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. దాని విలువ సుమారు రూ.3.5 లక్షలు ఉంటుందన్నారు. ఆదోనికి చెందిన అజయ్ కుమార్, షేక్ సాహిద్‌ను అరెస్టు చేయగా ప్రధాన నిందితుడు వాల్మీకి నగర్‌కు చెందిన నాగిరెడ్డి పరారైనట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేశామని చెప్పారు. కర్ణాటక, తెలంగాణ సరిహద్దుల్లో ఏడు చెక్ పోస్టులు ఉన్నాయని, సిసి కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమ మద్యంపై ప్రత్యేకంగా నిఘా ఉంచామని తెలిపారు. అక్రమ మద్యం కట్టడి వల్ల రాష్ట్రంలో మద్యం విక్రయం పెరిగిందన్నారు. నాటుసారా తయారీ కేంద్రాలపై ఉక్కుపాదం మోపి నవోదయ-2.0 కింద స్థావరాలను ధ్వంసం చేస్తున్నామని తెలిపారు. మద్యం తరలింపు కేసులో ప్రధాన నిందితుడు నాగిరెడ్డి కోసం గాలింపు చేస్తామని, త్వరలోనే అరెస్టు చేస్తామని వివరించారు.

ప్రధాన నిందితుడు ఎమ్మెల్యే అనుచరుడు

ఆదోనిలో కర్ణాటక మద్యం ఆదాయ వనరుగా మారింది. గత ప్రభుత్వంలో మద్యంతో సంపాదించిన వ్యక్తులు బిజెపిలో చేరి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కర్ణాటక మద్యం తరలింపు కేసులో పరారీలో ఉన్న నిందితుడు వాల్మీకి నగర్‌కు చెందిన నాగిరెడ్డి బిజెపి నాయకుడని పలువురు చెబుతున్నారు. ఎమ్మెల్యే అనుచరుడు అంటూ కర్ణాటక నుంచి మద్యం దిగుమతి చేసి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. ఎప్పుడూ తాము నిజాయితీ పరులమంటూ చెప్పుకునే బిజెపి నాయకులు మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నాగిరెడ్డి పట్ల వారి వైఖరి ఏమిటన్నది ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కేసు నుంచి నాగిరెడ్డిని తప్పించాలని పలువురు బిజెపి నాయకులు ఆదోని పోలీసు స్టేషన్‌కు వెళ్లి మంతనాలు జరిపినట్లు కూడా చెబుతున్నారు.

ఆందోళన చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

జీతాలు పెంచాలి

- బెంగళూరులో మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్

బెంగళూరు: తమ జీతాలు పెంచాలని మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేశారు. బెంగళూరులో అఖిల కర్ణాటక అక్షర దాసోహ ఎంప్లాయీస్ అసోసియేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. భారీ సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరైన సభ్యులు నినాదాలు చేశారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించేలా సిద్ధరామయ్య సర్కార్ చర్యలు తీసుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు.

కెన్‌స్టార్ నుంచి బిఎల్‌డిసి మ్యాక్స్ కూలర్లు

హైదరాబాద్: ప్రముఖ ఎయిర్ కూలర్ కంపెనీ కెన్‌స్టార్ కొత్తగా బిఎల్‌డిసి మ్యాక్స్ కూలర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఈ అత్యాధునిక కూలర్ భారతీయ గృహాలకు అత్యుత్తమ సామర్థ్యం, ఎక్కువ జీవితకాలం, మెరుగైన విశ్వసనీయతను అందిస్తుందని ఆ కంపెనీ తెలిపింది. దీనికి ప్రముఖ నటీ రమ్య కృష్ణన్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారని కెన్‌స్టార్ సిఇఒ సునీల్ జైన్ పేర్కొన్నారు. అత్యుత్తమ 5 సంవత్సరాల మోటార్ వారంటీ, 3 సంవత్సరాల పంప్ వారంటీతో అత్యంత మన్నిక, సుస్థిరమైన పని తీరును కలిగి ఉన్నాయన్నారు.

రూ.89వేలకు బంగారం ధర

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనిశ్చితి నిర్ణయాలు బంగారం ధరలకు ఆజ్యం పోస్తోన్నాయి. మంగళవారం ఒక్కరోజే 99.9 శాతం స్వచ్ఛత గల 10 గ్రాముల బంగారం ధర రూ.1,100 పెరిగి రూ.89వేల మార్క్‌కు చేరుకుందని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ తెలిపింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం ధర రూ.1,100 ఎగిసి రూ.88,600 వద్ద ముగిసింది. కిలో వెండిపై రూ.1,500 పెరిగి రూ.98,000లకు చేరింది.

పార్టీ ఫిరాయింపులపై స్పీకర్, రాష్ట్ర ప్రభుత్వం, ఇసిలకు సుప్రీం నోటీసులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో అసెంబ్లీ స్పీకర్ కార్యాలయానికి, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు, ప్రతివాదులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22 లోపు నోటీసులపై సమాధానం ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. తదుపరి విచారణను ఈ నెల 25కు వాయిదా వేసింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ ఏడాది జనవరి 15న ప్రతిపక్ష బిఆర్‌ఎస్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్లపై మంగళవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిస్‌ల నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది అర్యమ సుందరం, నాయుడు, మోహిత్ రావు, స్పీకర్ కార్యాలయం తరపు సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మనుసింఘ్వి, ముకుల్ రోహిత్గి వాదనలు వినిపించారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

- ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి - గుడిబండ

మండల పరిధిలోని జమ్మల బండ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆగ్రామ మహిళలకు ఆందోళనకు దిగారు. ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డుపైకి వచ్చి ప్రధాన రహదారిపై బైటాయించి ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు తాగునీటి సమస్యను పరిష్కరించకపోవడంతో విధిలేని పరిస్థితిలో ఆందోళనకు దిగామన్నారు. గ్రామంలోని యాదవ కాలనీకి తాగునీటి సౌకర్యం కోసం రెండు బోర్లు వేయగా ఒక బోరులో మోటార్ చెడిపోయిందన్నారు. మరొక బోరు, శ్రీరామ రెడ్డి తాగునీటి పథకం ద్వారా వచ్చే నీటిని వదిలేవారన్నారు. కాలనీవాసులు ఇష్టానుసారంగా అక్రమ కొళాయిలు అమర్చుకోవడంతో కాలనీకి తాగునీటి సరఫరా సరిగా లేక నెలరోజులుగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఆందోళన విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి పరిపూర్ణానందచారి జమ్మల బండ గ్రామానికి చేరుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. మూడు రోజుల్లోపు మీ కాలనీకి తాగునీటి సౌకర్యం కల్పిస్తామహామీ ఇచ్చారు.దీంతో మహిళలు గ్రామస్తులు ధర్నాను విరమించారు.

డబుల్ డెక్కర్ సరుకు రవాణా రైలు ప్రారంభం

ప్రజాశక్తి-పెనుకొండ

కియా ఇండియా పెనుకొండ రైల్వే స్టేషన్ నుంచి ఎస్‌యువిలను రవాణా చేయడానికి భారతదేశపు మొట్టమొదటి డబుల్ డెక్కర్ సరుకు రవాణా రైలును రైల్వే శాఖ మంగళవారం ప్రారంభించింది. ఈసందర్భంగా కియా ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ హర్దీప్ సింగ్ బ్రార్ మాట్లాడుతూ ఎస్‌యువిలకోసం భారతదేశం మొట్టమొదటి డబుల్ డెక్కర్ సరుకు రవాణా రైలును ప్రారంభించడంతో దేశ రవాణా మౌలిక సదుపాయాలను ఆధునీకరించడంలో ముందడుగు వేసిందన్నారు. ఈ సౌకర్యంతో కార్ల కోసం వేచి ఉండే సమయం తగ్గుతుందని వినియోగదారులకు వేగంగా ఎస్‌యువిలను అందించడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ అధునిక పర్యావరణ అనుకూలమైన లాజిస్టిక్స్ పరిష్కారం తమ వార్షిక వృద్ధి లక్ష్యాలను చేరుకోవటానికి పురోగతిని వేగవంతం చేయడానికి సహాయపడుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. కియా రైల్వే నెట్‌వర్క్ ద్వారా 60వేల ఎస్‌యువిలను దేశంలోని ఉత్తర, తూర్పు, పశ్చిమ ప్రాంతాలకు రవాణా చేస్తోందని ఆయన వివరించారు. డబుల్ డెక్కర్ రైలు 264 కార్ల రవాణా సామర్థ్యం ఉందన్నారు. ప్రామాణిక రైలు సామర్థ్యం కంటే రెండున్నర రెట్లు ఎక్కువ అన్నారు. భారతదేశంలో.విస్తరిస్తున్న ఆటోమోటివ్ పరిశ్రమ పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చబోతోందన్నారు. ఈ సంచలనాత్మక చొరవ ఆటో తయారీదారులు లాజిస్టిక్స్ ప్రొవైడర్ల కోసం కార్యకలాపాలను క్రమబద్ధీకరిస్తోందన్నారు.

అన్ని రాష్ట్ర రాజధానుల్లో శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించండి

- ముఖ్యమంత్రులకు టిటిడి ఛైర్మన్ లేఖ

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

దేశంలోని అన్ని రాష్ట్ర రాజధానుల్లో తిరుమల శ్రీవారి ఆలయ నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించాలని టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు ఆయా రాష్ట్ర ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ లేఖలు రాసినట్లు ఆయన మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాదని, సమాజ అభివృద్ధికి దోహదపడతాయని, దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రత్యేక పాత్ర పోషిస్తుందని, ఆధ్యాత్మిక వైపు అందరూ అడుగులు వేస్తున్నారని ఆయన ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు. ప్రతి రాష్ట్ర రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

అదానీపై అమెరికా నుండి ఎలాంటి అభ్యర్థన అందలేదు

- కేంద్రం వెల్లడి

న్యూఢిల్లీ : అదానీ ముడుపుల వ్యవహారంలో సాయం కోరుతూ అమెరికా నుండి ఎలాంటి అభ్యర్థన అందలేదని న్యాయ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. సమాచార హక్కు కింద హిందూ పత్రిక దాఖలు చేసిన దరఖాస్తుపై స్పందిస్తూ న్యాయ వ్యవహారాల విభాగం (డిఎల్ఎ), 'ఫిబ్రవరి 21 వరకు అలాంటి అభ్యర్థనేదీ కేంద్రానికి అందలేదు.' అని స్పష్టం చేసింది. ఫిబ్రవరి 19న హిందూ దినపత్రిక ఆర్‌టిఐ దరఖాస్తును దాఖలు చేయగా, సోమవారం డిఎల్ఎ ఈ సమాచారం పంపింది. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్‌లుగా గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీలకు పెద్ద ఎత్తున ముడుపులు వ్యవహారంలో పాత్ర వుందని అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (సెక్) ఆరోపించింది. ఇరువురు అదానీలకు సమన్లు జారీ చేయాలని తాము డిఎల్ఎను కోరామని సెక్ ఆ కేసును విచారిస్తున్న న్యాయమూర్తికి తెలియజేసింది. ఆ ప్రకారం చూసినట్లైతే సెక్ వారికి సమన్లు జారీ చేయడంలో డిఎల్ఎ సాయం కోరుతూ లేఖ రాసి వుంటుంది. న్యాయమూర్తికి సెక్ లేఖ రాసిన మూడు రోజుల తర్వాత ఫిబ్రవరి 21వరకు తమకెలాంటి అభ్యర్థన రాలేదని డిఎల్ఎ చెబుతోంది. దీనిపై వ్యాఖ్యానించడానికి సెక్ తిరస్కరించింది. అదానీ గ్రూపు ప్రతినిధి కూడా స్పందించలేదు.

అగస్టా వెస్ట్‌లాండ్ కేసులో మధ్య దళారి జేమ్స్‌కు బెయిల్

న్యూఢిల్లీ : రూ.3600 కోట్ల అగస్టా వెస్ట్‌లాండ్ మనీ లాండరింగ్ కేసులో మధ్య దళారి క్రిస్టియన్ మైఖేల్ జేమ్స్‌కు బెయిల్‌ను ఢిల్లీ హైకోర్టు మంగళవారం మంజూరు చేసింది. ఆరేళ్ల రెండు నెలల పాటు జైల్లో మగ్గినా విచారణ ప్రారంభం కాకపోవడాన్ని పరిగణనలోకి తీసుకుని ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తున్నట్లు జస్టిస్ స్వర్ణకాంత శర్మ తెలిపారు. ఈ కేసులో వందకు పైగా సాక్షులను విచారించాల్సి వుందని, దర్యాప్తు ఇంకా పూర్తి కావాల్సి వుందని తెలిపారు. 12 హెలికాప్టర్ల సరఫరాకు ఒప్పందం కుదర్చడంలో భారత అధికారులకు ముడుపులు అందజేయడంలో జేమ్స్ పాత్ర వుందని ఆయనపై కేసు నమోదైంది. బూటకపు కంపెనీల ద్వారా అక్రమ నిధులను పంపారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అభియోగాలు మోపింది. అగస్టా వెస్ట్ లాండ్ నుండి 4.2 కోట్ల యూరోలు ముడుపులుగా స్వీకరించారని, ఒప్పందం కుదిరేలా చూసేందుకు ముడుపులను ప్రోత్సహించి, అందజేశారని ఆయనపై ఆరోపణలు వున్నాయి.

ప్రముఖ గాయని కల్పన ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రముఖ సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. ఆమె నిద్రమాత్రలు మింగినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమెను ప్రయివేటు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నిజాంపేటలోని వర్టెక్స్ ప్రివిలేజ్ అపార్ట్‌మెంట్‌లో కల్పన ప్రస్తుతం నివసిస్తున్నారు. రెండ్రోజులుగా ఆమె ఇంటి తలుపులు తెరవకపోవడంతో అనుమానంతో అపార్ట్‌మెంట్ వాసులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు కల్పన ఉంటున్న ఇంటి తలుపులు పగులగొట్టి చూడగా ఆమె అపస్మారక స్థితిలో ఉన్నారు. దాంతో కల్పనను నిజాంపేటలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు ప్రాణపాయం తప్పినట్టు పోలీసులు తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియరాలేదు. అయితే, అనారోగ్య సమస్యలతో నిద్రమాత్రలు మింగినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

తోక ముడిచిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

రాలేదని తెలిపారు.

పోలవరం ఎత్తు తగ్గింపుపై వివరణ ఇవ్వాలి

కూటమి ప్రభుత్వం పోలవరం ఎత్తును 41.15 మీటర్లకే పరిమితం చేస్తోందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్లతో నిర్మించినప్పుడే విద్యుత్ ఉత్పత్తి, విశాఖ స్టీలు ప్లాంటుకు నీరు, ఉత్తరాంధ్రకు తాగునీరు అందుతాయని చెప్పారు. ఈ ప్రాజెక్టును కేంద్రమే నిర్మించి ఇవ్వాలని, చంద్రబాబు తన స్వలాభం కోసం కాంట్రాక్టర్ల కోసం తామే నిర్మిస్తామని బాధ్యత తీసుకున్నారని అన్నారు.

చేనేత కార్మికులను మోసం చేశారు

కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులను గాలికి వదిలేదసిందని దీనిపై ప్రశ్నిస్తే ఎదురుదాడికి దిగుతున్నారని బొత్సచెప్పారు. . బిసిల గురించి మాట్లాడితే నీచంగా వ్యాఖ్యలు చేశారని తెలిపారు. చేనేత కార్మికులకు వెయ్యికోట్ల నిధులు పెడతానని చంద్రబాబు చెప్పారని, కానీ అంకెల గారడీ చేశారన్నారుప. డిస్కమ్‌లను కాపాడటానికి వైసిపి రూ.47 వేలకోట్లు ఖర్చు పెట్టిందని అన్నారు. ట్రూఅప్ ఛార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజలపై వేసిన భారాన్ని ప్రభుత్వమే చెల్లించాలని కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికీ మద్దతు ఇవ్వలేదు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు తాము వ్యతిరేకమని మాత్రమే చెప్పామని, ఎవరికీ మద్దతు ఇవ్వలేదని అన్నారు. రిగ్గింగ్, డబ్బు పంపిణీ, అధికార దుర్వినియోగంతో కూటమి అభ్యర్థులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచారని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో రఘువర్మ తమ అభ్యర్థి అంటూ కూటమి నేతలు ప్రచారం చేసుకున్నారని అన్నారు. ఇప్పుడు ఆయన బదులు గెలిచిన శ్రీనివాసులునాయుడిని తమ అభ్యర్థి అంటూ చెప్పుకోవడం దారుణమని పేర్కొన్నారు.

పోలీసుల పైశాచికం

- ఇది ముమ్మాటికీ ముస్లిం వ్యతిరేక ఎజెండానే : బృందాకరత్
- రాజస్థాన్‌లో ఖాకీ జులుంతో చిన్నారి మృతిపై సిపిఎం దిగ్భ్రాంతి

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బృందాకరత్

అల్వార్: బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముస్లిం వ్యతిరేక ఎజెండాను అమలు చేస్తున్నారనటానికి తాజా ఘటనే నిదర్శనమని సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ అన్నారు. పోలీసుల దాడిలో మరణించిన అల్వార్‌లోని రఘునాథ్‌గఢ్ గ్రామంలోని నెల రోజుల చిన్నారి అలిష్ఠా కుటుంబాన్ని బృందాకరత్, కిషన్ పారిఖ్ (రాజస్థాన్ కార్యదర్శి), సుమిత్రా చోప్రా (రాజస్థాన్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి), రైసా (జిల్లా కార్యదర్శి)లతో కూడిన సిపిఎం ప్రతినిధి బృందం పరామర్శించింది. వారికి సంఘీభావం వ్యక్తం చేస్తూ.. పోలీసు దమనకాండపై త్వరితగతిన నిష్పాక్షిక న్యాయం చేయాలని రాజస్థాన్ సర్కార్‌ను డిమాండ్ చేసింది.

ఏం జరిగింది..?

ఈ నెల 2వ తేదీన ఉదయం 6 గంటలకు పోలీసుల బృందం ఇమ్రాన్ ఇంటికి వచ్చి బయటి గోడను బలవంతంగా కూల్చివేసింది. తల్లి రజిదా తలుపు తెరవగా, మగ పోలీసులే బలవంతంగా ఆమెపై దాడి చేసి బయటకు లాక్కొచ్చారు. బూట్లు వేసుకుని పాప అలిష్ఠా నిద్రిస్తున్న మంచంపైకి పోలీసులు అమాంతంగా దూకారు. మంచంపై నిద్రిస్తున్న అలిష్ఠాపై వారు పడటంతో.. ఆ చిన్నారి అక్కడికక్కడే చనిపోయింది. పోలీసులు వారెంట్ లేదా ముందస్తు నోటీసు లేకుండా అమానుషంగా వ్యవహరించారని స్థానికులు తెలిపారు. ఎలాంటి నేర చరిత్ర లేని దినసరి కూలీ ఇమ్రాన్, వారి కుటుంబం పోలీసుల అకృత్యాలకు ఊహించని విషాదాన్ని మూటగట్టుకుంది. ఖాకీ ఆటవిక చర్య పేద , అణగారిన కుటుంబాల దుర్బలత్వాన్ని ఎత్తి చూపుతోందని సిపిఎం బృందం విమర్శించింది.

పోలీస్ సిబ్బందిని వెంటనే అరెస్టు చేయాలి : సిపిఎం

హత్య ఆరోపణల్లో ఉన్న పోలీసు సిబ్బందిని వెంటనే అరెస్టు చేయాలని, సంఘటనకు కారణమైన ఠాణా ఇన్‌చార్జిని వెంటనే సస్పెండ్ చేసి, కఠినంగా శిక్షించాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి తక్షణ పరిహారం ఇవ్వాలని కోరారు. చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులే.. ఇలాంటి చట్టవిరుద్ధమైన, క్రూరమైన చర్యలు పునరావృతం చేయకుండా చూడాలని డిమాండ్ చేశారు.

వైవాహిక అత్యాచారం నేరం కాదా?

- నిర్దోషిగా తేల్చిన చత్తీస్‌గఢ్ హైకోర్టు తీర్పుపై ఐద్వా ఆందోళన

న్యూఢిల్లీ : భార్య ఇష్టానికి వ్యతిరేకంగా భర్త అసహజ రీతిలో లైంగిక దాడి జరిపి, ఆమె మృతికి కారణమైన కేసులో భర్తను నిర్దోషిగా ప్రకటిస్తూ చత్తీస్‌గఢ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల ఐద్వా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కేసులో లైంగిక చర్య వల్ల ఆమె అంతర్గత అవయవాలు తీవ్రంగా గాయపడడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కొన్ని రోజుల తర్వాత మరణించింది. పోస్టుమార్టం నివేదికలో కూడా ఇదే విషయాలు వెల్లడయ్యాయి. మృతురాలు మరణ వాంగ్మూలాన్ని కూడా నమోదు చేశారు. తన భర్త బలవంతంగా సెక్స్ చేయడంతో తాను తీవ్ర అస్వస్థతకు గురయ్యానని ఆమె స్వయంగా వెల్లడించింది. దాడి జరిగిన మరుసటి రోజే బాధితురాలు తన ఇంటి పక్కనున్నవారికి, బంధువులకు తెలియజేయడంతో వారు ఆమెను ఆస్పత్రిలో చేర్చారు. ఆమె వాంగ్మూలంలో చిన్న తప్పులు వున్నందుకు ఏకంగా బాధితురాలి వాంగ్మూలం పట్లనే చత్తీస్‌గఢ్ హైకోర్టు సందేహం వ్యక్తం చేసింది. తన ఇష్టానికి వ్యతిరేకంగా భర్త అసహజ రీతిలో లైంగిక దాడి చేశాడని పదే పదే బాధితురాలు చెప్పినప్పటికీ కోర్టు దాన్ని పరిగణనలోకి తీసుకోలేదని ఐద్వా పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. ఐపిసిలోని సెక్షన్ 377 (అసహజ సెక్స్)ను సుప్రీంకోర్టు కొట్టివేయకుండా, పరస్పర సమ్మతితో సెక్స్ జరిపే వారికి ఇది వర్తించదని మాత్రమే చెప్పినప్పటికీ చత్తీస్‌గఢ్ హైకోర్టు మాత్రం ఈ సెక్షన్‌ను తప్పుగా వర్తింపజేసిందని ఐద్వా పేర్కొంది. పైగా అత్యాచారంపై తీసుకువచ్చిన కొత్త సెక్షన్‌కు ఇది పూర్తి విరుద్ధంగా వున్నందున సెక్షన్ 377 వర్తింపజేయలేమంటూ విచిత్రమైన వాదనను తెరపైకి తీసుకువచ్చింది. బిఎన్ఎస్‌లోని సెక్షన్ 85 (పూర్వపు 498ఎ) వంటి చట్టాలు గృహ హింస ప్రభావాన్ని గుర్తిస్తున్నాయి. శారీరక, మానసిక క్రూరత్వానికి శిక్షించాలని పేర్కొంటున్నాయి. ఇళ్లలో హింస, వేధింపులు ఎక్కువైన పక్షంలో విడిగా వుండే హక్కుతో సహా కొన్ని హక్కులను గృహ హింస చట్టం కూడా మహిళలకు ఇచ్చిందని ఐద్వా గుర్తు చేసింది. అందువల్ల వైవాహిక అత్యాచారం మినహాయింపును ప్రభుత్వం తొలగించాలని, భార్యలపై అమానుషంగా లైంగిక హింసకు పాల్పడే భర్తలను శిక్షించాలని ఐద్వా డిమాండ్ చేసింది.

టైర్ కార్టెల్ దోపిడీపై ఎఐకెఎస్ న్యాయ పోరాటం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రబ్బర్ రైతులకు సంబంధించి టైర్ కార్టెల్ దోపిడీపై ఎఐకెఎస్ న్యాయ పోరాటానికి దిగింది. ఎంఆర్ఎఫ్, అపోలో, సిఇఎటి, బిర్లా, జెకె టైర్స్ వంటి టైర్ల కంపెనీలు రబ్బరు రైతులను చేస్తున్న దోపిడీని ఎదుర్కోవడానికి ఎఐకెఎస్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. టైర్ కార్టెల్ దోపిడీపై పోరాడుతున్న రబ్బరు రైతులను అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) అభినందిస్తోందని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ దావలే, విజూకృష్ణన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ టైర్ రంగంలో రబ్బరు రైతులకు న్యాయమైన ధరను నిరాకరిస్తూ వినియోగదారులను దోచుకుంటున్న కార్టెలైజేషన్ పోటీ వ్యతిరేక పద్ధతని పేర్కొన్నారు. నలుగురు రబ్బరు రైతులతో కలిసి ఎఐకెఎస్ కేరళ విభాగం కేరళ కర్షక సంఘం సుప్రీం కోర్టులో సివిల్ పిటిషన్ దాఖలు చేసిందని తెలిపారు. ప్రముఖ టైర్ తయారీ కంపెనీల కార్టెలైజేషన్‌కు సంబంధించిన తీర్పు పెండింగ్‌లో ఉందని తెలిపారు. టైర్లలో ప్రధానమైన సహజ రబ్బరు ఉత్పత్తిదారులుగా, టైర్ కార్టెల్ అక్రమ కార్యకలాపాల వల్ల రైతులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని ఎఐకెఎస్ పేర్కొంది. కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ), కార్టెల్‌ను నడుపుతున్న టైర్ తయారీ కంపెనీల మధ్య జరుగుతున్న వ్యాజ్యంలో ఎఐకెఎస్, ఇతర పిటిషనర్లను పార్టీలుగా పరిగణించాలని ఎఐకెఎస్ సుప్రీంకోర్టును అభ్యర్థించిందని పేర్కొన్నారు.

తుది ప్లాస్టిక్స్ ఒప్పందంపై ఆగస్టులో చర్చలు

న్యూయార్క్ : అంతర్జాతీయ ప్లాస్టిక్స్ ఒప్పందాన్ని రూపొందించే దిశగా జెనీవాలో ఆగస్టు 5 నుండి 14 వరకు కొత్త దఫా చర్చలు జరగనున్నాయని ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం తెలిపింది. గతేడాది డిసెంబరులో బుసాన్‌లో జరిగిన చర్చల్లో తుది ఒప్పందం ప్రామాణికాలపై ఒక అంగీకారానికి రావడంలో దేశాలు విఫలమవడంతో మళ్లీ చర్చలు జరపాలని నిర్ణయించారు. ఒప్పందం మౌలిక పరిధి విషయంలో దేశాల మధ్య విభేదాలు నెలకొన్నాయి. దాంతో కీలకమైన నిర్ణయాలను వాయిదా వేయాలని మాత్రమే నిర్ణయించాయి. ప్లాస్టిక్ ఉత్పత్తిపై పరిమితులు, ప్లాస్టిక్ ఉత్పత్తులు, రసాయనాల నిర్వహణ, ఈ ఒప్పందాన్ని అమలు చేయడానికి వర్ధమాన దేశాలకు సాయపడే విషయం వంటి అంశాలపై విభేదాలు తలెత్తాయి. దీంతో తుది ఒప్పందం నిలిచిపోయింది. ముసాయిదా ఒప్పందానికి వందకు పైగా దేశాలు మద్దతు తెలిపాయి. ఈ ముసాయిదా అంతర్జాతీయంగా ప్లాస్టిక్ ఉత్పత్తి కుదింపు లక్ష్యానికి మార్గాన్ని సుగమం చేసింది.

నిరసనలు చేస్తే నిధులు నిలిపివేస్తా

- విద్యాసంస్థలకు ట్రంప్ హెచ్చరిక

వాషింగ్టన్ : చట్టవిరుద్ధ నిరసనలను అనుమతించే కాలేజీలు, స్కూళ్లు, యూనివర్సిటీలకు కేంద్రం నిధులను నిలిపివేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఆందోళనకారులకు జైలుశిక్ష లేదా బహిష్కరణ తప్పదన్నారు. అమెరికా విద్యార్థులైతే తీవ్రతను బట్టి అరెస్టు వంటి చర్యలుంటాయని స్పష్టం చేశారు. "చట్టవిరుద్ధ నిరసనలను అనుమతించే కాలేజీ, స్కూల్ లేదా యూనివర్సిటీలకు అన్ని ఫెడరల్ నిధులు నిలిపివేస్తా. ఆందోళనకారులను జైలుకో లేదా వారి స్వదేశానికి పంపించడం జరుగుతుంది. అమెరికా విద్యార్థులైతే శాశ్వత బహిష్కరణ లేదా కేసు తీవ్రతను బట్టి అరెస్టు ఉంటుంది. ఇందులో ఎటువంటి దాపరికం లేదు. ఈ విషయంపై దృష్టి పెట్టినందుకు ధన్యవాదాలు" అని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు.

అమెరికా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తానని అధ్యక్షుడు ట్రంప్ చెప్పిన విషయం తెలిసిందే. విద్యాశాఖను తొలగించి, దానిని రాష్ట్రాలకు అప్పగిస్తానని చెప్పారు. అమ్మాయిల క్రీడల్లో ట్రాన్స్‌జెండర్లు పాల్గొనకుండా నిషేధిస్తూ.. లింగ, జాతి వివక్ష గురించి బోధించే కాలేజీలకు నిధుల్లో కోత విధిస్తానని గతంలో హెచ్చరించారు. గాజాలో యుద్ధానికి వ్యతిరేకంగా ఇటీవల కొలంబియా యూనివర్సిటీ విద్యార్థులు నిరసనలు చేపట్టడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. వీటిని నిలువరించడంలో విఫలమైన యూనివర్సిటీకి 50 మిలియన్ డాలర్ల కాంట్రాక్టులను రద్దు చేసే యోచనలో ట్రంప్ ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

సిఎ ఇంటర్ ఫలితాల్లో విజయవాడ విద్యార్థికి ఆల్ ఇండియా 2వ ర్యాంక్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

తోట సోమనాథ్ శేషాద్రి నాయుడు

ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఎఐ) సిఎ ఇంటర్, ఫౌండేషన్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. జనవరిలో నిర్వహించిన ఈ పరీక్షల ఫలితాలను ఐసిఎఐ మంగళవారం విడుదల చేసింది. సిఎ ఇంటర్ ఫలితాల్లో హైదరాబాద్‌కు చెందిన దీపాన్షి అగర్వాల్ 86.63 శాతం మార్కులతో టాప్ ర్యాంక్‌లో నిలిచారు. విజయవాడకు చెందిన తోట సోమనాథ్ శేషాద్రి నాయుడు 86 శాతం స్కోరుతో రెండో ర్యాంకు, హాత్రస్ (యుపి)కి చెందిన సర్థాక్ అగర్వాల్ 85.83 శాతం మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. సిఎ ఇంటర్ గ్రూప్ 1 పరీక్షల్లో 14.17 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. 1,08,187 మంది పరీక్ష రాయగా.. 15,332 మంది ఉత్తీర్ణులయ్యారు. గ్రూప్ 2 పరీక్షలో 22.16 శాతం, రెండు గ్రూపుల విభాగంలో 14.05 శాతం మంది ఉత్తీర్ణత పొందారు. ఫౌండేషన్ పరీక్షలో 21.52 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్మీడియట్ కోర్సులో గ్రూపు-1 పరీక్షలు జనవరి 11, 13, 15 తేదీల్లో, గ్రూపు-2ను జనవరి 17, 19, 21 తేదీల్లో ఐసిఎఐ నిర్వహించింది. రెండు గ్రూపుల వారికి జనవరి 12, 14, 16, 18 తేదీల్లో పరీక్షలు జరిగాయి. ఫలితాల కోసం విద్యార్థులు https://icai.nic.in%/ వెబ్‌సైట్‌లో తమ రోల్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వంటి వివరాలను నమోదు చేసి స్కోరు కార్డులు, మెరిట్ జాబితాలను పొందొచ్చు.

ముండ్లపాడు గ్రామ విద్యార్థి నాగినికి ఆల్ ఇండియా 45వ ర్యాంక్

కూచి నాగిని

ఎన్‌టిఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం ముండ్లపాడు గ్రామానికి చెందిన కూచి నాగిని సిఎ ఇంటర్ ఫలితాల్లో ఆల్ ఇండియా 45వ ర్యాంక్ సాధించారు. ఇటీవల విడుదలైన సిఎంఎ ఫలితాల్లోనూ ఆమె ఆల్ ఇండియా 12వ ర్యాంకు తెచ్చుకున్నారు.

గోగూండాల దాడిలో ఒకరి మృతి

హర్యానా : హర్యానాలోని పాల్వాల్‌లో గోగూండాలు ఓ ట్రక్కు డ్రైవర్‌ని, కండక్టర్‌ని దారుణంగా కొట్టారు. దీంతో, కండక్టర్ మరణించాడు. ఈ ఘటనలో హర్యానా పోలీసులు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ ఘటనపై డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మనోజ్ వర్మ మాట్లాడుతూ.. 'ఫిబ్రవరి 22వ తేదీన సందీప్, బాల్‌కిషన్ రాజస్థాన్ నుంచి లక్నోకి రెండు ఆవుల్ని ట్రక్కులో అక్రమంగా రవాణా చేస్తున్నారంటూ... గోగూండాలు మోటార్ బైక్‌లపై వారిని వెంటాడి, లాఠీలు, కత్తులు, సుత్తితో దాడికి పాల్పడ్డారు. ఆపై వారు చనిపోయారని భావించి గురుగ్రామ్‌లోని సోహ్నాలోని కాలువలోకి విసిరేశారు. వారిలో డ్రైవర్ బాల్‌కిషన్ కాలువ నుంచి ఈదుకుంటూ ప్రాణాలతో బయటపడ్డాడు. బాలకిషన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించాం' అని తెలిపారు. సహాయక బృందం నిర్వహించిన రెస్క్యూ ఆపరేషన్‌లో ఆదివారం సంఘటనా స్థలానికి 15 కిలోమీటర్ల దూరంలో కండక్టర్ సందీప్ మృతదేహాన్ని వెలికితీశారు. పాల్వాల్‌కు చెందిన పంకజ్, నిఖిల్, దేవరాజ్... గురుగ్రామ్, నుహ్ నివాసితులు పవన్, నరేష్‌లను పోలీసులు అరెస్టు చేశారు. మృతి చెందిన సందీప్ రాజస్థాన్‌లోని గగానగర్ నివాసిగా పోలీసులు తెలిపారు. ఆరు నెలల క్రితం ఫరీదాబాద్‌లో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. ఆవును తరలిస్తున్నాడంటూ ఒక యువకుడిని, అతని స్నేహితుల్ని ఐదుగురు గోగూండాలు కొన్ని కిలోమీటర్లు వెంబడించి మరీ దాడి చేశారు. ఈ దాడిలో ఒకరు మరణించిన విషయం తెలిసిందే.

టారిఫ్‌లతోనే ప్రతిఘటన

(మొదటి పేజీ తరువాయి)

డైరీ ఉత్పత్తులపై ప్రస్తుతమున్న సుంకాలను 10 శాతం మేర పెంచుతున్నట్లు వెల్లడించింది. అమెరికాకు చెందిన 10 రక్షణ రంగ సంస్థలను బ్లాక్‌లిస్ట్‌లో పెడుతున్నట్లు చైనా తెలిపింది. ఫలితంగా ఆ సంస్థలు చైనాలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం ఉండదు.

కెనడా ఏకంగా 25 శాతం వడ్డింపు..

ట్రంప్ సుంకాల పెంపు నిర్ణయాన్ని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్రంగా ఖండించారు. తాము కూడా అమెరికా దిగుమతులపై 25 శాతం టారిఫ్‌లను విధించనున్నట్లు స్పష్టం చేశారు. కొన్ని ఉత్పత్తులపై సుంకాల పెంపు తక్షణమే అమల్లోకి వస్తుందన్నారు. మరికొన్ని వస్తువులపై రాబోయే రోజుల్లో విధిస్తామని హెచ్చరించారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే ఆల్కహాల్, పండ్లు సహా 107 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై తాము కూడా 25 శాతం టారిఫ్‌లను విధిస్తామని, ఇవి తక్షణమే అమల్లోకి వస్తాయని ట్రూడో వెల్లడించారు.

ప్రపంచ మార్కెట్ల బెంబేలు

ప్రణాళిక ప్రకారమే టారిఫ్‌లను అమలు చేస్తోన్నట్లు ట్రంప్ ప్రకటించడం.. ప్రతీకారంగా చైనా, కెనడా సుంకాలను పెంచడంతో ప్రపంచ మార్కెట్లు కుప్పకూలాయి. ట్రంప్ నిర్ణయాలతో యుఎస్ మార్కెట్లు ఒత్తిడిలోకి జారుకున్నాయి. డౌజోన్స్ ఇండస్ట్రియల్ 649 పాయింట్లు లేదా 1.48 శాతం నష్టపోయింది. ఎస్అండ్‌పి 500 సూచీ 104 పాయింట్లు లేదా 1.76 శాతం పతనం కాగా.. నాస్‌డాక్ 497 పాయింట్లు లేదా 2.64 శాతం క్షీణించింది. ఈ ప్రభావం ఆసియా, పసిఫిక్, ఆస్ట్రేలియా మార్కెట్లపైనా పడింది. జపాన్ నిక్కీ స్టాక్ ఎక్స్ఛేంజి నేల చూపులు చూసింది. వరుస అమ్మకాల ఒత్తిడితో బిఎస్ఇ సెన్సెక్స్ 73వేల దిగువకు పడిపోయింది. సెన్సెక్స్ తుదకు 96 పాయింట్ల నష్టంతో 72,989కు దిగజారింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 36.65 పాయింట్ల నష్టంతో 22,082.65 వద్ద ముగిసింది.

ట్రంప్ నిర్ణయాలు ప్రమాదకరం : వారెన్ బఫెట్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా, కెనడా, మెక్సికో దేశాలపై భారీగా సుంకాలు పెంచి వాణిజ్య యుద్ధానికి దారితీయడంపై ఆ దేశ బడా కార్పొరేట్ అధినేత వారెన్ బఫెట్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం ప్రమాదకరమైందని హెచ్చరించారు.

కిట్‌లో నేపాలి విద్యార్థిని ఆత్మహత్యపై విచారణకు ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆదేశం

భువనేశ్వర్ : ఒడిషా రాజధాని భువనేశ్వర్‌లోని కళింగ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ (కెఐఐటి)లో నేపాలి విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) ఆదేశించింది. ఈ సంస్థలో గిరిజన విద్యార్థులపై దోపిడీ, అక్రమ భూసేకరణ వంటి ఇతర ఆరోపణలపైనా విచారణ చేయాలని దర్యాప్తు బృందాన్ని కోరింది. ఫిబ్రవరి 16న నేపాలి విద్యార్థిని తోటి విద్యార్థి అద్విక్ శ్రీవాత్సవ వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకుందని, ఆమె ఫిర్యాదులను అంతర్జాతీయ సంబంధాల కార్యాలయం (ఐఆర్‌ఒ) నిర్లక్ష్యం చేసిందని సహచర విద్యార్థులు చెబుతున్నారు. వారు ఆందోళన చేయడంతో నేపాల్ పంపేశారు. దీనిపై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి ఫిబ్రవరి 28న తన దర్యాప్తు విభాగం, న్యాయ విభాగం అధికారుల బృందం కిట్‌లో క్షేత్రస్థాయి విచారణ చేసి, మార్చి 10 లోగా నివేదికను అందజేయాలని ఆదేశించింది. ఈ ఘటన తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, విశ్వవిద్యాలయంలో విచారణ చేయాలని కమిషన్ రిజిస్ట్రార్ (లా)ను ఆదేశించింది. సీనియర్ ఎస్‌పి స్థాయి కంటే తక్కువ కానీ ఒక అధికారి, లా డివిజన్ నుంచి మరొక అధికారి దర్యాప్తు బృందంలో ఉండాలని స్పష్టం చేసింది. ఈ నెల చివరిలోగా నివేదికను అందజేయాలని కోరింది.

కన్వేయర్ బెల్టు ద్వారా వ్యర్థాల తరలింపు

కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ

- ఎల్ఎల్‌బిసి టన్నెల్ సహాయక చర్యల్లో పురోగతి
- జిపిఆర్ స్కాన్ గుర్తించిన ప్రదేశాల్లో ఏమీ తేలని వైనం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాద స్థలంలో సహాయక చర్యల్లో వేగం పుంజుకుంది. కన్వేయర్ బెల్ట్‌కు మరమ్మతులు పూర్తవ్వడంతో బురద, మట్టి తొలగింపు, టిబిఎం మిషన్ ముక్కలను సైతం బయటకు పంపే పనులు ఊపందుకున్నాయి. ప్రధానంగా జిపిఆర్ స్కానింగ్ ద్వారా డి కోడ్ చేసిన ప్రాంతంలో మంగళవారం జరిపిన తవ్వకాలు వృథా అయ్యాయి. మెత్తటి ఆనవాళ్లు కార్మికులుగా భావించినా...అక్కడ ఇనుప ముక్కలు లభ్యమయ్యాయి.

టిబిఎం మిషన్ ముందు, వెనుక ఉన్న మట్టిని తొలగించడానికి కన్వేయర్ బెల్ట్ పూర్తి స్థాయిలో పనిచేస్తుందని అధికారులు తెలిపారు. దీని ద్వారా గంటకు 800 టన్నుల మట్టిని బయటకు పంపొచ్చు. ప్రమాదం జరిగిన 11 రోజుల అనంతరం మంగళవారం కన్వేయర్ బెల్ట్‌కు మరమ్మతులు పూర్తవ్వడంతో కార్మికులను వెలికి తీసే పనికి ముందడుగు పడినట్టు అయింది. ఎస్ఎల్‌బిసి టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌పై టన్నెల్ ఇన్ లెట్ ఆఫీస్ వద్ద మంగళవారం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సొరంగంలో జరుగుతున్న సహాయక చర్యలపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ డిజి నాగిరెడ్డి, టిఎస్ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఆలీ, జిల్లా ఎస్‌పి వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్‌డిఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్‌డిఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, ప్రతినిధులు పాల్గొన్నారు. రెస్క్యూ చర్యలను వేగవంతం చేయడం, టీమ్‌ల మధ్య సమన్వయం పెంచడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ ద్వారా గుర్తించిన ప్రదేశాల్లో తవ్వకాలు జరుగుతున్నాయని, కన్వేయర్ బెల్ట్ సిద్ధంగా ఉండటంతో వీలైనంత త్వరగా మట్టిని బయటకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు వివరించారు. రెండు ఎస్కలేటర్లను సిద్ధం చేశారు. నీటిని ఎప్పటికప్పుడూ పంపుల ద్వారా బయటకు పంపిస్తున్నారు.

సహాయక చర్యలు వేగవంతం

సొరంగం ప్రమాదంలో సహాయక చర్యలను ముమ్మరం చేశాం. మంగళవారం భారీ యంత్రం కన్వేయర్ బెల్ట్‌ను పునరుద్ధరించిన కారణంగా గంటకు 800 టన్నుల మట్టిని బయటకు తీసుకురాగలమని అధికారులు వెల్లడించారు. ఢిల్లీ నుంచి నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతినిధుల బృందం సహాయంతో టన్నెల్ సహాయక చర్యలు వేగవంతం చేశాం.

- బాదావత్ సంతోష్, జిల్లా కలెక్టర్

చర్చిలపై సర్కారు కన్ను!

(మొదటి పేజీ తరువాయి)

అధికారులందరికీ ఈ ఆదేశాలను జారీ చేసింది.

మెమోలో ఏముంది?

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణం 11వ వార్డుకు చెందిన ఒక వ్యక్తి 'రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 జిల్లాల్లో పరిధిలోని అన్ని పంచాయతీల్లో ఉన్న క్రైస్తవ చర్చిలకు కలెక్టర్ వారి అనుమతులు ఉన్నవీ, లేనివీ సమగ్ర విచారణ జరిపి అనుమతులు లేకుండా నిర్మించి, నిర్వహిస్తున్న క్రైస్తవ చర్చిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు'.. కావున సదరు దరఖాస్తును రాష్ట్రంలోని జిల్లా పంచాయతీ అధికారులందరికీ పంపుతున్నాం. సదరు అంశంపై విచారణ చేపట్టి, నియమాలకు లోబడి తగిన చర్య తీసుకోవాలి' అని మెమోలో పేర్కొన్నారు.

ఎంత వేగమో...!

ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు ఎలా జరుగుతాయో, ఎన్నిసార్లు తిరగాల్సివస్తుందో ప్రత్యేకంగా చెప్పనవసం లేదు. అయితే,. చర్చిలపై అందిన లేఖ విషయంలో మాత్రం అధికారయంత్రాంగం అనూహ్యమైన వేగంతో స్పందించింది. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వ్యక్తి నుండి ఫిబ్రవరి మూడవ తేదీన ఈ మేరకు లేఖ పంచాయతీ రాజ్ కార్యాలయానికి అందింది. ఆ వెంటనే స్పందించిన అధికారయంత్రాంగం ఆ నిర్మాణాలు పంచాయతీ రాజ్ యాక్ట్‌లోని ఏయే సెక్షన్ల ప్రకారం చట్ట విరుద్ధమో నిర్ధారించారు. ఆ సెక్షన్లను, జిఓలను పేర్కొంటూ లేఖ అందిన వారం రోజుల్లోనే దిగువకు పంపడానికి ఆదేశాలను సిద్ధం చేశారు. ఫిబ్రవరి పదవ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపిఓ కార్యాలయాలకు మెమోను జారీచేశారు.

కదిలిన యంత్రాంగం...!

అసలే పవన్ కల్యాణ్ చూస్తున్న శాఖ కావడం, పైగా కమిషనర్ కార్యాలయం నుండి నేరుగా ఉత్తర్వులు రావడంతో అధికారయంత్రాంగం తక్షణమే కదిలింది. పై నుండి అందిన ఆదేశాలను డిపిఓలు మండల స్థాయి అధికారులైన ఇఓ పిఆర్డీలకు పంపారు. ప్రస్తుతం గ్రామాల్లో చర్చిలకు ఉన్న అనుమతులపై పంచాయతీ అధికారులు విచారణ చేపట్టి నివేదికలు సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. గ్రామాల్లో ఏ మతానికి చెందిన ప్రార్థనాలయాలైనా అనుమతులు లేకుండానే నిర్మించడం సాధారణమైన విషయమన్న సంగతి తెలిసిందే. అయితే, చర్చిలపైనే ప్రభుత్వం దృష్టి సారించడం, వివరాలు సేకరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ శాఖలకు ప్రజల నుండి లేఖలు అందడం సర్వసాధారణం. వాటి పూర్వాపరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే వాటి పై చర్యలు ఉంటాయి. అది కూడా అతి తక్కువ సందర్భాల్లో మాత్రమే. కానీ, అత్యంత సున్నితమైన ఈ అంశంపై ఇంత వేగంగా సర్కారు స్పందించడం వెనుక కారణాలు తెలియాల్సి ఉంది.

సిఎం ప్రకటనకు భిన్నంగా...

2024 డిసెంబరు 23న విజయవాడలో నిర్వహించిన క్రిస్‌మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు "రాష్ట్రంలో చర్చిల నిర్మాణానికి, పునరుద్ధరణకు ఆర్థిక సాయం అందిస్తాం" ప్రకటించారు. ఇప్పుడు దానికి భిన్నంగా పరిణామాలు చోటుచేసుకోవడం, కొత్త చర్చిల సంగతి ఎలా ఉన్న ప్రస్తుతం ఉన్న వాటి మనుగడే ప్రశ్నార్థకమైంది.

చర్చిల అనుమతులపై విచారణ హేయం

- ఉత్తర్వులు తక్షణం ఉపసంహరించుకోవాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

క్రైస్తవ చర్చిల(ప్రార్థన మందిరాలు) అనుమతులపై విచారణ ఉత్తర్వులు అత్యంత హేయమైన చర్య అని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) తీవ్రంగా విమర్శించంది. క్రైస్తవ మనోభావాలను దెబ్బతీసే వివక్షత పూరితమైన ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం నాడు ఒంగోలులోని ఎల్బీజీ భవన్‌లో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి అండ్రా మాల్యాద్రి మాట్లాడుతూ గత ఫిబ్రవరి 10న ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ అభివృద్ధి కమిషనర్ 26 జిల్లాల పరిధిలోని గ్రామాలలో ఉన్న క్రైస్తవ చర్చిలు అన్నింటినీ పరిశీలించాలని ఆయా కలెక్టర్లను ఆదేశించారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్రంగా విచారణ జరిపి అనుమతులు లేని చర్చలపై తగు చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేయడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

మీ కోసం

సబ్జా గింజలను వేడినీటిలో నానబెట్టి పాలలో కలిపి మధ్యాహ్నం సమయంలో తాగితే శరీరంలోని అధిక వేడి తగ్గిపోతుంది.

జీవన సౌరభం

డబ్బు లేనివాడు కాదు.. జీవితంలో ఒక లక్ష్యం లేనివాడు నిజమైన పేదవాడు.

స్వచ్ఛత

బడిలో గుడిలో
పని చేసే ప్రదేశంలో
నివసించే నివాసంలో
పాటించే శుభ్రత... పరిశుభ్రత
ఆరోగ్యానికదే ఆవశ్యకత!

సభ్యతలో స్వచ్ఛత
తెల్పును నీ చరిత
రచించును నీ భవిత
ఉజ్వల భవితకు అదియే ఆధారిత!

ఇంట్లో శుభ్రత వ్యక్తిగతం
పరిసరాల పరిశుభ్రత సామాజికం
సంఘజీవిగా నీ కర్తవ్యం
పరిశుభ్రత పాటించడం
ప్రకృతి విపత్తులను నిరోధించడం!

పెద్దలకు నమస్కరించడం
సంస్కార స్వచ్ఛతకు నిదర్శనం
స్వచ్ఛ సమాజ నిర్మాణానికి
సంస్కారం పాటించడం అవసరం
స్వచ్ఛతను ఆచరించడం
సంపూర్ణ జీవనానికి కీలకం!

– ఆళ్ళ నాగేశ్వరరావు,
74166 38823.



తేడాలు గుర్తించండి

పిల్లలూ! ఈ చిత్రంలో ఏడు తేడాలు ఉన్నాయి. అవి ఏంటో గుర్తించండి.

నేను గీసిన బొమ్మ

కె. శ్రీలక్ష్మీ బాయ్,
6వ తరగతి,
ఇఎంఆర్ఎస్ దోర్నాల స్కూలు,

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

బాలికలకు భవిష్యత్తు సోపానాలు కస్తూర్బా విద్యాలయాలు

పేదరికంతోనూ, కుటుంబ సమస్యలతోనూ కొందరు చదువు మానేసి డ్రాపవుట్స్‌గా మిగిలిపోతున్నారు. ఇలాంటి వారికి కల్పతరువుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నడిచే ప్రభుత్వ సంస్థ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కెజిబివి) నిలుస్తున్నాయి. ఆహ్లాదకరమైన వాతావరణం, ఆడపిల్లలకు మంచి రక్షణ, మెరుగైన విద్యాబోధన, ఆరోగ్య పరిరక్షణ, అనువైన అధునాతన వసతులు .. ఇవీ కెజిబివిల్లోని ప్రత్యేకతలు. కొన్నేళ్లుగా పరిశీలిస్తే ఇక్కడి బాలికలు చదువు, విజ్ఞానం, క్రీడలు, ప్రయోగాల్లో మంచి ఫలితాలు సాధిస్తున్నారు. ఒకసారి ఈ విద్యాలయంలో చేరితే ఇంటర్ పూర్తి చేసుకుని బయటకు రావొచ్చు. ఇక్కడ చదువుకుని నేడు ఉన్నత చదువులు, ఉద్యోగాల్లో స్థిరపడిన మట్టిలో మాణిక్యాలు ఎందరో ఉన్నారు. ఇక్కడ సీటు పొందాలంటే విపరీతమైన గిరాకీ ఉంటుంది. ప్రస్తుతం ప్రవేశ తేదీలు దగ్గర పడుతున్న సందర్భంగా ఈ ప్రత్యేక కథనం..

కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయాలు (కెజిబివి) రాష్ట్రవ్యాప్తంగా 352 ఉన్నాయి. 6 నుంచి 10 వరకూ ఒక్కో విద్యాలయంలో 200 మంది చొప్పున మొత్తం 70,400 మంది, ఇంటర్మీడియట్‌స్థాయిలో 28 వేల మందితో కలిపి మొత్తంగా సుమారు 90 వేలమందికి పైగా ఇక్కడ రెసిడెన్షియల్ పద్ధతిలో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఇంటర్‌లో రెగ్యులర్ కోర్సులైన ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి వంటివే కాకుండా వృత్తి విద్యాకోర్సులైన ఫిజియోథెరపీ, ల్యాబ్ టెక్నీషియన్, ప్రీ ప్రైమరీ టీచర్; ఎఎన్ఎం వంటివి కూడా ఉన్నాయి. రాయలసీమ, ఉత్తరాంధ్రలో ఈ విద్యాలయాలు ఎక్కువగా ఉన్నాయి. ఇవన్నీ కూడా జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయటంతో పగడ్బందీగా బాలికల రక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఆరోగ్యం విషయంలో 24 గంటలపాటు పర్యవేక్షణకు ప్రతి కేంద్రంలోనూ ఎఎన్ఎం అందుబాటులో ఉంటారు. సుమారు 3900 మంది మహిళా ఉపాధ్యాయినులు ఇక్కడ ఎంతో అంకితభావంతో పనిచేస్తూ గ్రామీణ బాలికల్లో నిబిడీకృతమైన సృజనాత్మక శక్తులను వెలికితీస్తున్నారు. ప్రతి బాలికకు ప్రతినెలా రూ.1400 నుంచి రూ.1600 వరకూ మెనూ ఛార్జీల రూపంలో అందజేస్తున్నారు. ఇక్కడి విద్యార్థినులు బాగా చదువుకుంటూ చదువుతో పాటుగా ఆటలు, సాంస్కృతిక, ప్రయోగాల్లో కూడా ముందుంటున్నారు.

2024–25లో ఇప్పటి జరిగిన రాష్ట్ర, జాతీయస్థాయి ఆటలు, పాటల పోటీలు, క్విజ్, ఇతర పోటీల్లో వీరు తమ సత్తా చాటుతున్నారు. ఆదర్శ పాఠశాలలు, ప్రత్యేక గురుకులాలతో పోలిస్తే ఇంకా మెరుగైన పరిస్థితులు, వాతావరణం, చదువుకు ప్రాధాన్యతా అంశాలు కస్తూరిబా బాలికా విద్యాలయాల్లో ఉన్నాయనే చెప్పొచ్చు. రాయలసీమ జిల్లాల్లో బాలికల డ్రాపౌట్స్‌ను నివారించటంలో ఈ పాఠశాలలు ఎంతో దోహదపడుతున్నాయి. బాలికలు చక్కగా చదువుకుంటూ అన్ని అంశాల్లోనూ ముందుపీఠిన నిలుస్తున్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలోనూ ఎక్కువగా దళిత, గిరిజన బాలికలు కూడా తమ తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకుంటూ చక్కగా చదువుకుంటూ చదువుతోపాటుగా మిగతా అంశాల్లోనూ మెరుగ్గా ఉంటూ రాణిస్తున్నారు. ఆయా విద్యాలయాల్లో ల్యాబులు, రక్షిత మంచి నీరు వంటి సదుపాయాలు ఉన్నాయి. ఇంకా ఏర్పాటు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

నాణ్యమైన విద్యే లక్ష్యం...

బాలికలు చదువుకోవటం ద్వారానే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరనీ, మరో మార్గమంటూ ఏదీలేదనీ, కష్టపడి చదివితే ఏదైనా సాధించటం సాధ్యమేనని అక్కడి హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు నిరంతరం వారిని ప్రోత్సహిస్తు న్నారు. వీటిలో పనిచేసే సిబ్బంది, ఉపాధ్యా యులు సైతం ఎంతో అంకితభావంతో పనిచేస్తు న్నారు. సెలవు రోజులను తమ వ్యక్తిగత పనుల కు ఉపయోగించుకోకుండా బాలికల బంగారు భవిష్యత్తు కోసం వినియోగిస్తున్నారు. సెలవు రోజుల్లో కూడా కేంద్రీకరిస్తూ, కెజిబివి లను సందర్శిస్తూ విద్యా ప్రమాణాలను పెంచు తున్నట్టు కెజిబివి రాష్ట్ర సెక్ర టరీ దొడ్డావుల దేవా నంద రెడ్డి తెలిపారు.

సదవకాశాన్ని ఉపయోగించుకోవాలి



దేశంలోని బలహీన వర్గాల కోసం 2004లో అప్పటి కేంద్రప్రభుత్వం రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలుగా కెజిబివిలను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత సర్వ శిక్షా అభియాన్‌లో విలీనం చేసింది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన బాలికలకు విద్యా సౌకర్యాలు కల్పించడం దీని ఉద్దేశ్యం. రాష్ట్రంలో బాలికల విద్యను ప్రోత్సహించటానికి కెజిబివి పాఠశాలలు బాగా ఉపయోగ పడుతున్నాయి. బాలికలకు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నాయి. వారి ప్రతిభను గుర్తించి వారికి అనుగుణంగా బోధన అందిస్తున్నారు. పిల్లలు శారీరక, మానసిక ఎదుగుదలపైన ఇక్కడ పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారు. మెరుగైన భద్రతతోపాటుగా మెరుగైన విద్యను అందించటంలో ఈ పాఠశాలు ఎంతో కీలకంగా పనిచేస్తున్నాయి. బాలికల తల్లిదండ్రులు తమ పిల్లలను ఇక్కడ చేర్పిస్తే మంచిగా చదువులో రాణిస్తారు. అత్యున్నతమైన ఫలితాలను అందించటంలో మన కెబివిబిలు ముందున్నాయి. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అంకితభావమే దీనికి కారణం.

-బి.కాంతారావు, చైర్మన్,
ఎపి సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఫెడరేషన్

బాలికల ఉన్నత భవిష్యత్తే లక్ష్యంగా ...

కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు (కెజిబివి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నడిచే సమగ్ర శిక్షలో భాగంగా నిర్వహించబడే పాఠశాలలు. పేద, దళిత, ఆదివాసీ, ఆర్థికంగా వెనుకబడిన తరగతులు, గ్రామీణ, పట్టణ పేద ప్రాంతాల్లో బాలికల చదువును ప్రోత్సహించటం వీటి లక్ష్యం. ఈ పాఠశాలల్లో ఏటా మార్చి నుంచి ఏప్రిల్ వరకూ ఆయా విద్యాసంవత్సరాలకు అనుగుణంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి ఆ తర్వాత ఎంపిక చేస్తారు. 2025–26 విద్యాసంవత్సరానికిగాను అనాథలు, బడిబయట పిల్లలు, డ్రాపౌట్స్ (మధ్యలో బడి మానేవారు), పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవొచ్చు. కేజీబీవీ అధికారిక వెబ్‌సైట్ https://apkgbv.apcfss.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.40 లక్షలు మించరాదు. ఎంపికైన బాలికలకు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందిస్తారు. కెజిబివిల్లోని ప్రిన్సిపాళ్లు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేస్తారు. ఇతర సమాచారాన్ని పొందటానికి 18004258599 ద్వారా సంప్రదించొచ్చు.

- దొడ్డావుల దేవానందరెడ్డి,
కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల (కెజిబివి) కార్యదర్శి

ఛాంపియన్స్ ట్రోఫీ
ఫైనల్‌కు భారత్

- సెమీస్‌లో ఆస్ట్రేలియాపై నాలుగు వికెట్ల తేడాతో గెలుపు
- షమీకి మూడు వికెట్లు
- అర్ధ సెంచరీతో మెరిసిన కోహ్లి

దుబాయ్: ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లోకి టీమిండియా దూసుకెళ్లింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో మంగళవారం జరిగిన సెమీఫైనల్లో భారతజట్టు నాలుగు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించింది. ఆసీస్ నిర్దేశించిన 265పరుగుల లక్ష్యాన్ని భారతజట్టు 48.1ఓవర్లలో కేవలం 6వికెట్లు కోల్పోయి ఛేదించింది. కోహ్లి(84) అర్ధసెంచరీకి తోడు శ్రేయస్(45), కెఎల్ రాహుల్(42) బ్యాటింగ్‌లో రాణించారు. అంతకుముందు తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాను భారత బౌలర్లు కట్టడి చేశారు. మహ్మద్ షమీ(3/48), వరుణ్ చక్రవర్తి(2/49), జడేజా (2/40) బౌలింగ్‌లో రాణించడంతో ఆసీస్ జట్టు 49.3ఓవర్లలో 264పరుగులకు ఆలౌట్ అయ్యింది. కెప్టెన్ స్మిత్(73), క్యారీ(61) అర్ధసెంచరీలు చేశారు.

టాస్ గెలిచి బ్యాటింగ్ దిగిన ఆస్ట్రేలియాకు మహ్మద్ షమీ ఆరంభంలోనే ఝలక్ ఇచ్చాడు. ఓపెనర్ కూపర్(0)ను డకౌట్ చేశాడు. షమీ వేసిన ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్స్ కొట్టిన హెడ్(39)ను వరుణ్ చక్రవర్తి బోల్తా కొట్టించాడు. ఆ తర్వాత కెప్టెన్ స్మిత్, లబూషేన్ భారీ షాట్లకు వెళ్లకుండా ఆచితూచి ఆడారు. వీరు ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌ను కుదుట పర్చాలని చూసినా.. కీలక సమయంలో లబూషేన్ వికెట్‌ను జడేజా తీసి ఆసీస్ పరుగుల వేటకు బ్రేక్ వేశాడు. స్మిత్ మాత్రం ఒకవైపు వికెట్లు పడుతున్నా క్రీజ్‌లో పాతుకుపోయి 73పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు ఫోర్లు, ఓ సిక్సర్ ఉన్నాయి. మరోవైపు అలెక్స్ క్యారీ(61) కూడా అర్ధ సెంచరీతో రాణించాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్ల సాయంతో స్కోరు బోర్డును పరుగెత్తించే ప్రయత్నం చేయాలని చూసినా.. శ్రేయాస్ అయ్యర్ డైరెక్ట్ త్రో వేయడంతో అతను రనౌటయ్యాడు. మహ్మద్ షమీకి మూడు, వరుణ్ చక్రవర్తి, జడేజాకు రెండేసి, అక్షర్, హార్దిక్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

ఛేదనతో నయా చరిత్ర..

ఐసిసి టోర్నీల్లో 2011 తర్వాత టీమిండియా నాకౌట్ మ్యాచ్‌లలో ఆస్ట్రేలియాను ఓడించడం ఇదే తొలిసారి. ఐసిసి వన్డే వరల్డ్‌కప్, ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్లలో ఆస్ట్రేలియా విధించిన అత్యధిక లక్ష్య ఛేదనను పూర్తి చేసిన ఏకైక జట్టు టీమిండియానే. 2011 వన్డే ప్రపంచకప్‌లో అహ్మదాబాద్ వేదికగా క్వార్టర్ ఫైనల్లో ఆసీస్ నిర్దేశించిన 261 పరుగుల టార్గెట్‌ను ధోని సేన ఛేదించింది. ఇక దుబాయ్ వేదికగా మంగళవారం ఆస్ట్రేలియా నిర్దేశించిన 265 పరుగుల లక్ష్యాన్ని రోహిత్ సేన సునాయాసంగా ఛేదించింది. దీంతో ఆస్ట్రేలియాపై తమకున్న రికార్డును తామే బద్దలుకొట్టినట్లయ్యింది.

స్కోర్‌బోర్డు...

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: హెడ్ (సి)శుభ్‌మన్ (బి)వరుణ్ చక్రవర్తి 39, కూపర్ (సి)కెఎల్ రాహుల్ (బి)షమీ 0, స్మిత్ (బి)షమీ 73, లబూషేన్ (ఎల్‌బి)జడేజా 29, ఇంగ్లిస్ (సి)కోహ్లి (బి)జడేజా 11, క్యారీ (రనౌట్) శ్రేయస్ 61, మ్యాక్స్‌వెల్ (బి)అక్షర్ 7, డ్వార్షిస్ (సి)శ్రేయస్ (బి)వరుణ్ చక్రవర్తి 19, జంపా (బి)హార్దిక్ పాండ్యా 7, ఎల్లిస్ (సి)కోహ్లి (బి)షమీ 10, సంఘా (నాటౌట్) 1, అదనం 7. (49.3ఓవర్లలో ఆలౌట్) 264పరుగులు. **వికెట్ల పతనం:** 1/4, 2/54, 3/110, 4/144, 5/198, 6/205, 7/239, 8/249, 9/262, 10/264 **బౌలింగ్:** షమీ 10-0-48-3, హార్దిక్ పాండ్యా 5.3-0-40-1, కుల్దీప్ 8-0-44-0, వరుణ్ చక్రవర్తి 10-0-49-2, అక్షర్ 8-1-43-1, జడేజా 8-1-40-2.

భారత్ ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (ఎల్‌బి)కూపర్ 28, శుభ్‌మన్ (బి)డ్వార్షిస్ 8, కోహ్లి (సి) డ్వార్షిస్ (బి)జంపా 84, శ్రేయస్ (బి)జంపా 45, అక్షర్ పటేల్ (బి)నాథన్ ఎల్లిస్ 27, కెఎల్ రాహుల్ (నాటౌట్) 42), హార్దిక్ పాండ్యా (సి)మ్యాక్స్‌వెల్ (బి)నాథన్ ఎల్లిస్ 28, జడేజా (నాటౌట్) 2, అదనం 3. (48.1ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 267పరుగులు. **వికెట్ల పతనం:** 1/30, 2/43, 3/134, 4/178, 5/226, 6/259 **బౌలింగ్:** డ్వార్షిస్ 7-0-39-1, నాథన్ ఎల్లిస్ 10-0-49-2, కూపర్ 8-0-37-1, జంపా 10-0-60-2, సంఘా 6-0-41-0, మ్యాక్స్‌వెల్ 6.1-0-35-0, హెడ్ 1-0-6-0.

పాకిస్తాన్ టి20 కెప్టెన్‌గా అఘా సల్మాన్

కివీస్‌తో సిరీస్‌కు జట్టును ప్రకటన

లాహోర్: పాకిస్థాన్ టి20 నూతన కెప్టెన్‌గా అఘా సల్మాన్ ఎంపికయ్యాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యమిచ్చిన పాకిస్తాన్ జట్టు లీగ్ దశలో నిష్క్రమించడంతో మహమ్మద్ రిజ్వాన్‌కు ఆ దేశ క్రికెట్ బోర్డు గట్టి షాక్ ఇచ్చింది. న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లే పాక్ జట్టును ప్రకటించిన బోర్డు.. టి20 కెప్టెన్‌గా రిజ్వాన్‌ను తప్పించి సల్మాన్ అలీ అఘాకు పగ్గాలు అప్పగించింది. అయితే, మూడు వన్డేల సిరీస్‌కు మాత్రం రిజ్వానే కెప్టెన్సీ చేస్తాడని పిసిబి వెల్లడించింది. మార్చి 16 నుంచి కివీస్‌తో పాక్ ఐదు టి20లు, ఆ తర్వాత మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్ ఒక్క విజయం కూడా నమోదు చేయకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్ దృష్ట్యా పాక్ బోర్డు కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

జట్టు...

టి20: అఘా సల్మాన్(కెప్టెన్), హసన్ నవాజ్, ఒమైర్ యూసుఫ్, అబ్దుల్ సమద్, ఇర్ఫాన్ నియాజీ, ఖుష్దిల్, షాదాబ్ ఖాన్, అబ్బాస్ అఫ్రిది, జహందాద్ ఖాన్, మహ్మద్ అలీ, షాహీన్ అఫ్రిది, హారీస్ రవూఫ్, సుఫియాన్, సుఫీయాన్ ముఖీం, అబ్రార్, ఉస్మాన్.

వన్డే: మహ్మద్ రిజ్వాన్(కెప్టెన్), సల్మాన్ అలీ అఘా, అబ్దుల్లా షఫీక్, అబ్రార్, అకీఫ్ జావేద్, బాబర్, ఫహీమ్ అష్రఫ్, ఇమామ్-ఉల్-హక్, ఖుష్దిల్ షా, మహ్మద్ అలీ, మహ్మద్ వసీం జూనియర్, ఇర్ఫాన్ నియాజీ, సుఫీయాన్ ముఖీం, తయ్యబ్ తాహిర్, నసీమ్ షా.

7న 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' రీ రిలీజ్

సుమారు 12 ఏళ్ల క్రితం విడుదలైన 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమా ఈనెల 7న రీ రిలీజ్ కానుంది. దీని ట్రైలర్‌ను మేకర్లు విడుదల చేశారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై దిల్‌రాజు ఈ చిత్రాన్ని నిర్మించారు. శ్రీకాంత్ అడ్డాల కథతో పాటు దర్శకత్వం వహించారు. మిక్కీ జె.మేయర్ సంగీతం వహించారు. ఈ చిత్రంలో వెంకటేష్, మహేష్‌బాబు, అంజలి, సమంత తదితరులు నటించారు.

అన్యాయాలను ఎదిరించే లెక్చరర్

ఆంధ్రా సోగ్గాడు, అందగాడుగా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న నటుడు శోభన్‌బాబు. 1959లో నటప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన 1996 వరకూ సుమారుగా 200కుపైగా సినిమాల్లో నటించారు. బంగారుపంజరం, మనుషులు మారాలి, కోడె నాగు, బాబు, జీవనతరంగాలు, డాక్టర్ బాబు, దేవత, ఏవండీ..ఆవిడ వచ్చింది వంటి సినిమాల్లో విభిన్న పాత్రలు పోషించారు. అయితే ఆయన కుటుంబం నుంచి నట వారసులు ఎవ్వరూ రాలేదు. తాజాగా శోభన్‌బాబు మేనల్లుడు శోభన్‌రాజా తెరంగ్రేటం చేశారు. 'వందేమాతరం' సినిమాలో ఆయన ప్రధాన పాత్రలో నటించారు. అధ్యాపక వృత్తిలో ఉండి ఒక దేశభక్తుడుగా సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎలా ఎదిరించాడనే ఇతివృత్తంగా ఈ సినిమా సాగుతుంది. అచ్చం శోభన్‌బాబును పోలిన అందం, నటనాశైలి కనిపిస్తుండటంతో ఆయన అభిమానులు ఎంతో సంతోషిస్తున్నారు. బి.వి.రత్నం దర్శకత్వంలో జంగం కిరణ్‌బాబు ఈ సినిమాను తెరకెక్కించారు. పూర్తి గ్రామీణ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. పోస్ట్‌ప్రొడక్షన్ పూర్తయిన వెంటనే ఈ సినిమాను విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ రంగం సిద్ధం చేసుకుంటోంది.

మహారాణి 4 టీజర్ విడుదల

ఓటీటీలో విడుదలైన ఆదరణ చూరగొంటోన్న వెబ్‌సిరీస్ 'మహారాణి'. బాలీవుడ్ కథానాయిక హ్యూమా ఖురేషి ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే మూడు భాగాలు విడుదల కాగా నాలుగో భాగం కూడా సిద్ధమవుతోంది. పునీత్ ప్రకాష్ దర్శకత్వం వహిస్తున్నారు. నాలుగోభాగం టీజర్‌ను మేకర్లు విడుదల చేశారు. చదువురాని ఓ గృహిణి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగిన రాణి భారతి జీవిత ప్రయాణాన్ని తెలిజేసే ఇతివృత్తంగా కథ సాగుతుంది. ఓటీటీ సోనీ లివ్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.

एफएसएसएआई fssai
भारतीय खाद्य सुरक्षा एवं मानक प्राधिकरण
Food Safety and Standards Authority of India
स्वास्थ्य एवं परिवार कल्याण मंत्रालय
MINISTRY OF HEALTH AND FAMILY WELFARE
सत्यमेव जयते

ఫుడ్ హాకర్లకు శుభవార్త!

FSSAI రిజిస్ట్రేషన్ ఫీజు పూర్తిగా రద్దు చేయబడింది

సెప్టెంబర్ 28, 2024 నుండి

ఎవరు అర్హులు

ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి (సాధారణంగా కాలినడకన లేదా కదిలే బండ్లలో) ప్రయాణించడం ద్వారా ప్యాక్ చేయబడిన లేదా తాజాగా తయారుచేసిన ఆహారాన్ని విక్రయించే ఎవరైనా హాకర్.

ముఖ్య ప్రయోజనాలు:

- కొత్త దరఖాస్తులు మరియు పునరుద్ధరణకు రిజిస్ట్రేషన్ ఫీజులు లేవు.
- పైన పేర్కొన్న రిజిస్ట్రేషన్ 5 సంవత్సరాలు చెల్లుతుంది

ఎలా దరఖాస్తు చేసుకోవాలి

- FoSCoS పోర్టల్‌ను సందర్శించండి [https://foscosfssai.gov.in]
- హాకర్ కేటగిరీ కింద ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి (యూజర్ మాన్యువల్: https://foscos.fssai.gov.in/user-manual)



మరిన్ని సమాచారం కోసం:
30-09-2024 నాటి FSSAI ఆర్డర్‌ను చూడండి

హెల్ప్‌లైన్‌ను సంప్రదించండి:
1800112100, helpdesk-foscos@fssai.gov.in

వేచి ఉండకండి

ఈరోజే ఎటువంటి రుసుము లేకుండా FSSAIతో రిజిస్టర్ చేసుకోండి

fssaiindia fssai fssai_safefood fssaiindia fssai_india

CBC 17163/11/0014/2425

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68